

నరకాసురవధ

అను

(ప్రసన్నయాదవము)

గ్రంథకర్త

చిలకపర్తి లక్ష్మీనరసింహంగారు



పబ్లిషర్సు

కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

వెల రు 1—50

శ్రీ మహాభారతము - వచనము

మంత్రి లక్ష్మీనారాయణశాస్త్రి ప్రణీతము

18 పర్వములు - 16 సంపుటములు

ఆదిపర్వము		4	8	0
సభాపర్వము		1	4	0
అరణ్యపర్వము	1 వ భాగము	3	0	0
డిటో	2 వ భాగము	3	0	0
విరాటపర్వము		3	0	0
ఉద్యోగపర్వము		3	0	0
భీష్మపర్వము		4	0	0
ద్రోణపర్వము		4	0	0
కర్ణపర్వము		2	8	0
శల్యపర్వము		1	8	0
సౌప్తికపర్వము		0	12	0
స్త్రీపర్వము		0	12	0
శాంతిపర్వము		5	0	0
ఆనుశాసనికపర్వము		4	0	0
అశ్వమేధపర్వము		1	8	0
ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణ పర్వములు		1	8	0

పూర్తి సెట్టు వెల రు 43—4—0

వలయువారు:—

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి


ప్రసన్నయాదవము.

[illegible]

[illegible]

చిలకమర్తి లక్ష్మీనరసింహముపంతులుగారు

[illegible]



ప్రకాశకులు.

కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు.

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి.

1943

[వెల [redacted]

ఈనాటకమునందువచ్చు పాత్రలు

పురుషులు.

మహేంద్రుఁడు — దేవతలరాజు.

బృహస్పతి — దేవగురువు.

జయంతుఁడు — మహేంద్రుని కుమారుఁడు.

మాణిభద్రుఁడు — కుబేరుని సేవకుఁడు.

నరకాసురుఁడు — ప్రాగ్జ్యోతిషాధిపతియగు రాక్షసరాజు.

పంచజనుఁడు, నిశుంభుఁడు, మురుఁడు — నరకాసురుని సేనాధిపతులు.

వజ్రాంగుఁడు, మండిపాలుఁడు — నరకాసురుని బంట్లు.

సూతుఁడు, నరకుని సారథి.

భగదత్తుఁడు — నరకాసురుని కుమారుఁడు.

శంబరుఁడు — నరకాసురుని మంత్రి.

శుక్రాచార్యులు — రాక్షసగురువు.

చిత్రరథుఁడు — గంధర్వుఁడు.

పులహుఁడు, బృహదశ్వుఁడు — బదరికాశ్ర

దారుకుఁడు — కృష్ణుని సూతుఁడు.


దేవలుఁడు — కృష్ణుని అంతఃపురపరిచారకుఁడు.

శ్రీకృష్ణుఁడు — ద్వారకానాథుఁడు.


స్త్రీలు

ఊర్వశి — స్వర్గలోకవేశ్యాకాంత.

సత్యభామ — శ్రీకృష్ణుని దేవి.



శ్రీ కొండపల్లి ముద్రాక్షరశాల, రాజమండ్రి — 1943



శ్రీ

ప్రసన్నయాదవ నాటకము.

నాంది.

సీ. మును లోకేశునకు వీంద్రుఁ బరాత్పరుండై బ్రహ్మాండంబు; స
... సూత్రధారకుఁ; సద్రంగ ... ;
... బ్రహ్మాండంబు సామ్రాజ్యమె
... కృపఁ గాపాడు పార్థసారథియె.

మఱియు

తే. గీ. ప్రాణికోటులనెల్లఁ బాత్రములఁ జేసి
జగ మనెడు మహారంగ దేశంబునందు
నాటకంబుల నెవ్వఁడో నడపుచుండె
సూత్రధారుండు మిముఁ బ్రోచు శుభము లొసఁగి.

సూత్రధారుఁడు — [నాంద్యనంతరమున తెరవంకఁ జూచి] పారిపార్శ్వకా! ఒక్కసారి యిటు రాఁగలవా?

పారిపార్శ్వకుఁడు — [ప్రవేశించి] అయ్యా! ఇదిగో వచ్చియున్నాఁడను నేనేమి సేయవలసియున్నది?

సూత్ర — ఓయీ! సాయంకాలమునుండి ప్రయత్నము చేయుచున్నను నీవిప్పటికిని రంగకృత్యమును సిద్ధము చేయలేకపోతివా?

పారి — అయ్యా! మీరు నిష్కారణముగా నాపై నేరము మోపుచున్నారు. అంతయు నీవఱకే సిద్ధమయి యున్నయది. సభాసదులతో మనముఁ బ్రయోగింప బోవు రూపకమును గూర్చి మీరు చెప్పవలసినది చెప్పక పోవుటయే యాలస్యము.

శ్రీ

సూత్ర — ఏమీ! నాటకే సామాన్యమా? అట్లయిన నిదిగో చెప్పుచున్నాఁడను. రసికశిఖామణులగు నో సభాసదులారా! సుజ్ఞజనవిధేయుఁడగు బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహకవిచేత నాంధ్రభాషలో రచియింపఁబడిన ప్రసన్నయాదవ మను వీరరస ప్రధానరూపకమును, మే మీరాత్రి యిచ్చటఁ బ్రయోగింపఁదలఁచుకొన్నారము కావున మీరు సావధానులరయి చిత్తగింతురు గాక!

పారి — అయ్యా! ఈనాటకగుణాగుణంబులఁ గూర్చి యించుకేనియుఁ జెప్పవైతివేమి?

సూత్ర — దానిఁగూర్చి చెప్పఁదగినవాఁడను నేను గాను.

మ. కవి సౌన్నతి, కృతి ప్రౌఢి, లక్షణయో బంగారంబు, శ్లేషాది స
త్కల్పనంబు లనర్గళీకృతను ల్లసనలంకారంబు లుద్యత్కృతీ
నివహంబుల్ గ్రుతిమేల్మి యెట్టిది యొ, తన్నిర్మాత నే ర్పెట్టిదో
వివరింపందగు నాటకాంగ్రుఁడ! యుర్విన్ బండితగ్రామణుల్.

పారి — పరిబంధ మెట్లున్నను బ్రయోగకుశలుర మగుమనము సభాసదుల రంజింపఁ జేయఁగలమని నేఁ దలంచెద.

సూత్ర — ఓపండితమ్మన్యా! గర్వోక్తులతో నేమి ప్రయోజనము?

క. తనరూపము, తనవిద్యయుఁ
దన నేర్పును దనగుణంబు దనగానము, న
న్గొని యొకఁడు సంతసింపఁడు?
తనవిషయము నెంచ నొరులు తగువారు సుమీ!

మఱియు నీ వనినయట్లు మనము ప్రయోగకుశలుల మేయయిన సంతమాత్రమున సభాసదులు సంతసిల్లరు, ఏమనిన—

చ. కృతి రసవంతమయ్యు మది కింపొనఁగూర్పదు నాటకం బ్రయో
క్తృత మెయి నాడకుండినఁ, బ్రదర్శకు లెల్లఁ బ్రయోగపద్ధతి
న్నతురులె యైన నేమి కృతి చప్పిది యైనను; దాప్రయోగము
న్గృతియును మంచిదైనపుడె నిండుముదం బగుఁ జూచువారికిన్.

పారి.— ఇట్టియిట్టి గ్రంథసమర్థ్యంబు నుం బ్రదర్శకులసామర్థ్యముం గని పెట్టుటకు సభాసదులు మాత్రము సమర్థులయి యుందురా ?

సూత్రి.— ఓయీ! ఇటు వినుము.

తే. గీ. కవియును నాటకకర్తృప్రయోక్తలును
సభ్యు లగుచు [illegible]
[illegible] !
[illegible] ?

పారి.— సరె! [illegible] కావ్యమునందును మన ప్రయోగమునందును గల గుణములను గ్రహించి యానందింతురు గాక!

సూత్రి.— [illegible] తదితరులు దోషాన్వేషణముఁ జేయుదురేని, [illegible] నాటకమును బ్రయోగింపనున్న పెద్దలసభాస్తారులతో నిట్లు మనవిచేయుచు [illegible].

తే. గీ. సత్కృతి [illegible] కావ్య[illegible]
[illegible]
గుణముల గ్రహించు రసికులు [illegible]
[illegible].

మఱియు,

తే. గీ. శ్రీపురాణపండరులార్య [illegible]
నగరుఁ డాంధ్రగీర్వాణభాషావిదుఁడు
మల్లయార్యుఁడు [illegible]
[illegible] కాంచు.

పారి.— అయ్యా! నీవు సభాసదులతోఁ జెప్పవలసిన దంతయుం జెప్పితివి గనుక నే నేనిక నాటకప్రయోగము నారంభించెదను.

సూత్రి.— వేషము లన్నియుం సిద్ధము చేసితివా ?

పారి.— ఇదేమి యొకఁ సేనానాయకుఁడే ? అదిగో ! సుమిత్రుఁడను మహేంద్రుని సేవను జైకొని మహావైభవముతోఁ గొలువుండుటకు ముచ్చటపడుచున్నాఁడు.

సూత్రి.—(చూచి) ఔనౌను. ఈసభాసదులతో నొకమాట మనవిచేసి పోవుదము. ఓసదస్యులారా !

మ. అమరాధీశుని కొల్వుఁ జూచి యటుపై నయోధ్యాధీశమంజూషా
రత్నము లాలించి సుఖించి, ద్వారకను పత్న్యాపద్మగంధీనమే
తు మహారాధిని గాంచి, మోఁద పారి దైత్యుల్ పోరు సంగ్రామమ
ధ్యమున దించుక నిల్చి, సీమలను సత్యావందనముం బొందుతన్.

(అని యుద్ధము నిర్గమించుచున్నారు.)

ఇది ప్రస్తావన.





ప్రసన్నయాదవము.

ప్రథమాంకము.

రంగము—ఇంద్రసభ.

[... పీఠముపై ... నహుషేంద్రుడు, బృహస్పతి, ... ప్రవేశించుచున్నారు.]

నహుషేం:—(... తో ...) ఆచార్యా!

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible] వచ్చెనో. 1

బృహ:—నహుషేంద్రా! ఎక్కడనుండి వచ్చెనో యడిగెదవా? పద్మగర్భుని యవివేకము నుండియో, మన ... భాగ్యమునుండిగదా—

ఆ. వె. మొదట జేసినాడు పిదప ప్రత్యుత్తరము
ఇచ్చినాడు పగటి ఇచ్చినాడు
[illegible] కాని
[illegible] చేసె మనకు నధికహాని.

నహుషేం:—పద్మగర్భుని నిందించుటకన్న మన భాగధేయమును దూరుట యుక్తము. నేను జేసినదోస మేమో కాని యీనాపాపాలనము దినదినగండము వలెయుండ్లాగుండ వచ్చుచు యున్నది. ఒకగండము గాదు ఒకనాటి పరితాపము గాదు. మూడు జగంబులకు నేకచ్ఛత్రాధిపత్యంబు వహించి ముప్పదిమూడుకోటులదివ్యులకు నాయకుడనైయున నేను క్షణక్షణము నసురభీతిచే గుండెలు జేతబట్టుకొనియుండుట గాద నాలో నాకె సిగ్గగుచున్నది. అవసరత చింతసంతోభకారణమయిన

సామ్రాజ్యంబు నొసఁగుటకన్న నిరపాయంబును, నివృత్తసకలలౌకికవ్యాపారంబును, నిర్మనస్కావస్థానుగుణనివృత్తిఁబూని నారాయణుచరణంబు శరణంబుగాఁ గావలసుంట సముచితం బని తోఁచుచున్నది. అమరపతిపాలి యగు వజ్రనాభుం డెన్ని యవతారంబు లెత్తి యొండొండ దైత్యులం దునిమినను నిర్జరులభాగ్యదోషంబున వారి కులంబులు తామర తంపరలయి నానాఁటి కభివృద్ధిఁ జెంది యిసుకపాతరలట్లు తఱుఁగకున్నవి. స్వాపనిరతంబును, గుణరహితంబును నగు నాయధమదానవానీకంబునకు వంగి వంగి జోహారు లొనర్పలేక, యొదిఁగి యుండలేక, సపర్యలు సలుపలేక, విసిగి పోవుచుంటిని. ఈనరకాసురుఁడు మ్రుచ్చుఁదనమున సోమకునికన్నఁ, గ్రౌర్యంబున దారకునికన్న, మగఁటిమి హిరణ్యకశిపునికన్నఁ, బరకాంతాసక్తి రావణునికన్న మిన్నయట! విశేషించి లోకభయంకరుండు మురుండును, దుష్కారారంభుండు నిశుంభుండును, క్రూరస్వభావుండు హయగ్రీవుండును, శౌర్యధనుండు పంచజనుండును వానికిం దోడుగ నయి వచ్చి నాలుగుభుజంబు లట్లువసింతురు. ఇంతకు వారిపై కిరిగిన మనబలగంబుగతి యేమయ్యెనో తెలియకున్నది. నేఁడది యేమోకాని శూరజనసులభమగు నుత్సాహము నాహృదయమున నెలకొనియుండలేదు. నామనస్సు పరాజయమునే శంకించుచున్నది.

బృహ—మహేంద్రా! వెఱవ నేటికి?

తే. గీ॥ మాఁడఁదలఁచిన మేల్కొళ్ళ నీడ లట్లు
ధృతియుఁ, భీతియు, బోడసూపు హృదయమందు
సాధుజనములు, వానినావన లెఱింగి
భావిగతులఁ, బుద్ధిని నెంచి, పని యొనర్తురు.

వెఱచినమాత్రమున నాపదలుదూరమునకుఁ బోవు. ధైర్యమూనిన, నవి సమీపమునకు రావు. ప్రగల్భించి జేయునది లేదు. కావున నుదారపురుషలక్షణ మగుధైర్యము విడచి యుండరాదు.

జయం—ఆచార్యా! అమరేశ్వరున కింతవెఱఁగుపాటుఁ గలిగించు నాదైత్యుఁ డెవ్వరి కుమారుఁడు? ఏట్టి మహిమవాఁడు? ఈయనదంత మెఱిఁగింపఁబోలు నేని నా కెఱిఁగింప వేఁడెదను.

బృహ—వత్సా! ఎఱిఁగింపరాకేమి? చెప్పెద వినుము. వినియుండువుగదా తొల్లి భువనకంటకుఁడగు హిరణ్యాక్షుఁ డనుదానవకులసార్వభౌముఁడు కలఁడని. ఆతఁడు తన మగంటిమి నిరయులకజేయుఁడై, భూమిదేవిని పీలుగులుఁబెట్టు, నాకారణమున ననవరతమా దేవపతిపాతి యగు నారాయణుండా, శ్వేతవరాహరూపమెత్తి యా రక్కసునిఁ బరిమార్చి, భూమిదేవిని నుద్ధరించి, తనకోఁ యిమ్మన ధరియించి బుజ్జగించె. అప్పుడు పురుషోత్తమునకును భగవతియగు వసుంధరకును, నరకుఁడు జన్మించె. పదపడి, వాఁడు, తన తపోవిశేషమున వారిజాసనుని మెప్పించి, వరములఁ బడసి, మర్త్యలోకము జయించి, దివమును జుట్టుముట్టి, యిప్పుడు మనకు వెఱపుఁగొలుపునటువాఁడయ్యె.

జయం—(ఆశ్చర్యముతో) ఏమి? భువనరక్షణపరాయణుం డగు నారాయణు వరుస, విశ్వహితకారిణి యగు ధారుణికివి నుదయించిన నందనుండా యితండు! ఈతండు నింద్యకర్మములకు జనువీయనిరక్కసుండెట్లయ్యెను?

బృహ—కుమారా! ఆశ్చర్యమేల? చూడు.

తే. గీ. నిఖిలజనులకుఁ జల్లనినీడ నిచ్చు
వృక్షశాఖలు రాపాడు వేళలందు
బాడబ, మగ్నికణము కాల్చు నడవు లెల్ల
జన్మభూమితో నేమి యసాధువులకు.

మహే—కుమారా! అది యటుండ చూడుము.

తే. గీ. జలదములనుండి పిడుగులు జాఱునట్లు
మంచివారికి ఖలులు జనించుచుంద్రు
మంటిలో నుద్భవించెడు మణులలాగు
ఖలులకడ నుత్తములు గలుగుచుంద్రు.

జయం—అయ్యా! మీరు సెలవిచ్చినదంతయు నిశ్చయము. దానవులక్రమాగతం బగు కాఠిన్యమునకుఁ దోడు రణస్థలంబున నప్రతిహతప్రతాపంబునను వారు శౌర్యంబునఁ దల్లిదండ్రులఁ బోలి పుట్టెఁ గావున నతండు నిర్గుణుల కుదేయుండని తోఁచుచున్నది; యుద్ధవార్త దెలుపుటకు సమరరంగమునుండి యింతవఱకు మనభటు లొక్కఁడు రాకుండుటకుఁ గారణ మేమైయుండును?

బృహ—అదిగో నెవ్వరో యిటు వచ్చుచున్నారు. (పోల్చిచూచి) కుబేర పరిజనుఁ డగుమాణిభద్రుఁడు.

మహేం—ఈతఁ డేమివార్త చెప్పునో కద! ముఖవైఖరి కీడును సూచించెను.

[అప్పుడు మాణిభద్రుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మాణి—(తనలో) కటకటా! నేను మిక్కిలి మందభాగ్యుఁడను. ఈశ్రవణకఠోర మగువార్త మహేంద్రునకు నే నెట్లు విన్నవింతును? అయినను స్వామి యగు కుబేరుని నియోగము నడుపక తప్పదుకదా!

చ. అనవరతధర్మమార్గచరు లైనసుపర్వులు పోరుచుండ దు
ర్జనులు కృపావిహీనులును రక్కసు లాజి జయంబు గాంచుటల్
గనఁగొన ధర్మమే జయము గాంచెడు నంటు యబద్ధ మంచునన్
ఘనభుజసారమే విజయకారణ మంచును నే దలంచెదన్.

(వినయముగా) రక్షింపుము. రక్షింపుము. త్రిలోకాధినాథా!

(అని పాదములమీఁద బడుచున్నాఁడు.)

మహేం.—(సంభ్రమముతో) ఓయీ ! ఏమి వాడినది ! దేవసైన్యపరాజయము మెఱిఁగింప వచ్చితివా ?

బృహ.—నాకలోకము ప్రసన్నదీరకృష్ణసుఖాలయినదా ?

జయం.—దేవశాంతుల యదృష్టములు విపరీతములై యయ్యెనా ?

వాణి.—(లేచి) దేవా ! మందభాగ్యుఁడనైన నేను దేవరకు దేవసేనల విజయమంగళవార్త దెలుప నోఁచుకోనైతిని.

మహేం.—ఆదేవాసురసమరమున మన సైన్యపరిణామ మెట్లయ్యెనో సంగ్రహముగా నాకెఱిఁగింపుము. నాలోచితముగ వలయుప్రతిక్రియ యొనర్చుకొందము.

వాణి.—(అంజలిపట్టి) దేవదేవా రక్షధరించుదుగాక ! ఆవిధమున ముర, నికుంభ పంచజన, హయగ్రీవ సమధిష్ఠితంబులై దైత్యదానవానీకంబులు లోకంబులు మ్రింగు లాగున నాక్రమించి నిల్చిన, యమ, యాతుధాన, దహన, ధనద, పవన, పశుపతి ప్రముఖ దిక్పాలకులు వేలప్రమాణంబుల గూర్చుకొని యరదంబులు, ద్విరదంబులు, బాణంబులు, తూణంబులు, హయసంఘాతంబులు, భటచయంబులు, నాయుధంబులు గావించుకొని హింసించుచుండ మన్ని యెదుర్కొనటయు నుభయబలంబులు నొండొరులఁ బెనఁగి సమరం బొనర్చె. అప్పుడు నిర్జరసైన్యారణ్యంబునకుఁ గారుచిచ్చుమచ్చున దైత్యనాయకుఁడు పెచ్చు పెరిఁగి,

సీ. కణుతుఁగత్తులంబూని కాలిబలముఁ జెఱకుఁగఱల నట్లు నఱికినాఁడు
యముని కాలఁ జెలరేఁగి యగ్నిదేవునిమూఁక సన్నచీమల నట్లు చమిరినాఁడు
గుదియ చేసనంబూని కదిసి వారుణసేన నాలమందల నట్లు తోలినాఁడు
శరపరంపర లేసి జముబంట్ల మేనులు చించి జల్లెడ లట్లు జేసినాఁడు
క్రోల్పులులఁబోలు దైత్యులకోల్లలఁ జెడి
జేల్పులలమేఁకలటుపాఱి నిలుగవలసె
దిక్కు లేలినవార లో దివిజనాథ !
దిక్కుమాలినవారలై తిరుగవలసె.

మఱియు సేనలు పోయినపోకఁ గాఁక దిరిగి జూడక చనుటయు,

తే. గీ. మనకృశానుని తేజంబు మంటఁ గలసె,
వాఁటివరుణదేవునిశక్తి నీటఁ గలసె,
నెనటిశో వాయుబల మెల్ల నెగిరిపోయెఁ,
జిక్కు పగమయ్యె నీశానుఁ డుక్కుదక్కు.

మహేం.—(విచారముతో) అన్నన్నా ! ఎంతకష్టము ! అవ్వలనేమయినది.

వాణి.—అనంతరము సంగ్రామప్రవీణులును, రిపుజనదుస్సాధ్యు లగు సాధ్యులును, సర్వాస్త్రమహాగ్యశాలగు యక్షులును, దుర్నివార్యాధము లగువిద్యాధరులును గరుడ గంధర్వాదు లగుతక్కుంగల ఖేచరులును, నిశాచరులం దలపడిరి.

బృహ—దైవము వారికయిన దోడుపడకపోయెనుగదా!

మహేం—దానవులకుఁ దోడుపడియె ననుకొందు. అటుపైని నేమి జరిగినది?

మాత—ఏమి జరిగినది యనఁగా నేమున్నది? శతమఖుండగు నీవు తుదముట్టఁజెప్పవలె వినుండు.

తే. గీ. అసురసేన విజృంభించి యంబుదములు
[illegible] విడిగి [illegible]
రొక్కఁడు [illegible]
[illegible]

బృహ—సరే! ఇంక వినవలసిన దేమియున్నది?

ఆ. వె. జ్వలనదేవుఁ డోడె, జలధినాయకుఁ డోడె,
దండపాణి యోడె, ధనదుఁ డోడె
[illegible] కుటిల దైత్య [illegible]
[illegible]

మహేం—అయ్యో! [illegible] ఇప్పు డా మనము [illegible] దిక్పాలు రెందున్నవారు?

మాత—దేవా! ఎందున్నారని [illegible]! కొందఱు పలాయితులగుచుండ దానవులు వారి నెట్టుకొని బంధించి శిబిరంబులనుంచిరి; కొందఱు వాహనంబుల నెక్కియు మఱికొందఱు పాదచారులయి యుద్ధముఁ దల [illegible] వెనుకకు [illegible] దానవులబారిఁ బడక [illegible] యుండిరి. కొందఱు [illegible] నక్కి [illegible] యున్నవారు.

మహేం—హా సఖులారా! దిక్పాలులారా! మీ [illegible] ప్రాప్తించెను! ఓయీ దండధర! ఎన్నఁడును నీ దండము [illegible] వచ్చెనే! [illegible] గానఁ [illegible] బ్రుంక్కవోయెనే? ఓయి వరుణా! [illegible] నిరర్థకంబు లయ్యెనే? అగ్నిదేవా! [illegible] జంద్రకిరణాలంబులయి తోఁచెనే? ఓయి నైరృతా! [illegible] దానవాంశమునఁ బొడమిన నీవు [illegible] యుంటిమి. అది యెల్ల వమ్మయ్యె. మిత్రమా! కుబేరా! నిగ్రహానుగ్రహసమర్థుఁ డగు భగవానుఁడు [illegible] నిన గాయము [illegible] దప్పవయ్యె.

ఆ. వె. నరకుఁ డెంతవాఁడు నారాయణుఁడు తోడ
మదనవైరితోను మన కటంచు
జేఁత దక్కియుండఁ జెట్టలింతలుపుట్టె
మనకు మేడఁ గాల్చె లక్కశిల.

జయం — అయ్యా! మిక్కిలి యధైర్యము పడియెదవేల? ఆపత్సమయంబున శూరు లనుసరింపఁదగినమార్గ మనుసరింపుఁడు.

మాణి — మహేంద్రా! ఊరక యధైర్యముపడి యేమి చేయుదువు? ఇంకను నావచియింపవలసిన దించుక కలదు. నేను చెప్పునది సాంగముగా విని యుక్తాయుక్తములుగా నెయ్యది కర్తవ్యమో దాని నొనర్తురు గాక!

మహేం — అట్లయిన నీచెప్పవలసినదంతయుఁ జెప్పుము వినుచున్నాఁడను.

మాణి — పిమ్మట యక్షేశ్వరుఁడు కుబేరుఁడు రణరంగమునుండి తొలఁగి తన వాయముపైఁ గూర్చుండి పరుగిడుచు మార్గాయాసముచేత వగర్చుచు నెంతయుఁ గష్టమున నన్నుఁ జేరి యిట్లు సందేశ మంపె. త్రిలోకాధినాథా!

చ. నే నిటు వైతి; నాజి రజనీచరవీరుఁడె గెల్చె; వారయు, దై
త్యావనముఖ్యులుం దొలఁగి పాఱిరి, కావఁగదయ్యె నందనో
ద్యానము, సంగనాశతి, సుధాకలశంబును, పారిజాతసం
తానము ఖామరద్రుత విభానమును, న్నవ కామధేనువుల్.

మహేం — మిత్రమా! కుబేర! ఆపత్సమయమునందును స్వామిహితమును మఱవని చరిత్రము శ్లాఘాపాత్రము. ఓయీ! మాణిభద్ర! అట్లయిన నిప్పుడు రాక్షసేంద్రుని యుద్యమ మేమి?

మాణి — దేవా! దురాత్ము లయిన శాత్రవులు జయమొందినపుడు పరాజితు లయిన పగతుర నేమి చేయుదురో యదియే వాని యుద్యమము.

బృహ — అదియేదో తేటతెల్లముగా వచింపుము.

మాణి — దానవబలంబులు దేవబలంబులను మాఱుమాడి వెన్నంటి తఱుముచుండ మేఘగంభీరభీషణంబు లగు భాషణంబులతో రాక్షసరాజు తనబలంబుల కిట్లని యానతిచ్చె.

ఆ. వె. భూలతోఁట లవిగొ పుణ్యభూము లవిగొ
రాచనగరు లవిగొ రచ్చ లవిగొ
చెల్వఁ బ్రోలు వచ్చి వీరదానవులార!
కొంకు జంకు లేక కొల్లఁగొనరొ.

బృహ — అట్లయిన మనము మనభాగరూకతమీఁద నుండవలయును.

మోహిం—అయ్యా! ఎవ్వని యీ యుపకారము దాచరణీయమో, యెయ్య [illegible] చరణీయమో నే నెఱుంగఁజాలకున్నవాఁడ. మనసేన చన్న తెలిఁగును. రాక్షసుల యున్న తెలిఁగును విన సాహసమున నమగనున్నవానో శాస్త్రాంబు డిందుపడినది. త్రిదివంబు విడిచిపోవుచున్న పరిజనంబుల పసునగఁ జాట్లు తలఁపునకు వచ్చి నన్నుఁ గాలుకొనఁబనీయవు. దానవు వెనుగొండమున్న వాని నోర్పు తురిది. కావున నిప్పుడు నే పేర్కొన్న మవలంబిఁ పనలయానో మీరు నిర్ణయింపఁగలరు.

(తెరలో)

ఓహో! సిద్ధ, సాధ్య, విద్యాధర, గంధర్వ, యక్ష, కిన్నర, కింపురుషులారా! త్రిలోకాధినాథుఁ డగు మోహింద్రుఁ డిందున్నవాఁడు! ప్రాగ్జ్యోతిషాధినాథుఁ డగువాని వైశ్వర్యుఁ దాతని దర్శనము చేయుటకు వచ్చినాఁడు. కావున వారిఁ దున్నతా విచ్చేయింపుఁడు.

బృహ—(ఆలకించి) కినసుకుని చేయుటకు రాజ్యసాధముఁ జేసిగా నిరసకే వచ్చినాఁడు.

మోహిం—అహో భాగ్య! అహో భాగ్య! కృతార్థను! కృతార్థను!!

జయం—అంతఃపురగతుఁడ మవశ్యక కర్తవ్యము.

ఆ. వె. కార్యసిద్ధి దలఁపఁ జనకియుండుట మేలు
కర్రుధాటి దలఁకుఁ జనుట మేలు
రెండు పోల్చిచూడ మొండిగ కృతువు
సాల మిచ్చి చనుట చాల మేలు. 14

మోహిం—అట్టియిన శ్రీలనఁ దిరుమి? తక్కుంగలవారలఁ దిరుమి?

సీ. కనఁబడ్డసుతిని కగఁ గనయఁ జేసి సీచు గారవించుచు చెల్వఁగన్నియలను?
మోహిత విసరంత మందిపడి మాయ ముద్దుచేయు వాదుపుత్రకులను?
స్వర్గమాతయుఁ గాముపలంచ పెంచిన కూర్మి విడిచిపోవు కల్పవృక్షములను?
మునిగణాగ్న పశువుల ప్రచ్ఛలించెనుగాని యపహరింపఁడె కల్పటంపు వకటు?

కరుణ దొటిద రెలఁగని కటిక చెనఁటి
బ్రతుకనిచ్చునె నింక నైరావతమును!
మంజకంబులదోర కింక మూఁడు నమచు
నించు కేవియుఁగలచేవి తెలియఁగనైతి. 15

బృహ—వాఁ డింతమాతుకర్తృయైన నోనర్చుటకు సందేహింపఁడు. కావున నచ్చరలను, దక్కుంగల వియచ్చరాంగనలను మేరుపర్వతగుహాలకుఁ దోడ్కొని పొమ్మని జయంతకుమారు నంపుట యుచితము. అమృతభాండమును కామగవియును నారలతోఁ బోవుఁగాక!

మహేం.— అట్లయిన నిన్ను జాగొనరించిన ప్రయోజనమేమి ! వత్సా! జయంతా !

చ. ఒడయఁడవన్న ! నాఁడతికి బాహు సహాయముగన్న తేజమున్
బడఁతులతోడ మింజవుల భద్రముగాఁ గొనిపోఁ గదన్న ! కా
ర్యడవులకైనఁ బన్నగనుహాంపురిఘాములకైనఁ జెచ్చెర
న్నడుచఁగ గొంత కాల మిటుఁ గ్రమ్మఱవత్తురుగాక యందఱున్. 16

మఱియుఁ బలరాముని గారాబుపట్టియుఁ జక్రధరుభవననాయకుని పట్టమహిషియు, వసూర్యంపశ్యయునగు మీయమ్మ బన్నెలు నాలుబిడ్డ: సంరక్షణము సేయఁజాలనివగ్రజహారి యిట్లు చెప్పె నని పలుకుము.

ఉ. మనమునఁ దోఁటిసంపదలమాట దలంపకు, శోక మెచ్చు; వొ
క్కొ నెలవున్నంద కష్టములు గాఁ ఫలియించును నెలయుష్టు; మే
ల్దినములు వచ్చు; నోడియుఁ దివ్యుల కోసఖి ! యాయనాలుచే
తను జిగిదూలుచెట్లు మరల న్మృదుహాసమున న్నిఖర్పవే ?

జయం.— దేవా ! అట్లేయగు నీ యాజ్ఞ తిర్చికట్లు చేసెద. (అని పోవును.)

[తెరలో.]

చ. తునియుఁగాఁగ కొండలను ద్రుంచినదోర్బలశాలి, గాయహా
ల్యను వలపించినట్టి రసికాగ్రణి స్వర్గపురైకనాథుఁడు
గను లోకశేయి నాలిటు జ... ను నన్ని పెట్టు నేఁ, య
య్యనిమిషనాథుఁ డేడి దనుజాధిపుఁ డాతనిఁ జూపఁ గోరెడున్. 18

బృహ.— అదిగో కదచుచున్న తమాలవృక్షములో, పుంజీభూతము లగు కాఱు చీఁకటులో యన రాక్షసులు మన యున్న దెసకే వచ్చుచున్నారు. ఇదియును మేలే. ఇంతలో జయంతకుమారుఁడు కా తాఁసంతానమును నిరపాయముగాఁ గొనిపోవచ్చును.

మహేం.— ఆచార్యా ? ఇప్పుడితనితో నెట్టైదుర్కొని సంభాషింతము ? సామవాక్యములతో: బట్టుపఱచిన సంధికి నంగీకరించునేమో ?

బృహ.— ఎంత వెఱ్ఱివాఁడవు ! దురాత్ముఁడు శాంతవచనములఁ జక్కఁబడునే ?

తే. గీ. అధము డగువాని సామవాక్యములు రోగుష్ఠ
లను ముంపనాఱని యల్కా యినుముడించు
నెఱయఁ గాగిన చమురుపై నీళ్ళ చల్లఁ
జొంగయు మంటయుఁ బుస్సన నెగయునట్లు. 19

మహేం.— అట్లయిన నతఁడు రాకమున్నే యనుష్ఠేయము నుపదేశింపుఁడు.

బృహ — ఇది [illegible] దేశింపఁబడినది. అయినను నా తీరొయుక మాట చెప్పెద. ఆదానవుఁ డీ[illegible] ప్రహారము. [illegible] తోడనే నీవును నేనును మాకు వైరమును మనమనముల నుండి దూర [illegible] సబహుమానంబుగ నెదుర్కొని చింతామణి ఖచిత పీఠమున నాసీనుఁ గావించి నాకభువనంబును, నందనవనంబును, కల్పభూరుహంబును [illegible] దివ్యము.

మహే — మన [illegible] వారెవరు ?

బృహ — [illegible] ?

మహే — [illegible] ?

బృహ — [illegible] మరణమాయన [illegible]

మహే — [illegible] ?

బృహ — [illegible] గుప్తదానవని గ్రహంబు [illegible] పరమేష్ఠి [illegible] దేవ [illegible]. మనమా దేవకీనందను నాశ్రయించి [illegible] నీడఁ దము. [illegible] చేతఁగాని తాదన్యని చే [illegible] కంటకుఁడు [illegible]. [illegible] కంకణము కట్టుకున్నవాఁడు. [illegible] బడిన వాని [illegible] వారు లేరు.

మ. [illegible]
[illegible]
[illegible]
[illegible] దేవకీ [illegible].

కావున [illegible] పుండరీకాక్షుని [illegible] మాణిభద్రుని [illegible] బుత్తెంచుము. దాన మన [illegible] సమగ్రముగాఁ దీఱును

మహే — [illegible] దున్న [illegible] తిరుగులాడుచున్న [illegible] దీపికలచేఁ [illegible] పొడకట్టినది. [illegible] అయ్యా ! మాణిభద్రా ! నీవు [illegible] దూతవై యనుగ కార్యముం దీర్పవలయు. (ఇతి [illegible].)

మాణి — దేవా ! (ఆజ్ఞాపింపుము), సేవకున కిదియె ప్రసాదము.

మహే — అట్టయిన శ్రీమాణిభద్రా ! జగద్భద్రసంధాయకుఁడగు వసుదేవుఁడు [illegible] ద్వారకానగరమునకుం జని యందుండు కమలాకర ప్రభాకరుఁ డగు పుండరీకలోచనుఁ సందర్శించి [illegible] విన్నవించి,

సీ. కాళియఫణిఫణాగ్రములఁ దాండవమాడు నడుగుదమ్ములకు జోహారులనుము
అదితికశ్యపులకు నవతరించిననాఁడు మాకొనర్చిన మేలు మఱవ ననుము
అమరసంతతియిట్టు లగచాట్లు పడుచుండ నొరుని కైవడిఁ జూచుటొప్పదనుము
ఈకొఱంగునఁ జేయ లాతివారమె మేము చాలకాలము నాఁటి సఖులమనుము
ఆలుబిడ్డలదెసఁ జూచి యమరవిభుఁడు
వేయుగన్నుల బొమ్మను ల్వ్రాడిచెననుము
అసురఁ గడతేర్చుపని తన కలఁతి యనుము
దేవహిత మొట నియ్యది తప్పదనుము.

మాణి — దేవా! అట్లెంతయు విన్నవించెదను.

బృహ — దానవుఁడు వచ్చువఱకు నీ విటనుండి యతనిపల్కులువిని వెయిద మఱఁగని యశ్వల నరుగుము. అప్పుడు నిర్జరులయవస్థ యాదవేంద్రునకు సమగ్రముగ నెఱిఁగింప నవకాశ మందును.

మాణి — హా! కష్టము. కష్టము. దానవసైన్యంబులు సవిధభూములకు రానే వచ్చినవి.

బృహ — మహేంద్రా!

చ. మనమున నించుకేని యనుమానము నొందక దానవేశ్వరు
న్గని వినయంబుతో నెదురుగా జని గద్దియ జేర్చు; లావు మా
యొనవుకు నల్పుఁడై యొదిగియుండుట న్యూనతగాదు; గ్రీష్మమం
దున బఱితిప్పలుంబడునదు ల్దొలుకరునఁ బూర్తిఁ జెందవే?
మఱియు నో సునాశీర!

తే. గీ. అధిక తేజస్సునకు నైన నప్పుడప్పు
డుచ్చనీచంబులగ్గలుచుండుఁ జూవె
జగము వెలయింపగల సూర్యచంద్రులకును
గ్రమమునుదయాస్తమయములు గలుగునట్లు.

మహేం — దేవగురువుయుపదేశముల శిరసావహించినాఁడ.

[నరకాసురుఁడు, పంచజనుఁడు, వజ్రకంఠుఁడు ప్రవేశించుచున్నారు.]

నర — ఓయీ పంచజనుఁడా! బాహుబలంబున, బుద్ధివైభవమున మునకన్న నల్పుఁడగు మహేంద్రుని సింహాసనభ్రష్టునిఁ గావించి నాకలోకమునుండి పాఱఁ దోలక పన వంశకర్తలగు నాదిరాక్షసు లూరకుండుటకుఁ గారణమేమి!

శుచి—దేవా! ఆమహాత్ముఁబూరకుండలేదు, దివిజదుస్సాధ్యవిక్రమక్రీడారంభులయిన మనపూర్వులు త్రిలోకవిజయంబు గావించినపుడు కుటిలుండగు విష్ణుదేవుఁడో మతిలేని శంకరుఁడో యేదోరూపము లెత్తి వారలఁ గడతేర్చుచుండువారు, ఆకారణంబున నీతని కింతవిభవము జరుగుచున్నది. ఈపర్యాయము మీరన్నట్టు నిరాటంకముగా జరుగఁగలదు.

నర—(నవ్వుచు) మన దానవవీరులు నిజముగా నాదామోదరునిచేత నయితము నిహతులయిరా? అట్లయిన వారిపరాక్రమ మెట్టిదో చూడవలసినదే?

వజ్ర—మహాప్రభూ! వారు పట్టిపిరికివారు. మీ మందర వారు దిగదుడుపునకైనను బనికిరారు.

బృహ—మహేంద్రా! అదిగో దానవుఁడు. వాని నెదుర్కొందము రమ్ము.

మహేం—దానవేంద్రా! నీకు స్వాగతము.

బృహ—దానవేశ్వరా! కుశలమే కదా!

పంచ—నీవన్నను అనరున్నను [illegible] మీవలనకే యయినది.

నర—(ఆశ్చర్యము నటించుచు ! (మనిలో) ఎవరు వీరు! నముచిగర్వనిర్వాపణధూర్వహులా. మాప్రతాపగంధసింధురపంచాననులు, బలప్రాణానిలకాలభుజంగులు నగుసహల్యాభుజంగులా? మహేంద్రా!

మ. అపరాధంబులు గల్గె మావలన చండారాతి సైన్యాటవీ
శపనోద్యద్దహనాయమానపటుదోర్దర్పప్రతాపాఢ్య ని
న్నిఁక డీకొనఁ జూడవచ్చితిని యీ నిన్నాళ్ళు రాకుంటకున్
న్గ్రపతోడకా క్షమియింపు, తమ్ముఁడఁ గదా యొంతైన దేవేశ్వరా! 24

అయ్యో! మఱచితిని. నేను మీకుఁ దమ్ముఁడ ననుట మిమ్ము రెండవమా అవమానించుట గదా!

వజ్ర—అభాగళీ స్తనములవలె నిరర్థక మయినవజ్రాయుధము ధరించి యీ పరాక్రమహీనుని తమ్ముఁ డనిపించుకొన్న మీకవమానము మహాప్రభూ!

పంచ—ఓమహేంద్రా! ఓదేవగురూ! నేను పంచజనుఁడను, నరకమహారాజు బంటును.

బృహ—మేము మిమ్మెఱుంగక పోలేదు.

మహేం—దానవేశ్వరా! ఉల్లసపుబలుకులతో నేమిప్రయోజనము? శత్రురాజులపై దండువిడలుట క్షత్రియధర్మమగుటచే నీవిటు చేసితివి ఇందు క్షమింపవలసిన దేమున్నది? జయము నొందితివని యెఱుంగుదుము.

మాణి—(తనలో) ఈసమయమున నే నిచ్చట నుండరాదు. చాటుననుండి వీరి పలుకులఁ గనిపెట్టెద. (అని పోవును.)

నర—పురందరా ! నామాటకు నీవింత యుడికెదవేల ? అట్లయిన నుల్లసత్పుత్ర బలుకులతో నేమి ? నావచ్చినపని చెప్పెదవినుము.

తే. గీ. ఎల్లభువనంబులకు నీవయేలికవఁట
బలము కలవాఁడవఁట మానవంతుఁడ వఁట
కొండఱెక్కల గొన్నింటిఁ గూల్చితివఁట
యేది చూతము రమ్మిందు యించుకంత.

బృహ—(తనలో) మాయసహాయ్యము సెజేఁగి వీఁడు మమ్ము మాటిమాటికి రణమునకుం బిల్చుచున్నవాఁడు.

మహేం—దనుజేశ్వరా! రణమునకేమి? అదియొకభాగ్యము కాదు. చూడుము,

చ. కనుఁగొన దేవదానవులు కశ్యపుసంతతి వారికావున
న్దనుజవరేణ్య! యన్నలకుఁ దమ్ములకుం బగ చెల్లునయ్య? లోఁ
గినియక మీరు మేమెపుడు క్షీరమునీరములట్టులుండిన
న్మలను దేజేచూడఁ దరమా యొకమాత్రపువాని కాజిలోన్.

నర—అహోహో! ఎంత కాలమునకు నేను మీకుఁ జుట్టమనయితిని?

పంచ—సోదర ప్రేమ మహేంద్రుని శరీరమునుండి వెల్లివిరిసి పాఱుచున్నది!

వజ్ర—పిల్లుల కెలుకలునుశ్రీ దోడేళ్ళకు మేకలును సెంత దగ్గఱచుట్టములో మాకు మీరును నంతదగ్గరచుట్టములే.

బృహ—ఓదానవసార్వభౌమా ! ఈమహేంద్రుఁడు వచియించినట్లు మన యుభయకులములు పొందుపొసఁగియుంట. యుచితము. మీరు రాక రాక వచ్చిన యతిథులగుటచే మా కాదరణీయులరు. అందుచేఁ గూరుచుండి ప్రసంగింతము. నీవా మహేంద్రపీఠమునధిష్ఠింపుము.

మహేం—దానవేంద్రా ! అట్లుచేయుము. మాకు మీరతిథులుగదా !

నర—ఓహో హో !

ఉ. ఎన్నఁడు లేనికూర్మి యిది యెచ్చటినుండి జనించెనయ్య ? నీ
కిన్నరకుండు దేవవిభుఁడెక్కడుపీఠము నెక్కువాఁడె ? మీ
రన్నను నే నొనర్పఁగలవా యవి, యట్టిది యెక్కువాఁడు తాఁ
గన్నులు వేయి దాల్చనలె గౌతమునింటను కోడి గావలెన్.

వజ్ర—వినుము, వినుము. అంతమహిమకలవాఁడే దాని నధిష్ఠింపవలెను. పాప మీమహేంద్రుఁడు కష్టపడి రేయి యనక పగ లనక కోడియో కుక్కయో యయి వేయికన్నులు దెచ్చుకొన్నాఁడు. అంతపాటిశక్తి యెవరికున్నది ?

బృహ—(తనలో) రాక్షసుల యెత్తిపొడుపుమాటలు భరింపశక్యముగాకున్నవి.

మహేం—(తనలో) ఇంతకన్న శూలములతోఁ బొడిచిన మేలు. కటకటా కాల మెంతలో మాఱినది ?

బృహ—దానవనాయకా ! ఎన్నఁడో పొరపాటున నొనర్చినలోపములనెంచి యింతవానిని నిరధిక్షేపించుట మీవంటి వీరపురుషుల కుచితముగాదు.

వర—(అట్లయినచో) మీరు హితముగురువనియే యొనర్చెదను ? చిత్తగింపుఁడు. ఓయీ ! మహేంద్రా ! భూధరపక్షచ్ఛేదనకాండ !

మ. ధరణీరాజ్యము వీరభోజ్య మని పెద్దల్ చెప్పఁగా విందు ని
ర్జరలోకేశ్వర ! రెండుపల్కుల కిటు వృత్రిద్యుస్తగం బిమ్ము నీ
కరమందుం గులిశాయుధంబుగొని సంగ్రామంబు గావింతువా !
సురసామ్రాజ్యపదంబు నాకుఁ గరము ల్జోడించి యర్పింతువా ?

శంబ—మహారాజా !

తే. గీ. కాలుదండంబు, ధనదుని కలుముఁగత్తి,
వరుణపాశంబు, మునమీఁద వమ్ములయ్యె !
వజ్ర మేటికి ధరియింపవలయు నీఁడు ?
కొండలపఱాళ్ళ ములచిచెక్కుటకెగాక.

వజ్ర—దేవా ! మిమ్ముఁ జూచినతోడనే యెన్నఁడో చచ్చినట్లు నిశ్చేష్టులగు నీదేవరాజబృహస్పతులు యుద్ధము సేయుదురా ? బలహీనులమీఁద నెదురు యున్నచో నీయనంతటివారు మఱియుండరు.

వర—మహేంద్రా ? ఊరక యుండెదవేల ? ప్రత్యుత్తర మిమ్ము ... ?

శంబ—వారిగో వారఁడో తమకుఁ దోడ్పడఁవలెను నిరుత్తరులయియుందురు కాఁబోలు ?

వజ్ర—హరియా వచ్చుట ? అతఁడు తపరక్షణముఁ జేసికొన్నఁజాలు, వీని రక్షించినంతఫలము.

వర—అన్నట్లుమఱచితివి. ఓ దేవరాజా !

మ. హరి నీవంటి దైవతం బనుచు దైత్యధ్వంసి యంచు న్నుతిం
తురుగా వారలు సర్వకాలము కేతులొత్తిడ్చి; వాఁడేఁడి ? య
క్కఱకు న్రాఁడదియేమి ? తప్పు మిగుల న్దారుణ్య మెంపార ని
రతము న్బ్రోవఁడదేమి ? వీమ్మటుపమూర్చ్యాపింపఁ దావచ్చునే ?

మహేం—(తనలో) హరినీవిధముగా నిందించు వీని కేమిఁగతి కాకలదో కదా

బృహ—(తనలో) ఇటి వైపరీత్యములు కాలమాసన్నమైనవానియందుఁగన్పట్టును.

వజ్ర—గురుశిష్యులిద్దఱు బెల్లము కొట్టినరాళ్ళవలె నూరకుండెద రేల? మహా రాజున కేదోయొక ప్రత్యుత్తర మిండు.

మహేం—ఆచార్యోత్తమా! ప్రత్యుత్తర మొసంగుడు.

బృహ—దానవేంద్రా! వేయిమాట లేల? ప్రతాపానలపరిశోషితదిక్పాలక పేశాసముద్రులును ద్రుణీకృతనారాయణులును నగు మీతో సమర మొనర్ప మహేంద్రుఁ డెంతవాఁడు? ఆతఁడు సంధి యుచితమని యూహించుచున్నాఁడు.

పంచ—దేవదానవులవైరము సంధి చేసికొనుటచేఁ లోకము తప్పిఁది.

వజ్ర—ఇంద్రుఁడ కిప్పుడు భయజ్వరముచే నొక పెద్దసంధిరోగము ప్రవేశించినది.

వర—మహేంద్రా! అట్లయిన స్వానిశ్చయము విస్పష్టముగఁ జెప్పెద వినుము.

చ. పలుమఱు వింటి వచ్చుగలపాటలు, కేర్చితి నీవు మేను ని
గ్గలమృదుపారిజాతకుసుమంబుల సెజ్జలమీఁద, నాకభూ
ములు చిరకాల మేలితివి, పూర్తిగఁ జెల్లెను వంతు మీకు దై
త్యులకు నిఁక స్వర్గము చెల్లఁదగు దూరము పొందు తొలంగి వేలుపుల్.

దేవత లెంతకాలము స్వర్గము పరిపాలించి రంతకాలము దానవులును పరిపాలించిగాని తొలఁగరు. (మఱియు స్వర్గమునుండి యొక్క భూరిపుల్ల యయినఁ గొనక యెందయిన జని బ్రతుకుఁడు.) దీనికి విరుద్ధముగాఁ బ్రవర్తింతురేని యీసరకుండు వేల్పులపై జాలి నొందువాఁడు కాఁడు. ఘోర యొఱుఁగుదురు.

పంచ—దేవా! మీరు లెస్సగా సెలవిచ్చితిరి.

వజ్ర—ఈపాటు దేవతలు పేఁటికాలమునకు మాయమునపతగిలి పోవుచున్నారు.

మహేం—(విచారముతోఁ దనలో) రాజ్యలక్ష్మీ! నీవు చంచల యనుమాట నేఁడు నిశ్చయ మయినది.

బృహ—(తనలో) అనుకొన్నదాని కేమియుఁ గొరత కలుగలేదు.

హరి—(తనలో) కటకటా! త్రిలోకాధీశ్వరున కెంత కష్టమువచ్చినది. ఇఁక నిచట నిలువఁ గాలము. తాపనిమీఁద పోయెదము.

(అని నిష్క్రమించుదురు.)

వర—ఓయిందద్రిబృహస్పతులారా! మీయునికి నా కోపానలంబునకుఁ బ్రజ్వలనహేతువు. (గావున) మీ రిటనుండి సత్వరముగఁ బొండు.

వజ్ర—చుట్టుపట్ల పొలిమేరలోనైన మీరు కపబడుదురేని మీగుండెలలో నిద్రపోయెదను. జాగ్రత.

బృహ—మహేంద్రా! ఏలయాలస్యము? పోవుదము రమ్ము.

మహేం—(తనలో)

సీ. చిరకాలమునుండి సురలకాడాచియా విబుధలోకంబును విడచు టెట్లు
చింతామణీభద్రసింహాసనంబున్న యమరావతిని బాసి యరుగు టెట్లు?
మధువైరిచరణాబ్జ మకరందరసమైన మందాకినీనది మఱచు టెట్లు?
వీరికిఁ దోబుట్టువై క్షీరాబ్ధిమధియించు పారిజాతముఁ బాసి బ్రతుకు టెట్లు?
దివము నైరావతము నెక్కి తిరుగకుండ
కాలినడకను నటిట్లు కదలు టెట్లు?
నందనోద్యానవీథుల నడువకుండ
నిముసమైన నేఁ డెట నోటు నిలుచు టెట్లు?

(మహేంద్రభల్లూకాకృతులు నిష్క్రమించుచున్నారు.)

వజ్ర—ఇప్పటికి నాకమునకు దరిద్రదశయంతయుఁ దొలఁగి శోభ కలుగు కాలము వచ్చినది. దేవా! మీరీ చింతామణీభద్రసింహాసన మధిష్ఠించి దేదీప్యమాన ప్రభలతోఁ గొలువుదీర్చి మాకన్నులకు విందు సేయవలయును.

పంచ—దేవా! ఇప్పు డీపీఠము నెక్కవలదు. భగవంతుండును దానవకుల క్షేమంకరుఁడును నగుశుక్రాచార్యుని యనుమతంబున బుణ్యదినంబున సుముహూర్తంబున మీరు సురసామ్రాజ్యపట్టాభిషిక్తులగుట యుచితము.

నర—ఇది యవశ్య మాచరణీయము. ఇంతలో నాకలోకవైచిత్ర్యములఁ గనుఁగొందము. పట్టాభిషేకమునకన్న ముందు మహేంద్రుని యుంపుడుకత్తె యగు నూర్వశిని సందర్శించుటకె నామనంబు తత్తరపడుచున్నది. దాని చక్కదనము వర్ణనాతీతమని మున్ను నారదాదిమునులవలన వినుచుందుము. (కావున సత్వరము బోవుదము రండు.)

పంచ—చిత్తము.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)



ప్రసన్నయాదవము.

ద్వితీయాంకము.

[మందపాలుఁడను రాక్షసుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మందపాలుఁడు—(తనలో) ఛీ! ఛీ! ఈపాడుస్వర్గమున కేలవచ్చితిని? ఈ యమరావతీపట్టణమును జూచినది మొదలు నాకు 'పేరుగొప్ప యూరుదిబ్బ' యను సామెత జ్ఞప్తికి వచ్చుచున్నది. ఈనగరము సకలవస్తుసంపన్న మనియు, సకలసంపదలకు స్థానమనియు, మహావైభవసమేత మనియు పలుమారులు మహర్షులు చెప్పఁ బొగడుచుండ విని, కాఁబోలు ననుకొని నామనోరథము లన్నియు సఫలంబు లగు నని పుట్టెడాశతో వచ్చి తుదకు మోసపోతిని. మునులు ముండకొడుకులు. స్వర్గముపైఁ గలదురభిమానముచే దీని నంతగా వర్ణింతురే కాని దీనియం దేమిగొప్ప యున్నది. ఈమందాకినీనది యొక సముద్రమంత యున్నది. కాని యిందు నాకుఁ గావలసిన చేపలు, జెల్లలు, సత్తలు, పీతలు, రొయ్యలు లేనేలేవు. పోటికిరుచిగా వండించుకొని తిందమన్న నింతకూఁటికూరైన గాని యిక్కడ లభింపదు గదా! ఈనదికన్న మా యూరచెరువే నయము. ఈనదిలో బంగారపుఁదామరపువ్వు లున్న నేమి? అవి యెందులకు? దేవతలు తలలు బసులఁగొట్టుకొనుటకుఁ బనికివచ్చును. మూఁడుదినములనుండి నాకు మంచికాయలపై ధ్యాసపోయినది. దారిద్ర్యదేవతకు నిలయమైన యీకల్పవృక్షమునందు కాదిచెట్టే లేదుగదా! అన్నము తిని విశ్రాంతి యెఱుఁగని యీనిర్భాగ్యులగు దేవతలకు కాటిపండు తినునంతటి భాగ్యముకూడ లభించునా? ఈపట్టణస్థితిఁ జూడ నిందు వసించు వేల్పులు నాగరికత యెట్టిదో యెఱుఁగని, మోటు ఘరము లని నాకుఁ దోఁచుచున్నది. పోనీ. ఆవస్తువులు దొరకకపోయిన మానె నామనసున నున్న తక్కినగోరికలైన నెఱవేఱినవా? దేవేంద్రునిపైఁ గత్తికట్టి దండయాత్రకు వెడలు రాక్షసులందరుఁ గావలసినంత యమృతముద్రావి చిరకాలజీవులు

గావచ్చు ననియు స్వర్గలోకమునం దప్సరసలు వేనవేలుండుటం గనుక నెవనికిఁ గావలసినదానిని వాఁడాశ్రమమునఁ జేయిబట్టుకొని తీసికొనిపోయి సుఖింపవచ్చు ననియు సేనానాయకులగు మురహయగ్రీవులు నొక్కపలుకుటచే కొండంతయుత్సాహముతో నేను రంభను జేపట్టి దీసికొనిపోవచ్చునని యిందు వచ్చితిని. కాని యమృతభాండ మంతరించినది. గడుసులంజ రంభ యేమైనదో యెవ్వరికిం దెలియదు. దానిజాడ దెలుపువారు నాకెవ్వరయిన గనఁబడిన బాగుండును. (అటు యిటుజూచి) అదిగో మావజ్రకంఠుఁ డిటువచ్చుచున్నాఁడు. వీనినడిగి తెలిసికొనియెద.

[అప్పుడు వజ్రకంఠుఁడు ప్రవేశించుచున్నాఁడు]

వజ్రకంఠుఁడు—(తనలో) బళి ! బళి ! ఈనరకమహారాజుగారు చిరకాలజీవులయి యుందురు గాక ! ఈతనియధికార మాచంద్రార్కము నిలుచుఁ గాక! ఈమహాత్మునివలననే గదా రావణకుంభకర్ణులనాఁటను, తారకాసుర బలిచక్రవర్తులనాటను, లేనిగౌరవము మారాక్షసకులమునకు నేఁడు కలిగినది. కాని నరకమహారాజు మహేంద్రుని యుంపుడుకత్తె యగునూర్వశినిఁ గూడుట కయి యభిలషించుచుఁ జంద్రోదయము కాఁగానే నన్నుఁ దనవద్దకు రమ్మనియానతిచ్చె. ఇంతలో మందబుద్ధియగు మందపాలునితో నించుక మాటలాడి వినోదించెద. వీఁ డెవరికొఱకో నిరీక్షించుచున్నాఁడు. (ప్రకాశముగా) ఓరీ ! మందపాలా ! నీ వెవరికొఱకు వెదకులాడుచున్నావు ?

మంద—(సమీపముగావచ్చి) ఓరీ ! వజ్రకంఠా ! నీవిప్పు డేం దరుగుచున్నావు ? నీ కెక్కడైన రంభ యగపడలేదు గదా !

వజ్ర—అవా ! నాకొకయాఁడుది కనబడినది. అది రంభయే యై యుండవచ్చును. అయిన నదియెట్లుండునో నీవించుక యానవాలు చెప్పినపక్షమున దానిజాడ నీకు నెఱిఁగింపఁగలను !

మందపా—(సంతోషముతో) కనఁబడినదా ? వెనుక రెండుమూఁడుసార్లు దానిని నేను దూరమునసుండి చూచితిని. అప్పటినుండి దానియాకృతి నామనమున నాటుకొనియే యున్నది. దాని కానవా లెఱిఁగించెద వినుము. అది చక్కనిచుక్క. దాని శరీరకాంతి కాటుకవలెఁ బచ్చగ నుండును. దానితలవెండ్రుకలు మసి బొగ్గులో బీడిగింజలో యనుకొనవలయును. దానికొప్పు మాలకాకివలె నప్పుడే యావములోనుండి తీసినపిడతవలె నల్లనై పెద్దదిగా నుండును. దానిజడ యినుపగరిట కాడలాగునసుండును. కన్ను లాలిచిప్పలు. దానిపెదవి క్రొత్తావకాయ పేడువలె నెఱ్ఱనైయుండును. మొగమిత్తడిసిబ్బివలె గుండ్రముగ నుండును. అది పువ్వులపావడఁ

గట్టి యుల్లిపొరవంటి నీ యుత్తరీయము వల్లెవాటు వేసికొని తన్నుచు తారుచు పాక్కుచు సోలుచు నిక్కుచు నీల్గుచు వంగుచు పొంగుచు నాడుచుపాడుచు నడచి నప్పుడు చుక్కలలోఁ జంద్రికలాగు, గజ్జెలగోడిగ లాగు, రామచిలుకలాగు, గోరింక లాగు, పికిలిపిట్టలాగు, నెమలిపెంటిలాగు, హంసలాగు తళతళలాడుచు మెలమెల లాడుచు జలజలలాడుచు చకచకలాడుచు పకపకలాడుచు నచ్చునఁగ భోగముదాని వలె నుండును. వేయేల? అప్పుడు దానింజూచిన మహామునుల కయిన మనసు కరు గక మానదు. నీకది యెక్కడఁ గనఁబడినది?

వజ్ర—నిన్న రాత్రి కలలోఁ గనఁబడినది.

మంద—(కోపముతో) నన్నెగతాళి చేయుదువా? నీపొట్టపొడిచివెయ్య. నీకప్పుడు నిటువంటిబుద్ధులే. నీతోఁ మాటలాడుచున్న నీవొసలు వెక్కిరించు చుండును. మొదటనుండియు నోర్కాఁచ్చునోటి బ్రతికిపావు నీబ్రతుకు బండలు గాను. నేనా నీకు హాస్యమునకు దొరకినవాఁడను?

వజ్ర—తాతా! కోపగింపకు. ఉడుతలుపీఁకిన తాటిమెంకవలె తల గలిగి మీసములు గడ్డము నరసినయుసలిముండకొడుకునకు నీకు రంభ గావలసివచ్చెఁగదా యని యెగతాళిచేసితిని. కాని నీవిప్పుడు రంభవిషయమయి చేసినవర్ణనము మెచ్చఁదగి యున్నది. నీవు నిజముగఁ గోరినపక్షమున రంభను గలిసికొను నుపాయముఁ జెప్పెద వినుము.

మంద—బాలచంద్రి! నా నాయనా! చెప్పు చెప్పు! ఈయుపకారమునకు నే నీకొక జన్మమున నీయింటఁ గుక్కనైపుట్టి నీఋణముం దీర్చికొందును. నాకుఁ గొడుకు పుట్టినపక్షమున నీపేరు పెట్టుకొనియెదను.

వజ్ర—ఇదిగోఁ జెప్పెద వినుము, రంభ మొదలగునప్సరసలు మనము స్వర్గమునకు వచ్చినతోడనే పాఱిపోయిరి. అయినను భయము లేదు. యుద్ధములో గడతేఱినవా రందఱు రంభాసంభోగము గాంతురు. అందుచే నీ వొకకత్తితో పొడిపించుకొని చచ్చిపొమ్ము. అప్పుడు నీకు రంభపొత్తు గలుగును.

మంద—అది! మరల హాస్య మారంభించినాఁడవు; నేనకేవద్దన్నది. నాకుఁ గోపము వచ్చినయెడల నేను మంచివాఁడను కాను. కాఁబట్టి యామాటను మాని నేనడిగినదాని కుత్తరము చెప్పుము. రంభ పాఱిపోయినది సరే. ఊర్వశి మన కేమయిన కొంచె ముపకారము సేయునా?

వజ్ర—ఔరా! పిడుగా! నీకడుపులో నింతయూహ లున్నవిరా? మహారాజుగారు మోహించిన యూర్వశియే నీకుఁ గావలయునుగా! సరే! జాగ్రత్తగా

నుండు. ఈమాట మహారాజుగారితోఁ జెప్పి, నీకొక్క చీలించి, చెవులు తోఁడించి, గ్రుడ్లు పీకించి, వెన్ను చీలించి, చేం పళ్ళుగొట్టించి, బుగ్గలు సాగఁదీయించి, పిఱ్ఱల వ్రేలఁగొట్టించి, మోకాళ్ళ చిప్పలు తీయించి. నాలుక కోయించి, తల గొఱిగించి, గాడిదమీఁద నెక్కించి యూరేగించి కొఱతను వేయింపకపోయిన నాపేరు వజ్రదంతుఁడు గాఁడు. మహారాజుగారి యంతరంగ మేమి? తారతమ్య మెఱుఁగక మాటలాడెదవా?

మంద—(వజ్రదంతుని కాళ్ళపైఁబడి) నాతండ్రీ! నన్ను రక్షింపుము. బుద్ధి లేక నోటికివచ్చినట్లుమాటలు కూసితిని. మఱియొకసారి నేనిట్లు పేలుదు నేని నన్ను నీచిత్తమువచ్చిన శిక్ష చేయింపుము. కావలసినవాఁడవు గదా యని నీవద్ద నిట్లంటిని గాని యది తప్పైనచో మన్నింపరాదా?

వజ్ర—సరే! నిన్ను రక్షించితిని. ఇఁకముం దిట్టిమాట లెన్నఁడు ననకుము ఇఁక నేఁ బోవలయును. నన్ను విడువుము.

మంద—(లేచి) నీదయచేత నిప్పటికి గండము గడచి బ్రతికి బయటఁబడితిని. నీవిప్పు డెక్కడికిఁ బోయెదవు?

వజ్ర—నరకమహారాజుగారు నన్నాజ్ఞాపించిన ప్రకారమొక యీరాత్రి వెన్నెలలోఁ బువ్వులపాన్పు సిద్ధపఱచవలెను. చేయుటకు ప్రియభృత్యుఁడనయిన నేనా యనప్పుడక్కడ నుండవలయును. ఎప్పుడు శృంగారవనముల గాచిన నూర్వశి మహారాజువద్దకు రాలేదు. అందుచే నామెను గొనితెచ్చుటకు సేనాపతియు నిశుంభుని మహారాజుగారు పంపినారు. ఎట్లయినఁ జంద్రోదయమగునప్పటికి నేనక్కడ నుండవలయును.

మంద—అదిగో విబూదిపండో ముగ్గుబుట్టయో తగరపుపళ్ళెమో యన్నట్లు చంద్రమండల ముదయించుచున్నది. నీవింక సత్వరముపో. నామాట నచ్చుట బైట పెట్టకుమా! రంభ నీకగపడినప్పుడు నాతోఁగొంచెము చెప్పు.

వజ్ర—వేయేండ్లు తలక్రిందుగఁ దపమ్ముచేసిన రంభకు నీవంటి రసికుఁడు దొరకఁడు. ఆమెను నీకే విడిచికొనుము. నేనేఁగఁజాలను.

(అని యిద్దరు నిష్క్రమించుచున్నారు.)

ఇది విష్కంభము.

[అప్పుడు దేవేంద్రమందిరము నుందలి యొకచంద్రకాంతవేదికమీఁదఁ బువ్వులపాన్పు పైఁగూర్చుండి నరకాసురుఁడు వజ్రదంతునితోఁ గూడి ప్రవేశించుచున్నాఁడు.]

నర—ఓరీ! వజ్రదంతా!

చ. అదిమొదలి నష్టదిక్పతుల సాహవభూమి నటున్న సంతసం
బొదవ దొకింత; రాజ్యరమ నూనితి నంచు మనంబునందు స
మ్మద మదయింప దించుకయు, ముక్కునమై నొకసారి యూర్వశీ
పదయుగము న్భజింపఁగలభాగ్యము నాకు లభింప కుండుటన్.

వజ్ర—దేవా! ఆకోరికయు మీ కచిరకాలంబునఁ దీఱఁగలదు, ఊర్వశిందోడి తెమ్మని మీరు ఘననికుంభుని బంపియున్నారుగదా! అతఁ డామె నీపాటికి వెంట బెట్టుకొని వచ్చుచుండు నని నేనూహించెద.

నర—ఆహాహా! నా కంతభాగ్యము లభించునే? ఒకవేళ లభింపఁ దలఁచుకొన్నను దుస్సహ మయిన యీవిరహతాపము నన్నంతవఱకు బ్రతుకనిచ్చునని నాకుఁ దోఁచదు. ఈసమయమునకుఁ దోడఁగుట కదిగో శీతమయూఖుఁ డుదయించినాడు.

తే. గీ. కలసి వేల్పులు భుజియించుకించ మనఁగఁ
చంద్రబింబము వెలుఁగొందుఁ జవల నదిగో!
సురలు తినుచోటఁ గంచము చుట్టఁబడిన
మెతుకులట్టులు చుక్కలు మెఱయుచుండు.

వజ్ర—మహాప్రభూ! మీరు సరిగా వర్ణించినారు. ఆకంపములోఁ బెట్టిన ప్రాఁతయునిరికపచ్చడిముద్దవలెఁ జంద్రునిలో మచ్చ కనఁబడుచున్నది.

నర—ఓ చెలికాఁడా!

తే. గీ. విరహతాపాతిశయమున వెచ్చ నూర్చి
వికలచిత్తులై యున్న కాముకులఁ బట్టి
నూటి బొడిచెడు వజ్రంపుటీఁటె లనఁగఁ
జంద్రకిరణము ల్వ్యాపించె జగతియందు.

మఱియు,

శా. నీరేజప్రభవాండ మంతయును నిండె న్వెన్నెల, ల్లత్పయః
పారావారతరంగమాలల కనుప్రాసంబులై, దివ్యత
న్వీరంగన్నవమందహాసములకున్ నెయ్యంబులై, సారక
ర్పూరక్షోదపరాగపుంజములకు న్సోదరానివియ్యంబులై.

వజ్ర—ఈవెన్నెలకతమున బ్రహ్మాండ మంతయు సున్నపుగడవవలెఁ దెల్లనయి యున్నది.

నర—ఈచందమామకోఁకలకు, నాపువ్విలుకాని తూకలకు నాశరీర మింక నిలుచుట యరిది. ఈశశాంకునివి శాతశరములుగాని శీరకరములుకావు. సుధాంశుఁ డని పేరొంది నిప్పులం జెరగుచున్న యితఁడు పయోమథవిమనఃసంభమునుమీ! ఆఁదు నేత నే?

తే. గీ. వనజనాభునికైన నవ్వజ్రికైన
నగ్నిదేవునికైన నయ్యమునికైన
వెఱచి యెఱుఁగని నే నిప్డు వెఱవ వలసె
నిండువెలకును పండువెన్నెలకు నకట !

వజ్ర—కామలరోగము గలవానికి జగమంతయుఁ బచ్చగఁ దోఁచునట్లు మదన తాపముగల మీకు జల్లనివెన్నెల పీడాకరముగఁ దోఁచుచున్నది కాఁబోలు ! చన్నీట దిగిన దున్నపోతువలె నే నీ వెన్నెలలో హాయిగ నున్నాఁడను.

నర—ఓరీ ! నీవు బలె నాకీజాబిల్లి సుఖప్రదముగ లేదు. నేను త్రిదివముపై దండువిడిసి మహేంద్రాదిదిక్పాలురుల గర్వంబు నోడించి పుచ్చి నాకమునుండి యమరులఁ బాఱఁదోలితినని మనసునఁ గ్రోధము నిలిపి యమరపక్షపాతు లగుమన్మథహతకుఁడు మొదలగువారు పాళాపాళి మొఱయ నన్నేఁచుచున్నారు. చూడు—

సీ. మందపవనములు మాటిమాటికి వీచి నెపమునంగఁగఁ జొచ్చె గాలివేల్పు
చలివెలుంగుల సేరి పలుబల్లెములఁ గుచ్చి సంహరింపఁగఁ జొచ్చె చందమామ
కలువరేకుల చేరి కఱకుఁగత్తులఁ జెక్కి పగఁ దీర్చుకొనఁ జొచ్చె బంచశరుఁడు
నవలతాంతములతో నందనమును నించి ముంచఁ జొచ్చె నామనివార
ఒక్కటొక్కటె ! వీరియం దొక్కఁడొకఁడె
జగము లొక్కొక్కఁడె దహింపఁ జాలు నవఁగ
దుర్మదమున నీపుట్ట పుట్టయుంబు
చేర నొక్కటాపున కింకఁ జెప్పనేల ?

వజ్ర—(తనలో) ఈయన యిప్పు డూర్వశిపైఁ గలమోహముచే సమస్తమును మఱచియున్నాఁడు. వీనిమనసును మఱియొకవిషయము మీఁదికి మరలించెదను (ప్రకాశముగా) దేవా ! స్వర్గలోకము జయించితిరి. మీరు విజయఫలము ననుభవింపకున్నారు. ఒక్కసారి యచ్చరలయాటలం జూచి, గంధర్వుల పాటలు విని, మందారపుష్పదామముల మెడఁ దాల్చి, నందనోద్యానమున విహరించి, మేరుగిరికూటముల నెక్కి, సురదీర్ఘికల జలక్రీడ గావించి, సుఖించి, యమరావతిని గొల్లలాడి, నాకన్నులకు విందొనరింతురు గాకని ప్రార్థించుచున్నాఁడను. అమృతకలశము కామధేనువు చింతామణిరత్నము మనపాలఁబడు నేమో యను భీతిన నింద్రహతకుఁడు వానిని మనము రాకమున్నె తరలించికొనిపోయెను. ఉన్నవైనను మనసార ననుభవింపవలదే ?

నర—వజ్రకంఠా !

తే. గీ. నందనోద్యానవన మేల ? నాక మేల ?
కామగవియేల ? మణి యేల ? కల్పమేల ?

యప్సరసలేల ? యింక నాకమృతమేల ?
కలిగెను యూర్వశి నాకుఁ గృపసేయుచున్న.

మఱియును నాయనోసఖ్యాయ మొక్కసారి వినుము.

సీ. ఈవెన్నెలల కేల్వు నెలనాగతోడి సయ్యాటలే కాని యేయాట లొల్ల
నొప్పులకుప్పయైన యూర్వశీరమణి సంగానమే కాని సంగీత మొల్ల
వగ లెల్ల మెఱపించు సోగకనులాడిపిసాళినవ్వులే కాని యేపువ్వు లొల్ల
నతను తాపమడంచు నాకాంత యేకాంతసేవలే కాని యేసేవ లొల్ల
సమరమణి తాతిలోకము కూటమియె కాని
కనకగిరికూటములు నొల్ల గడిదుర్గ్యముఁ
గోమలాంగి సిగ్గులు కొల్లఁగొనుటె కాని
యమరనగరంబు నేఁ గొల లాదనొల్ల.

వజ్ర — సరే ! మీనిశ్చయము తెలిసినది. మీ కీవేల్పుభోగముతోఁ దృప్తుకాఁడు పాత్రమగగి ... మే మరచియుందురు. ఈవీలు చూచి దురాత్ము లగునిర్జరులు మరల విజృంభింతురు. అంతట నె డిపోయిన చెఱువులోఁ జేఁపలవలె బహులుపడి మేము వశింతుము. ఊర్వశికన్న మిన్నలగు వెలయాండ్రు భూలోకమున నెందఱు లేరు ? దీనికయి యింత దురపిల్లనేల ?

నర — ఓరీ ! నాకవేశ్యలకు, భూలోకవేశ్యలకు, గలతారతమ్య మెఱుఁగని యరసికుఁడ వగుటచే నీవి తెఱఁగుఁ బ్రేలఁజొచ్చితివి. ఆభేదము జెప్పెద వినుము.

వజ్ర — వదురకుఁడు చెప్పనక్కఱలేదు. నేనా భేద మిదివఱకే యెఱుఁగుదును. భూలోకవేశ్యాంగనలకు బలె స్వర్గవారకాంతలకు విటులయెనుకల కటకట కోటికి వేధించుకొని తినుతల్లులుండరు. నెత్తురు పీల్చుజలగలట్లు మర్త్యవారాంగనలు విటునిధన మెల్ల హరించి యిల్లు గుల్లజేసి తిరపమెత్తింతురు. సురవేశ్యలకు సొమ్ము క్కఱలేదు. కాని మనుజలోకమునందలి పుణ్యాంగనలకుఁ జావుండుటచే నెప్పటికయిన విఱుగడ యయిపోవుదురు. ఈస్వర్గలోకపు భామినీమణులకు చావులేదు. పాపి చిరాయువన్నట్టు బ్రతుకుదురు. ఇదియే నే నెఱిఁగిన భేదము.

నర — ఓరీ ! నే నడిగిన భేదము సౌందర్యవిషయమున; ఇట్లువిను—

ఆ. వె. ఎంతకాలమైన నెలజవ్వనమె నిల్చి
ముదిమి రాదు నెరదు మోవికావి
నిడుదకన్నుల బెళుకు నెమ్మొనితళుకు
నంతకంత కెచ్చు నచ్చరలకు.

వజ్ర—నాకంటికి కాఁడువాండ్రందఱు సొగసుగనే గనఁబడుదురుగావున చక్క దనమున నెక్కువతక్కువలు నిర్ణయింపఁజాలను. కాని మీ పలుకులంబట్టి వేల్పువెల యాండ్రకు మానవులే పోవుటయేగాక మతియు లేదని తేలినది. పోనీ. అందఱి కొంపలు దీయుచు బాళ్ళులాగున బ్రతుకనిమ్ము.

నర—వజ్రకంఠా! పూర్ణశశిబింబుఁ డేలొకో కడునాశ్చర్యము చేయుచున్నాఁడు. ఊర్వశి వానికిఁ గనబడియుండదా? కాఁబడిన రానొల్లదా? అనన్యకారణ మేమో నీవుపోయి తెలిసికొనవచ్చునా?

వజ్ర—నాకిఁకను నవ్వెందుకున్నది? స్త్రీ నాయెదను. ఓ దైవమా! అందఱు నాచుట్టునుజేరిరి నా కొంపపై బడినట్లు నోటికి వచ్చినట్లు [illegible] బోగముగానిగ జేయక యూరకున్నమాత్రమునకు [illegible] అమ్మయ్యా! [illegible] ఊర్వశి [illegible] నిటుంబోఁ డిటుకు వచ్చుచున్నాఁడు.

నర—(దిగ్గునలేచి) ఏది? నా మూలప్రాణము!

వజ్ర—అదిగో! మన్మథుని ధనుర్వేదము [illegible] పట్టుకొనుచుఁ దల వంచుకొని పెళ్ళికూఁతురువలె నడచి వచ్చుచున్నది.

నర—వజ్రకంఠా! మహేంద్రుఁ డూర్వశి నిట్లు విడిచిపోవుటచే గామ గవియు నమృతభాండము మొదలగు దివ్యవస్తువులను బట్టుకొనుట తలంచుకొని పోయెనని నాకిపుడు విచారము లేదు.

క. నాపాలిసురభి యిదియే
నాపాలిఁటిపారిజాతవ మిద్యదియే
నాపాలియమృత మిదియే
నా పాలిఁటిరత్న మిదియు నానిధి యిదియే—

వజ్ర—కొత్తికి కేయివిధములు. అందులో నిది యొకటి

నర—ఓరిమూఢుఁడ! జన్మోత్సవ ముగు దానిఁగూర మొక్కసారి కన్నుల కఱవుదీరఁ జూడుము. అహాహా! నాకన్ను లింత కాలమునకుఁ జరితార్థత నొందినవి.

సీ. లావణ్యమును గ్రొక్కలలనమోయునను జూచి చూడనక్కఱలేదు సోము నింక
సిరికిఁ దానకైన చెలువమాక్కుఁదలంచి తలఁపనక్కఱలేదు. తమ్మితేకు
మిఱుమిట్లు గొలుపు నెమ్మగివన్నియ నెంచి రోయఁబనక్కఱలేదు మించుమాటు
యయుండిలేనటు లుండు నువిద నెన్నడు మెన్న యున్నక్కఱలేదుమిన్నుత్రోవ.
తేటతేనియబావియా తెఱవమోవిఁ
జెప్పిచెప్పనక్కఱలేదు చిగురుటేరు

పోలఁతి జఘనమండలి పొంతఁబోయి పిదపఁ
బోవఁ బనిలేదు మున్నేటిపులినతలము.

మఱియును,

ఆ. వె. ఇంతికన్నులందె నించువిల్కానికిఁ
దూణ మేల? వేఱబాణ మేల?
కలికిఁ బ్రాపుఁ బడసి కాఁబోలు మగు డిట్టు
లాడులు మఱచి తిరుగుచున్నవాఁడు.

[అప్పుడు, నిశుంభుఁడను రాక్షసుఁడు, ఊర్వశితోఁ బ్రవేశించుచున్నాఁడు]

ఊర్వ—(తనలో) రంభాదులను వచ్చిన యదృష్టములు తిన్ననగుటచే వారీదురాత్మునిదృష్టిపథమునఁ బడకుండ నాకలకుఁ బోఁటిరి. మందభాగ్యురాల నగు నేనంతటిపుణ్యము జేసికొనవైతిని. ఇంతకు విధినియోగము దుస్తరము. అచ్చరవైన నేమి? వేల్పుదొరపారిపకము గావించిన నేమి? ఇక్కట్టులు గుడువవలసినకాలము వచ్చినప్పుడు తప్పునా? రాక్షసులే కులవలు. అందు నరకుఁ డధముఁడు. వాని యనుచరుల చర్యలం జూచి మహాపాతకము లెంచవలెఁ గలవు వంచుకొనవలయు. వీనియెదుటికి రాకయుండవలెనని యెన్నివిధములఁ బ్రయత్నించినను సాగదయ్యె. అయినను బడఁతుల బలిమిఁబట్టి మానభంగము సేయు నరకపాతకుని వారినుండి తప్పించుకొనుటకు దైవ మేదయిన నొక్కయుపాయముఁ జూపింపఁడే? (తలవంచి, నిలుచున్నది.)

నిశుం—(తనలో) స్వామి కేది మనఃప్రియ మగు నది సేయువాఁడే విశ్వాసము గలసేవకుఁడు. యజమానుల యాజ్ఞఁ జెల్లింపక వారిమేలుకొఱకే వారిమాటలు మేము నిరాకరించుచున్నవార మని చెప్పు సేవకులు కేవలము కృతఘ్నులు దండ్యులు నని నా యభిప్రాయము. మంచిదే కాని చెడ్డదే కాని రాజాజ్ఞ చెల్లి తీరవలయును. అందుచేతనే యూర్వశీవిరహతాపమున దురపిల్లుమహారాజునకు నేను వాంఛితార్థసిద్ధిఁ జేసితిని. నా రాజభక్తికి నరకుఁడు శాశ్వతకాలముఁ గృతజ్ఞుఁడైయుండును. (రాజును సమీపించి, ప్రకాశముగా) మహారాజా! జయము! జయము!

నర—మిత్రుఁడా! నీవు కావించిన మహోపకారమునకుఁ గృతజ్ఞుఁడ నగుచున్నాఁడను.

నిశుం—దేవరవారికి నేను జేయవలసినపనియే చేసితినిఁ గావున స్తోత్రమున కనర్హుఁడ.

వజ్ర—ఈనిశుంభునకు సైన్యాధిపత్యమున నున్న నేర్పుకంటె మహారాజునకు మిండకత్తెలను దార్చుటలో నెక్కువప్రజ్ఞ యున్నట్లు కనబడుచున్నది. వాని నింక మీఁద నిట్టియుద్యోగములో నుంచుటయే మంచిది.

నికుం.— ఓరిమూర్ఖుఁడా! వజ్రికంఠా! సింగము నాశ్రయించిన నక్కవలె రాజాశ్రయమున నీవు నిర్భయముగ జరించుచున్నాఁడవు. ఇప్పు డీమహారాజు మొగము జూచియేసుమా నీప్రాణములు నీశరీరములోనే నుండనిచ్చినది.

నర.— మిత్రమా! ఈయవ్యక్తనిమాటలు మొదటినుండియు నీవెఱిఁగినవేకదా?

నికుం.— సేవా! వానిమాటలు నేనెఱుఁగుదునేయ. ఇదిగో యూర్వశివచ్చి జంత్రపుబొమ్మవలె నిలుచున్నది. దేవర యనురాగాలోకనముల దీనిపైఁ బఱపి మన్నింపుఁడు.

నర.— మిత్రుఁడా!

తే. గీ. వేయికన్నుల నవయంబు వెల్గ నేఁడు
తరుణిలావణ్యమును జూచి తనివి సనక
యున్నవాఁడన నేతృప్తి నొందఁగలను?
కనులు రెండింటితో నొక్కగడియ చూచి.

గౌతమిశాపము మహేంద్రునకు నిజముగ దీనికతమున పరమేలయ్యెనది. ఈసమయమున నేను సహస్రాక్షుఁడను గాకపోవుటయు నొకలోపమే.

వజ్ర.— అది యెంతభాగ్యము. ఏమునిసాహో పట్టజాలనికోపము వచ్చినప్పుడు మన కట్టిభాగ్యముఁ గలుగఁజేయకపోఁడు.

నికుం.— ఊర్వశీ! కొయ్యబొమ్మవలె నిలుచియుండెదవేల? మహారాజునకు మ్రొక్కుము.

ఊర్వ.— (తనలో) కటకటా! మహేంద్రునకు వేల్పులనిండోలగంబున జోహారు సేయు చేతులతో నీదానవాధమునకు మ్రొక్కవలసె (ప్రకాశముగా) దానవేంద్రా! నమస్కారము.

నర.— (తనలో) దీనినిప్పు డేమని దీవింతును? నామనసులో భావము తెలుపు ~~నట్లాశీర్వదించెదను~~ (ప్రకాశముగ) ఓత్రిభువనరత్నమా!

మ. త్రిజగన్మోహనమై, దివాభరణమై, దేవేంద్రునిక్షేపమై,
యజనిర్మాణముకన్నఁ బ్రౌఢతరమై, యామన్మథోద్యజ్జయ
ధ్వజమై కన్నులబండువై, లలితమై, ద్రష్టవ్యమై, చాలన
క్రొజవమౌ నీయౌవనం బలరుత న్గళ్యాణి! యెల్లప్పుడున్.

వజ్ర.— తథాస్తు.

ఊర్వ.— (తనలో) ~~ఈతుచ్ఛదుర్భాగ్యమైన యాశీర్వచనము~~చేఁ దన నింద్యమగుభావమును వెల్లడిచేయుచున్నాఁడు. అయ్యో! ~~నాకీదినముననేదియో కీడుమూడ~~నున్నది.

నిశుం.— ఈదేవకాంత యలిగి మీపై క్రూరచూపులఁ బ్రసరింపఁజేయుచున్నది

నర.— ఇట్టియెన నా మెచ్చూపును నేను బ్రసన్నముగఁ జేసికొంటిని, ఓ లావణ్యరాశీ!

మ. చెలువై తేఁట్లకు, సోగలై, వెడదలై, చెంగల్వ చుట్టంబులై
జలజాతంబుల నేలునట్టి దొరలై, సౌభాగ్యపుందీవులై
వలపుల విన్నపము ప్రోవులై, కలికులై, కందర్పువాల్తూపులై
చెలువొప్పారెడు నిగుకన్నులకు నాశీర్వాద మజ్ఞానవా!

వజ్ర.— తథాస్తు

నిశుం.— ఈపలుకుంబట్టి మీరు శతమన్యునికంటె నూఱుమడుంగు లెక్కుడు రసికులని, యూర్వసి యిప్పుడైనఁ దెలిసికొనకపోదు.

వజ్ర.— ఆయన నూఱురెట్లు రసికుఁడు. ఆయనబంటువు నీ వేఁబదిరెట్లు రసికుఁడవు,

నిశుం.— ఓరీ! తులువా! నీపాడునోటికి బుద్ధి చెప్పుటకిది సమయము కాదు. (రాజుతో) దేవా! మన సామగ్రీవులు నారాక నిరీక్షించుచుందురు. గావున శిబిరమునకుఁ బోవ నాకానతిండు. ఊర్వశీ! లేనిపోని బోగము పెక్కులు చేయక ప్రసన్నురాలవయి మహారాజు ననుగ్రహము సంపాదించుకొనుము.

నర.— ~~నీచేత~~ నేను సహించితిని. నీవింక శిబిరమునకుఁ బొమ్ము.

నిశుం.— చిత్తము. మీ బంటునకిదియే కావలసినది.

(అని నిష్క్రమించును.)

వజ్ర.— (తనలో) ఇప్పుడీ మహారాజునకు శనిగ్రహము వదలినట్లే యున్నది.

ఊర్వ.— దానవేశ్వరా! దేవరవారు నన్నుఁ బిలిపించిన కారణమేమో తెలియఁ గోరుచున్నాను.

వజ్ర.— తొందరపడకు. స్వల్పకాలములోనె తెలిసికొనఁగలవు.

నర.— ఓ సుందరీ!

ఉ. ఇన్నెలఁ గాలతన్నియల విన్ననవాన్నపుల మేపఁ జేర్చి యూ
వెన్నెలరేల నే నిటుల వేఁగుచు వన్నెదొఱంగి యుండుటల్
కన్నులఁజూచియు న్నిలువఁగాఁ గత మేమని సంగనాచివై
వన్నెడుగం దలంచు టిది న్యాయమె కారణ మీ వెఱుంగవే?

అయినను దత్కారణము నీవు నానోటనే వినఁ దలఁచుచున్నదానవు. కావున నేఁ జెప్పకపోవుట పాడికాదు. సహస్రాక్షుని గెలిచి యమరసామ్రాజ్యాధిపత్యమును నేను గైకొంటిని గాని నీవు లేనిదో సంతృప్తము పరిపూర్ణము గాదు. స్వర్గరాజ్యలక్ష్మి నీతోఁ జిరకాలముఁ గలసి మెలసి యుండుటంజేసి తానొంటిగ నాకడనుండ నొల్లకున్న యది. కారణము తెలిసినదా?

వజ్ర—దేవా! దీనికి స్పష్టముగ [illegible] గాని తెలియదు.

నర—సత్యము సడిగో విస్పష్టముగాఁ జెప్పుచున్నాఁడను.

తే. గీ. ఇఁ దవిలుకాఁడు నన్నదియేమొ కాని
యేఁచుచున్నాఁడు నన్ను నింత లేక
మగనితోఁ జెప్పి యాపించ మన్నాఁ గదవె
మగఁడు [illegible] నీ వైశ మున్నాఁ గదవె?

వజ్ర—[illegible] గాత్రమునకు నీకు నింత బేఁడవలయునా? నాకు లోక వేశ్యలలో నాట్వశీ పెద్దచిన్న తారతమ్యము తెలియని సౌభాగ్యురాలను. మఱియు నిది దాని చేతిలోనున్న పనియే కనుక నీమాట త్రోసివేయుదు

సౌభాగ్య—(తనలో) ఆహాహా! ఆ యజమానికి సేవకుఁడు దగినవాఁడే. ఈ గాత్రసాధకుఁడు కామాయత్తుఁడయి యెంతలో బలిపాక యయున్నవాఁడు. వీనికి నే నిప్పుడేమి యుత్తరము చెప్పుదును? (అని యాలోచించుచున్నది.)

నర—(తనలో) ఇది నా మాటల కుత్తరమియ్యకున్న దేమి? (ప్రకాశముగ)

మ. [illegible] వేల [illegible]! [illegible] జారుఁడ [illegible]
వని [illegible], కన్నుల [illegible] నా [illegible] మహేంద్రుఁడు [illegible] మే
[illegible] నీతోఁ [illegible] నే నెట్టులు
[illegible] సేయం [illegible]? [illegible]! భ్రాంతి నీ కేటికే?

సౌభాగ్య—దేవా! ఎదుట లేనిమహేంద్రుని దెప్పుట తగవు కాదు. వారిగుణములు మీకు రావు; మీగుణములు వారికి రావు. వారంతవారు వారు మీ యంతవారు మీరు.

వజ్ర—సరే! నా యంతవాఁడను నేను నీయంతదానవు నీవు.

నర—ఓ కల్యాణీ! నీ చిత్తము తెలిసెగావున నింక మహేంద్రుని మాట నే నెత్తను. కాని నా ప్రార్థన మంగీకరించి నా యంతిపురమునకు రమ్ము. నావలన నే భయంబును నీవు పడనక్కఱలేదు.

మ. పొలఁతీ! కన్నులఁ గప్పుకొందు బుధులం బూజింతు నిన్ను న్మృపం
బలరం బట్టపుదేవిఁ జేయుదును నీయాజ్ఞం దలం దాల్తు నే
ల్పుల కెల్లం దొరసాని వయ్యెదవు సుప్రార్ధ్యన్న నిన్నుం గొల్తు రె
త్త్యుల్ నీకన్నులకున్నలంగి చేతు [illegible] నీభృత్యులై.

మఱియు నింద్రునికడ నీవనుభవించినదానికంటె వేయిమడుంగులు మహైశ్వర్యము ననుభవింపఁగలవు. అదియునుం గాక.

తే. గీ. ఇంతకాల మింద్రునిఁగూడి యుంటిగదా
యతనిపరసత్వ మతని యొప్పతని సేర్పు
చిగురుఁబోఁడి కొన్నాళ్ళు చూచెదవు గాక
నాదురసికత నాసార నా కెలంగుఁ

ఊర్వ—దానవేంద్రా ! దుర్నిరీక్ష్య తేజోరాశివై శ్రేయంకాముఁడ వైన నీనోట నుండి యిట్టిపలుకులు రాఁజొచ్చుట కేవల మనుచితము.

వజ్ర—అబ్బో ! ఇది శ్రీ రంగనీతులు చాల నేర్చినది.

నర—ఊర్వశీ ! ఇదియేటిసరసమే ?

శా. వనితా ప్రియకు లౌటకు స్సరసు లెవ్వారైన రా, వారిఁగ
న్గొని లాలించుట యొప్పుఁగాని, విరసోక్తుల్పల్కి తచ్చిత్తరం
జనము, న్జేయకిఁ జెందనాడుదురె ? వేశ్యల్గారె ? మీరింక చా
లును, మీ సానెతికంబు లింతటివటే లోకుల్ విన న్నవ్వరే ? 21

వజ్ర—అయ్యో ! ఇది సరసురాలు కానట్టు నటించుచున్నది గాని సరసము లేకపోలేదు. ఇది యొన్నెన్నో కొంపలు గాల్చిన కొఱవి. సామాన్యురాలు గాదు.

ఊర్వ—దేవా ! మహారసికు లయిన దేవరచిత్తము రంజనము చేయఁగలపాటి రసికత నావద్దలేదు.

నర—సుందరీ ! ఇది నిశ్చయముగ గర్వోక్తి సుమా !

తే. గీ. ఎంతరసికురాలవో గదే యింతి నీవు
ఎంతదానవు గాకున్న నిందు్రిఁ దట్టి
మజగంబుల దొర కేలుమోడ్చి నీకు
జీవసంతతితోడ విధేయుఁ డగునె ?

మఱియు,

తే. గీ. ఎల్లజగముల గెల్చె దేవేశ్వరుండు
అతని గెల్చితి నేను బాహాబలమున
నన్నుఁ గెలిచితి వీవు విన్నాణమునను
నిన్ను సామాన్యురా లన నేర్తు నెట్లు ?

వజ్ర—మహాప్రభూ ! ఏలినవారు నిజము గ్రహించినారు.

ఊర్వ—రాక్షసేశ్వరా ! చక్కఁదనము నైజజాణతనము నన్నుఁ బూరికిఁ గొనని ప్రోడలు స్వర్గమర్త్యపాతాళములయందు నీవుఁ గావలసినదతుండఁ నెన్నఁడో యౌవనముఁ తయుఁ బోయిన ప్రాఁతదానను నన్నుఁ జూతురేల !

వజ్ర—ఈవగలాఁడి మిమ్మును బుట్టలోఁ బెట్టుటకుఁ బ్రయత్నించుచున్నది. జాగ్రత్త.

నర—ఏమి ! నీవు యౌవనము చెల్లిపోయిన ప్రౌఢదానవా ?

తే. గీ. ప్రాఁతపడియును బంగారు వన్నె చెడునె ?
ప్రాఁత చెట్టుల తియ్యనిపండ్ల నిడవె ?
ప్రాఁతదయ్యును జాబిల్లి పస చెడియెనె ?
ప్రాఁతక్రొత్త లేమిటికి సువస్తువులకు ?

వజ్ర—ప్రాంతమానులు చేవజేరినంత నీమె ప్రాంత దాటక్రో నెక్కుడుజాణగా నున్నది. మఱియు ప్రాంతవస్తువులు కళ్యాణంబని చెప్పుదురు. కావున నీమెపొందు మాకుఁ బథ్యమే !

ఊర్వ—నాయందు మాకుఁ గల యనురాగాతిశయముచేత మాకన్నులకట్లు నేఁ గనఁబడుచున్నదానను.

నర—కాంతా ! అట్లు కాదు.

తే. గీ. మెఱపుఁదీఁగెకు వన్నెలు తఱుఁగు నేవి
కలికి నీ మేనిగుబ్బలు కగ్గఁజచ్చుఁ
బుట్టతేనియలో దీపి తోనసేని
బాలఁతి ! నీముందు గపికపి పోనవచ్చు.

ఊర్వ—నరకమహారాజా ! జన్మమునుబట్టి దేవతాపద్యాంగన నైనను సకలజగజ్జనులకు దేవమహేంద్రునకు గలపుణ్య మైన మొదలుకుంటిని. నే త్రైలోక్యమునకు దగినయుండక పోయినను నిరంతరము పూజనీయనైన లోకమాతగాఁ బరిగణింపఁ బడవలసినదానను.

నర—(ఆశ్చర్యముతో) ఏమీ ! నీవు ! లోకమాతవా !

తే. గీ. సుగుణ ! నీయందు నిండిన గరిమను బట్టి
యెంచి కాంచుచు నిచ్చ నే నెన్నఁ దలఁతు
గొప్పసంగతు లెన్నియుండి నరాహా !
పాపలంజ లిప్పుడు లోకమాతలైరి.

వజ్ర—ఓహోహో ! ఇదిలోకమాత యఁట ! మ్రొక్కఁదగినదని బైలుదేరెను గాఁబోలు ! అట్లయినా నీమె నారాయణుని పెద్దమ్మయే.

ఊర్వ—అసుర నాయకా ! నేను లోకమాత ననుట నీకు హాస్యాస్పదముగ నున్నయది (అట్టయిన నిక్కము వినుము) పిత్రా దానం కన్యా అను శాస్త్రవచనమునుబట్టి మహేంద్రునకు నీ కన్యకగా దగుటచే నేను మీకు తల్లినైతిని. మోహ మెంతయున్నను వావియెంచఁ దలఁపవలదా ?

వజ్ర—ఇప్పుడు లేనప్పుడు కులటలు వావివరుసలు వెదకుదురు.

నర—ఓహో ! యిప్పుడు నీకు వావివరుసలు గావలసివచ్చెనా ? నీభార్యా దరిద్రి ముంచుకొఁదలఁచుకొన్నాము. కాదా, నేనే మ్రొక్కి చెప్పెద వినుము.

చ. తెలఁతరో ! యెవరి కాదయము నీ కెలపాంపవరుస్వయముగను
గళమునఁ దాలి కట్టిన మగండది నీకుఁ బురాగవుంగా, నీ
వలయగునట్టి మోహకరుఁ జేయవచ్చునె మాధిపట్టి, వా
వులు వెదకంగ వలదవు భోగము నేటికి వావులేటికే ?

ఊర్వ—(తనలో) ఇతఁడు నాప్రాంతతప్పులన్నియుఁ బయలు బెట్టుచున్నాఁడు. ఇఁక నేమియుంకఁ జెప్పుదును.

వజ్ర—సూదిగొంటను పోదగఁబోవఁ బారి పేర్లంకెలు పైఁబడినవట ! ఊర్వశి యట్లున్నది.

ఊర్వ—రాజా ! నే నిట్టి వెనను నీకుఁ బరకాంతను గా !

నర—పరకాంత పట్లు నీ బుద్ధి నీ పెక్కువ ఁపటుచే నుండఁదగు సామాన్యకాంతవు.

తే. గీ. ఎవఁడు ధనమిచ్చు వానికి వాఁడెమగఁ డంచు
 బ్రహ్మ మూఁడు సంకల్ప దీర్చ్ర వ్రాసెను గాదు
 గడుసుపోకడ లిఁకేఁ జాలుఁ గటిపెట్టు
 సఖియా ! నీయాట లిచ్చట సాగిరావు.

ఊర్వ—అనురాగము లేనియట్టి బలిమి చాటు జాచుట యధర్మము రాజా !

నర—ఏమో ! మాకిప్పుడు ధర్మోపన్యాసములు సేయ నెంచితివా ?

క. జిలిబిలి తేనెపలుకులును జెన్నగు కుల్కులు గాలు చూపులు జె
 ల్లులువఁపు గోష్ఠులును రసపు జిన్నెలు కన్నెలు పెన్నగ కన్నె లే
 నిలుకడ లేని హాసములు నిద్దపు వేసములున్ గలిగిన లో
 కులఁబడఁద్రోయు వేశ్యలిటు గోత్ర్రగ నేర్చిరి కొన్ని ధర్మముల్,

మఱియు,

తే. గీ. ధనము లేమి మాకేల ధర్మమేల ?
 వావివరుసల నెన్నెడువారు వేశ్య
 లెల్ల లెవరైన నినుఁగోరి పిలుతురేని
 వారికడఁ జెప్పు నీనీతి వర్తనములు.

వజ్ర—తొండముదిరి యూసరవిల్లి యయినట్లు ప్రాయము పోవుటకు పతివ్రత లగుదురు గాఁబోలు !

ఊర్వ—(కోపముతో) రాక్షసరాజా ! మేము వేశ్యలమైనను పతివ్రతలమే సుమా !

నర—పతి యున్నప్పుడే గదా పతివ్రత యగుట. పతి యెవఁడో నీమాట నిజమా ?

ఊర్వ—దివస్పతియే నా పతి.

నర—ఆ దివస్పతి కట్లు నీకిప్పుడు కొంద ఱిప్పుడె పతివ్రతవైతివి. అట్లే నన్నుఁ బతిగఁ జేసికొని నాకును బతివ్రత వగుము.

వజ్ర—ఊర్వశీ ! నీ వెట్టి పతివ్రతవో యీ మహారాజు నట్టి యేకపత్నీ వ్రతుఁడు. నీ వాయనను జేపట్టితివేని మీ కనుకూలదాంపత్య మగును.

నర—మఱియు భుజబలంబున వేల్పులం గెలిచి నే నిప్పుడు దివస్పతినైతిని. నీవు మాటనిలకడ గలదానవై దివస్పతినైన నన్నుం జేపట్టుము. నీవు నాకుఁ బ్రసన్నురాలవగుదువేని సకలలోకైశ్వర్యంబగు. కాదేని నాకు రాజ్యలక్ష్మి గైకొన్న చందంబున నిన్నుం బలిమిఁ గైకొనవలసివచ్చు.

ఊర్వ—(తనలో) ఈదురాత్ముఁడు మానభంగంబు చేయఁ గృతనిశ్చయుఁడై యున్నవాఁడు. మలినవస్త్రమును మాలిన్యము చేతనే శుద్ధిఁ జేయునట్లు దురాత్ములను కపటోపాయముల చేత నిగ్రహించుట యుచితము !

వజ్ర—ఓ పెత్తిదానా! ఊర్వశీ! ఈమహారాజు మిక్కిలి మంచివాఁడు. చెడగొట్టుకొనక యీయనప్రాపకము సంపాదించుకొని సుఖపడు.

ఊర్వ—దేవా! ఈవఱకు నాపలికిన పరుషోక్తులకు నన్ను క్షమింపవలయును. నే నెప్పటికైన మీదాననే.

పుర—(సంతోషముతో) ఓభువనైకసుందరీ!

తే. గీ. నిన్ను క్షమియింప నేటికి నీపలుకులు
చాలఁ గఠినంబు లయ్యును జల్లఁగుచుఁ
బరమసుఖ మిచ్చె వడగండ్లపగిది నొప్పి
మదనసంతప్తమైన నామదికి నబల.

వజ్ర—వలపుగలవారు ప్రియురాండ్రు దూఱ్ఱు నవ్వినఁ బువ్వుల నవ్వినట్లు సంతసింతురు.

ఊర్వ—బావగారూ! నిజముగా నామీఁద మీకు మనసున ప్రేమకలదా!

పుర—రమణీ! నన్ను నీవిట్లు చేయఁదగవలయునా? నీకన్న నాకుఁ బ్రేమాస్పదమగు పదార్థ మేది?

ఊర్వ—నేను నమ్మఁజాలను. మగవారి కెదుటనున్నదే పెండ్లికూతురు. పురుషులు కామాయత్తచిత్తులై కస్తూరితిచేతఁ దమయుక్కణఁ దీర్చుకొనుటకయి లేని ప్రేమముఁ జూపి యిచ్చకపుమాటలాడి బాసలుచేసి యంగనల వంచించి మరల మొగము జూపరు. నిజముగ నాపై ననురాగము మీకున్నయెడల నాకొఱకొక మారయిన నింతకాలమునుండి స్వర్గమునకేల రారయితిరి?

పుర—సుందరీ! నీవు భగవానియధీనమున నున్నదానవు. మిండరికమునకయి నావంటివాఁడు పరతునిపట్టణంబునకు వచ్చుట యనుచితముగదా!

తే. గీ. ఎంతకాలంబునుండియో యేను నిన్నుఁ
గాంచఁ దలచిన సమయంబు గలుగదయ్యె
విబుధలోకంబుపై దండవిడియు కతన
వాలుగంటి! నిన్గన నేఁడు వీలుగంటి.

వజ్ర—ఇప్పటికి మీరిద్దఱకు నొడంబడికలు జరిగినవి. ఇంక మేము ధన్యులమయితిమి.

ఊర్వ—బావగారూ! ఇది యొకవంకగాని నిజముగా మీకు నాపై ననుగ్రహమున్నయెడలఁ గాకిచే నర్తమానమంపిన నేను రెక్కలుగట్టుకొని మీ పాదములపై వ్రాలనా?

పుర—సుందరీ! నాకంతయూహము తోఁచినదికాదు. (నన్ను మన్నింపుము)

వజ్ర—ఆయూహము తోఁచినయెడల మీయిరువురనడుమఁ దిరుగలేక నేఁ జచ్చిపోదును. ఇంతకు నాపుణ్యము బాగున్నది.

ఊర్వ—ఓకవికశిఖామణీ! నీమనమున నిజముగ నాపై వలపు గలదో లేదోయని పరీక్షించుటకయి నే నిన్నియోవిధముల నిన్నుఁ దూలనాడితిని. ముజ్జగంబుల గెలిచి మహావైభవముతోఁ గన్నులపండువుగ రాజ్యమేలుచున్న మీవంటిరసికశేఖరుని విడిచి రాజ్యభ్రష్టుఁడై, నిలువ నీడలేక కొండల జరియించు మునివాపోపహాతుని మహేంద్రుని గొల్చి యుండుటకు నే నంత తెలివిమాలినదానవా? ఎవ్వరుం దగినవారు లేకపోవుటచే నున్నంతలో సరిపెట్టుకొనుట మంచిదని యింద్రునియందు నుండి గౌరవముగ గాలము గడపు చుంటిని. ఇంక నేను నీధనము. నీవే నాప్రాణమవు.

నర—ధన్యోస్మి! ధన్యోస్మి! నే నిప్పుడు నిజముగా నింద్రుఁడనైతిని.

చ. నిజమఁటె నీవుపల్కు నను నీబిగికౌఁగిటఁ జేర్చెదో కొ యం
గజపరితాపము ల్తొలఁగుకాలము వచ్చెను నేఁడు నాదు ది
గ్విజయము సార్థకం బగును కీర్తి వెలుంగును యింక నీముఖాం
బుజమున ముద్దులాడుటకుఁ బున్నెముఁ జేసితి నే? తలోదరీ!

వజ్ర—మీరే కాదు నేనను నాపితృదేవతలును పదునాల్గుతరములవఱకుఁ దరించితిమి.

నర—దేవీ! నందనోద్యానమునకుం బోయి విహరింతము రమ్ము.

ఊర్వ—దేవా! నా కొక్క ప్రతిన యున్నది. ఆప్రతిన చెల్లించి నన్నుం జేపట్టవలయును.

నర—నీప్రతినఁ జెల్లించుటకు నీసేవకుఁడు సిద్ధముగ నున్నవాఁడు. ఆనతిమ్ము.

ఊర్వ—మీరు పాకశాసనుని గెల్చి మహేంద్రపదవి నాక్రమించుకొంటిరి. కాని బ్రాహ్మణులు మహర్షులు నేయుయజ్ఞంబులలో హవిర్భాగములు గైకొన్నప్పుడు కాని దేవేంద్రత్వము సార్థకము గాదు. అప్పుడు నే నిన్ను వరింతు. ఇప్పుడు బదరికావనమున సత్త్రయాగము జరుగుచున్నయది. అక్కడకు మీరరిగి ఋషుల నొప్పించి హవిర్భాగముల భుజించి రండు.

నర—(నవ్వుచు) ఇదియా నీప్రతిన! హరిహరీ! ఇది చెల్లించు టెంతసేపు. ఇంతకన్న మఱియేదియు లేదుగదా! అట్లు చేసినపిదప మఱియొకవంకఁ జెప్పవుగద!

ఊర్వ—మఱియేవంకయుఁ జెప్పను. మాటఁ దప్పితినేని మిమ్మాన ఇంపుకొన్నట్లే. ఇంక నాకు సెలవిండు. నేను బోయి మీరాక నిరీక్షించుచుందును.

నర—దేవీ! అట్లే పొమ్ము. నేను నీదాసుఁడ ననుమాట మనమున నుంచు కొనుము.

ఊర—(తనలో) ఇప్పటికిఁ బులినోటికండవలె బైటఁబడితిని, ఈబుద్ధిహీనుఁ డీగండము గడచి బ్రతికినప్పటిమాటగద! వీనిదైవమున్నాఁడు.

(అని నిష్క్రమించును.)

వజ్ర—(తనలో) ఈగడుసుబానిసకూఁతు రేదో వంక చెప్పి యీమందభాగ్యుని కన్నులలో దుమ్ముకొట్టిపోయినది. ఇఁక దీనికి నీమె దక్కినప్పటినాటకదా!

నర—వజ్రకంఠా! మూర నికుంభాదిసైన్యాధిపతులయొద్దకుఁబోయి దానవ సైన్యంబులు బదరికాశ్రమమునకుఁ బోవలయుఁ గాన ప్రయాణసన్నాహము సేయుం డని చెప్పుము.

వజ్ర—చిత్తము, (అని కొంచెమునడచి) దేవా! ఎందుకో మురుఁ డిటకే వచ్చుచున్నాఁడు, వీనిమొగము సంతోషమును సూచించుచున్నది.

[అప్పుడు మురుఁడు ప్రవేశించుచున్నాఁడు,]

మురు—దేవా! విజయమగుఁగాక!

నర—మురుఁడా! మీస్వామిభక్తియు బాహుబలమును మాకువిజయకారణము లయ్యెను.

మురు—దేవా! నే నిప్పుడు కావించిన మహాసాహసమును మీకు విన్నవింప వచ్చితిని.

వజ్ర—ఈమహాసాహస మేదో వినఁదగినదే.

నర—నీసాహసమును వినిపించి మావీనులకు విందుసేయుము.

మురు—దేవా! చిత్తగింపుము.

ఆ. వె. అమరమాత యైనయదితిదేవిని జేరి
యామెకుండలముల నపహరించి
తెచ్చినాఁడ నిపుడు దేవరవారికి
నర్పణంబు సేయ నధికభక్తి.
ఇవిగో రత్నకుండలములు (అని యిచ్చుచున్నాఁడు,)

నర—నీసాహసము సంస్తవనీయ మయినది. నీ పేరు విన్న నిర్జరాంగనలకు గర్భనిర్భేదక మగుఁగాక! ఈ కుండలము లూర్వశికి సమర్పించెదను.

వజ్ర—ఆఱునెలలు సాము చేసి మూలనున్న ముసలిముండను గొట్టినట్లు ముదిమిచేఁ గదలలేక భయముతో సగము చచ్చి యొకమూల నొదిగియున్న వేల్పుటవ్వను గెలిచివచ్చితివా? నీవంటి ధైర్యవంతుఁడు దేవరాక్షసులలో నెవ్వఁడును లేఁడు.

మురు—ఓరివాచాటా! నీవు రాజుగారి విదూషకుఁడ వగుటచే నిప్పుడు బ్రతికిపోతివి.

నర—మురుఁడా! మనకు వజ్రకంఠునిమాట పాటింపనక్కరలేదు. యాగహవిర్భాగము గ్రహింపకున్న నాకింద్రత్వము సిద్ధింపదు కావున సేనాసమేతులరై మీ రిప్పుడు బదరికాశ్రమమునకుం బోయి యచ్చటి తాపసుల నడిగి నయమున భయమున వారి నొప్పించి హవ్యంబులఁ గొనవలయు, సేనలకుఁ బ్రయాణముఁ జాటఁబంపుము.

మురు—(సందేహముతో) మహర్షులు మనకు హవిర్భాగముల నిచ్చుటకు సమ్మతింతురో లేదో.

వజ్ర—నే నఖిలభువనపతినంటివాఁడ నని మీరనుకొన్నను సరేగాని సమ్మతింపనిమాట నిజము.

నర—(కోపముతో) ఏమేమీ ? చతుర్దశభువనైకవీరుఁడును తృణీకృతపురందరాదిదిక్పాలకుఁడును విజయలక్ష్మీకరుణాపాంగవిలోకనప్రవర్ధితమహావిభవుండును నగు నరకదానవేంద్రునిమాట వారు నిరాకరింతురా ?

ఉ. దక్కెనె యింక ప్రాణములు తాపసవర్యుల కెల్ల, మానము
లక్కెనె నేలవేల్పులకు దైవతకోటికి, యాగభాగముల్
గ్రక్కన నిచ్చినన్సరియె కాకర మొంది యొసంగ కుండినన్
ప్రక్కలు చేసెదన్ దలలు భస్మముఁ జేసెద నాశ్రమంబులన్. 35

మఱియు నచ్చటి మునులు మనపలుకుఁ ద్రోసిపుచ్చిన వారితో ని టనుము.

మహాస్రగ్ధర. సవనంబు లాపఁగ వింక న్జపములు తపముల్ స్నానముల్ సెల్ల వింకన్
భువనంబులు ల్నిల్వ వింక న్వాదలు టరిది గో భూసురవ్రాత మింకన్
దివిజుల్ మర్త్యుల్ భుజంగుల్ స్థిరమతులయి వర్ధిల్లఁగాఁ జాల రింకన్
రవియు న్చంద్రుండుఁ జుక్కల్గ్రహములు గన వక్రత్వమున్ గాంతురింకన్

వజ్ర—మాకింక చేతినిండ పనిగలిగెనది.

మురు—(చిత్తము.) అప్పటికిని మహర్షులు మీయాన తిరస్కరించిన మాయిచ్చ వచ్చిన తెఱంగున మేము సేయవచ్చునా ?

నర—ఆహా! త్రికరణశుద్ధిగా.

తే. గీ. చెలఁగి యిచ్చ వచ్చినరీతిఁ జేయవచ్చు
నచటి కెవఁడు వచ్చునో చూతు నడ్డగింపఁ
బవరమున మగంటిమిఁ జూపి పస యడంతు
నబ్జభవు డైన నాతని యబ్బ యైన 37

సైన్యంబులఁదోడ్కొని మీరందఱు బదరికాశ్రమమునకుఁ బొండు. నేను ప్రాగ్జ్యోతిషంబున కరిగి యచట నుండి కావలయునన్న బదరికావనంబునకు వచ్చువాఁడ. హయగ్రీవుం డింద్రలోకమును నాకుఁ బ్రతినిధియయి యేలుఁగాక! మన మింకఁ బోవుదము. (అందఱు నిష్క్రమించుచున్నారు.)



ప్రసన్న యాదవము.

తృతీయాంకము.

ప్రదేశము — ద్వారకానగరము.

[అంతట మాణిక్యుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మాణి—(తనలో) ఆహాహా! ఏమి యీనగర వైభవము! మహేంద్రుని యమరావతీపురమును, ధనపతి యలకాపురమును నగరమును గనుచున్న నాకన్నులకే యీనగర మింతసొంపుగనున్నదన, వారివారి చెప్పనేల? మహేంద్రుఁడు వాసుదేవునకు జ్యేష్ఠుఁడయినను వైభవమున నిశ్చయముగ కనిష్ఠుఁడే యని చెప్ప వచ్చును.

మ. ఇది వైకుంఠము గాక కేవలపురంబే యెంత సీనాగరా
త్రిదశలోక మనుష్యసౌఖ్యములె, హరిశ్రీ యెంత స్వేచ్ఛగా
నుదయం బందిన దెక్కి గాక నమరుఁడే యూహింప నీ పృష్ఠుఁడే
యదువంశంబు పవిత్రమయ్యెఁ గద యీయబ్జాక్షుఁ గాంచినన్.

మఱియు నీపౌరులు చేసికొన్న పుణ్యము మెట్టిదో గదా!

మ. అరవిందాసనుఁడు న్మహేశ్వరుఁడు దివ్యాబ్దంబు లశ్రాంతము
స్థిరభక్తి న్తప మాచరించియును వీక్షింపంగ లేరని నా
సరసీజాక్షునిఁ గన్నులారఁ గని తత్సాన్నిధ్యము న్నందిపౌ
లురు సేవింతురు మాటలాడుదురు బంధుత్వంబు గావింత్రహో!

ఇదిగో జగత్కల్యాణకరుఁ డగువాసుదేవుని ప్రాసాదరాజము. వారి యెందున్న వాఁడో యీవృద్ధకంచుకి నడిగి తెలిసికొనియెద. (ప్రవేశించుచు) ఓయీ వృద్ధకంచుకీ! ఖుఁడా! యదుకుంజరుని సందర్శించుట కిది సమయమా! [ఏమనుచున్నాఁడవు "స్వా

నామధేయ మెఱిఁగింతువేని నేఁబోయి స్వామికి దేవకీనందనున కెఱిఁగించి మొదల యయ్యోనేని నిన్ను లోనికిఁ దోడ్కొని పోయెద" నయ్యా? సరిసరి. ఇదిగో నన్నెఱిఁగించుకొనియెద వినుము. నేను హరిదర్శనలాలసుఁడనై వచ్చిన మహేంద్రదూతను; కుబేర సేవకుఁడను; మాణిభద్రుఁడను. స్వామికి నారాక నెఱిఁగించి వేగమ రమ్ము. (తనలో) ఔరా! త్రిభువనలగృహద్వారముల సేవకులయనుగ్రహము లేనిచో దుర్గమములు కదా! మహేంద్రదూత వగునా ప్రవేశమే యింతకష్టసాధ్య మయినప్పుడు సామాన్యుల యవస్థఁ జెప్పవలయునా?

ఆ. వె. పండ్లజెట్లమొదట పండ్లకంపలు వోలె
గొప్పవారియిండ్ల గుమ్మముకడ
మలుపబంట్లు నిలిచి మొఱపెట్టుకొనువారి
దరికిఁ జేరనీక దఱుముచుండ్రు.

అదిగో వృద్ధకంచుకి యిటకే వచ్చుచున్నాఁడు. వాఁడు నేఁడు నారాక విని నాప్రవేశంబు నడపుమనియెఁ గావలయు.

[అప్పుడు దేవలుఁ డనువృద్ధకంచుకి ప్రవేశించుచున్నాఁడు.]

దేవ— (తనలో) చిన్ననాఁటనుండినలక్షణములు పెక్కు వార్ధకమున నాయందుఁ గానఁబడుచున్నవి. ఎట్లనిన—

తే. గీ. పాటవము తగ్గ బడుగు నై; బండ్లు లేవు
నోట, చొంగలు గాఱును, నుడి తడఁబడు
వడికి నిల్కడ లే దెచ్చు మంటయొనకు
ముదిమి రెండవబాల్య మన్నది నిజము.

ఇట్లు వయోభారముచేత నేను గుఱింగుటం జేసి నందనందనుఁడు నాయందుఁ బరమ దయాళువై యవ్యవస్థితము లగు నాపలుకులకు నానందంబు నందుచు శ్రమకరములుగాని పనుల నియోగించుచుఁ బ్రియవ్యాజమాటలవలె నన్నాదరించుచున్నవాఁడు.

మాణి— అయ్యా! వాసుదేవునకు నాయాగమనం బెఱిఁగించితివా?

దేవ— (ఆమాట వినకయే తనలో) కాని యీవాసుదేవుని చేష్టలలోఁ గొన్ని నాకు బోధింగ గిట్టవు. లోకమునందలి సమస్తవ్యాపారములయందుఁ దాను బ్రవేశించి యందఱిభారముఁ దనపై వేసికొని నిద్రాహారములులేక నిరంతరముఁ గష్టపడుచుండును. ఇది నాకిసమ్మతము. ఇదిగాక దేవతలమని, దయ్యములమని, భోగులమని, జోగులమని కష్టమూర్తులు తెలియఁగని మోటవాండ్రు కొందఱు తమసామ్మంతయుం నిష్ఫలముగాఁ బెట్టినట్లు వచ్చు యద్ధరాత్రిమనక యపవేళయనక బంధువులతోఁ

కూర్చున్ననుసరే పండుకొన్ననుసరే యాప్తబంధువులకై వచ్చి పిలుచుకొని పోవుచుండుదు. దానికేమి; వాండ్రెట్టిమొండివాండ్రో వాని కెంతసిగ్గులేదో భార్యలతో నాట్యమాడించుచున్నవాఁడని చెప్పినను వదలి పెట్టరు. ఆ కక్కుఱితి ముండకొడుకులు వచ్చినట్లుగానే యిత్తఁడును వారిని బిలుచుకొనిరా పిలుచుకొనిరాయని నన్నుఁ దఱుముచుండును. కానికాలగుణాలు వచ్చియున్నవి. కనుక వా రెంత బలవంతులయినను నేవేళను నెటువచ్చునో యన్నకప్పుడు చెప్పినట్లు రాదుగదా యని, యేజోలికిం బోవలదని చిలుకకుఁ జెప్పినట్లు పదుమాఱులు చెప్పితిని. అయినను నామాట వినువా రెవ్వరు? వారు పిలుచుటయు నీయన పోవుటకు సరిపోయినది. ఇదిగో నిప్పుడే కనీలాగున వీఁ డెవఁడో వచ్చి కూర్చున్నవాఁడు. వీనిం బిలుచుకొని రమ్మని యాయన సెలవయినది.

మాణి—(బిగ్గరగా) అయ్యా! నీపే రెవ్వరో నే నెఱుంగ, నామాట కుత్తర మొసఁగవేమి? భగవంతుఁడు నాయెడ బ్రసన్నుఁ డయ్యెనా?

దేవ—(కోపముతో) నా పేరు దేవలుఁడు. నాకుఁ జెవులు లేవు. నీవంత గొంతుఁ జించుకొన నక్కఱలేదు

మాణి—అయ్యా! కోపించెదవేల? నీయెడ నేనపరాధినైన క్షమింపుఁడు.

దేవ—అపరాధ మేమియులేదు. అధిక ప్రసంగ మేల? వాసుదేవుఁడు సత్యభామాసమేతుఁడయి నీరాక కెదురుచూచుచున్నాఁడు. నా వెంట రమ్ము.

మాణి—అహాహా! ఇది మంచిసమయమే; పోదము.

తే. గీ. సఖులఁ గలసియున్నప్పుడే సత్పురుషులు
మదిఁ బ్రసన్నులై వరదు లయ్యెదరు నాకు
మెఱపుతోఁ గూడుకొనియున్న మేఘమాల
కురియకుండునె చల్లఁగఁ గుంభవృష్టి.

దేవ—మీకు సమయము కానిదెప్పుడు? పోవుదము పద,

(అని యిద్దఱు నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రవేశకము.

[అంతట శ్రీకృష్ణుండు సత్యభామయుఁ బీఠములపైఁ గూర్చున్నవారై ప్రవేశించుచున్నారు.]

కృష్ణు—దేవీ! మహేంద్రుఁడు మాణిభద్రుని నాకడ కనుపుటకుఁ గారణమేమై యుండును?

తే. గీ. అమరలోకంబుమీఁద నేయసురుఁడైన
నేఁడు దండెత్తి యేమి దుర్నీతి విడిచి
పరుఁ డెవండైన జేసెఁ బ్రయత్నముఁ బనియుఁ
దపము సేయుచు నుండునో తగవుమాలి.

సత్య—దేవా! ఉపరక్షణముఁ జేయుటకుఁ గంకణము గట్టుకొని మీరుండ నేదైనను మహేంద్రునకు భయము లేదు. అదిగో! దేవలుఁడు మాణిభద్రుని వెంటఁ బెట్టుకొని వచ్చుచున్నాఁడు. కాబట్టి యిప్పుడే తెలిసికొనఁగలము.

[అప్పుడు దేవలుఁడు మాణిభద్రుఁడు ప్రవేశించుచున్నారు.]

దేవ—అయ్యా! మాణిభద్రా! అదిగో భగవంతుఁడు. ఇంక నీ గోడవలు చెప్ప మొదలుపెట్టుము.

మాణి—మంచిది. ప్రత్యక్షో ఇంద్రనీలశోణితోదయము వెదచల్లు నీతని మూర్తి యింద్రసౌందర్యమును వెల్లడించుచున్నది కదా!

మ. పగచే దైత్యులు, గాఢమౌ వలపుచే బాధోజ్జపద్మేక్షణల్
వగచే నంగనలు, జ్ఞానవైభవముచే బ్రహ్మర్షులే తేజసుల్
దగ సేవించి ముముక్షులయ్యెదరు గా బంధంబు ల్వీడంబాయ నా
భగవంతుం డగు దేవకీసుతుని నా భాగ్యంబునం గాంచితిన్.

దేవ—దేవా! ఇతఁడే దేవదూత. నేనిఁక బోయి ద్వారముకడ నుండెద.
(అని పోవును.)

మాణి—త్రివిక్రమునకు అభివాదము సేయుచున్నాఁడను.

కృష్ణ—మహేంద్రదూతకు స్వాగతము.

సత్య—దివ్యపురుషదర్శనముచేఁ గృతార్థుల మైతిమి.

కృష్ణ—మాణిభద్రా! నిర్జరలోకము భద్రమా?

మాణి—ఉపేంద్రా!

తే. గీ. తెలిసి యడిగెద వనఁజాలఁ దెలిసియున్న
మగల నానోట వినఁగోర వెఱఁగనట్లు
తెలియ కడిగెద వనఁజాలఁ దెలియకున్న
సర్వ మెఱిఁగిన నీ కిట్టి స్వల్పవార్త.

కృష్ణ—(ఆశ్చర్యముతో) ఏమిది యిట్లనుచున్నాఁడవు. సపరివారముగ బిడౌజునకు కుశలమా?

సత్య—నిర్జరాంగనలతోఁ గలసి యింద్రాణి కుశలముగ నున్నదా?

మాణి—విన్నవించుచున్నాఁడను.

చ. కుశలము జెప్పెదన్ వినుము గోపకుమారక! కాననంబులన్
గుశలము పాకశాసనునకున్, గనకాచలగహ్వరంబులం
గుశలము వానినందనులకున్ శచికిం, జెఱసాలమూలలన్
గుశలము తచ్చమూపతులకుం బెరవారలమాట లేటికిన్.

కృష్ణ—ఏమీ! దుష్టదానవుఁ డెవ్వఁడైన వేల్పువీటిపై దండువిడిసి యమరరాజకుటుంబమును నగరమునుండి వెడలనడఁచెనా?

సత్య—అట్లే జరిగెనని తోఁచుచున్నది.

మాణి—దేవా! అవధరింపుము. ప్రాగ్జ్యోతిషపురాధీశ్వరుఁ డగు నరకాసురుఁడు నిష్ఠాగరిష్ఠుఁ డయి చిరకాలము తపముఁ జేసి పరమేష్ఠిం బ్రసన్నుం జేసికొని తదనుగ్రహంబున వరంబు లనేకంబులం బడసి జగత్కంటకుఁ డయి యథేచ్ఛంబుగ విహరించుచుఁ బ్రజలకుఁ గీడు సంపాదించుచున్నవాఁడు.

కృష్ణ—ఆదానవుని దౌష్ట్యమును గూర్చి యిదివఱకే కొంత వినియున్నాఁడను!

సత్య—అనేకరాజకన్యలం బలిమిం బట్టితెచ్చి చెఱఁబెట్టిన నీచదానవుఁ డతఁడే కదా?

మాణి—అమ్మా! ఆయధముఁడే. ఆకథఁ గొనసుట్టు వినుఁడు. ఆదనుజకంఠీరవుఁడు మిడుతలదండుంబోలె మితిమీఱిన దనుజబలంబుం గూర్చుకొని యీనడుమ నమరావతి ముట్టడించి వేల్పుదళంబుల నోడించి పాఱఁదోలె. అప్పుడు వేల్పుదొరల యవస్థ నేమని వర్ణింతు? వాయుదేవుండు కన్నుల కగపడక యేమూలనో యొదిగియుండె. వరుణదేవుఁ డాపత్సముద్రనిమగ్నుఁడై యున్నవాఁడు. వైశ్వానరుఁడు దుఃఖానలసంతప్తమనస్కుఁ డయ్యె. ఈశానుండు సర్వస్వము గోలుపోయి నిర్భాగ్యుఁ డయి యిల్లు వల్లకాడుగఁ జరించుచున్నాఁడు.

కృష్ణ—సరే! ఇంక బృందారకేంద్రుఁడు రాజ్యభ్రష్టుఁడై విదేశంబులనున్నవాఁడని నీవు చెప్పనక్కఱలేకయే తెలిసికొనవచ్చును.

సత్య—అయ్యో! మహేంద్రుఁడుఁ బౌలోమియు నిప్పు డెందున్నవారు?

మాణి—(దుఃఖముతో) దేవా! దేవీ! మహేంద్రుని యవస్థఁ జిత్తగింతురుగాక.

సీ. అడుగువారలకోర్కు లప్పుడ సమకూర్చు వసర మెవ్వనియింటిపాఁడిమొదవు
అరకాల ముజ్జగం బాక్రమించిన యట్టిధవళాశ్వ మెవ్వానితమ్మగుఱ్ఱ
కల్పభూరుహపంచకము పెంచునందనం బెవ్వాఁడు విహరించు పువ్వుఁదోఁట
యఖిలయాగఫలంబు లవలీల నొసఁగూర్చు వసతు లెవ్వనివీటి పణ్యసతులు
మొనసి జేజేలు ముప్పదిమూఁడుకోట్లు
మకుటమాణిక్యరుచుల నెవ్వనిపాద

పద్మమాల నివాళించుతు రా బలహారుండు
సేయుచు దర్శియించు గంబురంగ నీడరేక.

మఱియు నోయమ్మ పెంద్రాగి!

చ. జల సిరితోడి కోడలు, జయంతకుమారుని కన్నతల్లి వే
ల్పులదొర రాణివాసము, పులోముని గారవపట్టి, వేల్పుక
న్నెలు భజియింప కల్పధరణీరుహసంతతి నీడలందు
మెలఁగెడు చాన, మోహదినె, నేఁడు జరించు నరణ్యభూములన్.

కృ— కటకటా! ఎంతకష్ట మెంతకష్టము. విధిపరిపాక మనిలంఘనీయము గదా! అనంతర మా రాక్షసహతకు డేమి చేసిరి?

మాణి— తే. గీ. అడిగియొసర్చిరి దానవు లిదియొసర్చి
రనుచు వర్ణింప నేటికో యంబుజాక్షి!
చెప్పఁదగు కార్య మొకటి చేసినది లేదు;
సింద్యమగు కర్మమొకటి మానినది లేదు.

సత్య— పురుషుల యశస్సులే యట్లుండ స్త్రీలగతు లెట్టుండిన వని చెప్పరాదు?

మాణి— అమ్మా! సాత్రాజితీ! నాపలుకులు వినుదువేని వెల్పటువిదలయునికి నీ వెఱుఁగఁగలవు.

తే. గీ. అసురకాంతల సౌభాగ్య మపహరించు
కమలనాభునిఁ గడుపారఁ గన్నతల్లి
యదితిదేవి కైనను దప్పకయ్యె పాట్లు
చెప్ప నేటికిఁ దక్కిన స్త్రీలపాటు!

కృ— భువనైకపూజ్య యగు మరమాత కేమి చేసిరి?

సత్య— దానవక్రౌర్యము వేల్పుతవ్వలకైన విడుపలేదా?

మాణి— నరకుని వాహినీపతులలో నొకఁడు దగుమురుఁడు నిర్జరమాతకుండలముల హరించి తనరేలికకర్పించెను.

కృ— (కోపముతో) దురాత్మా! నరకహతకా! పరాక్రమలవదుర్విదగ్ధ! అతిక్రాంతసమస్తరణధర్ముఁడ వగు నీనాశనము సమీపించినది సుమా! ఓమాణిభద్రా!

తే. గీ. మితియెఱుంగక యీరీతి మిట్టిపడెడు.
చెనటిదానవుఁ డెంతకమీఁదఁ జెడకపోఁడు
పాడ పెసంగుతరంగంబు లడఁగకున్నె!
పోటుగన్న సముద్రంబు పాటుఁ గనదె?

మాణి—దేవా! ఇది మాకు వరప్రసాదమే. అనంతర మాదనుజహతకులు నందనోద్యానము నాశనము గావించి, [illegible] కలితంబు చేసి, అమరావతి నమగ్ర శూన్యంబొనరించి చేఁజిక్కిన యప్సరలతో నిచ్చవచ్చినచొప్పునఁ దప్పనల నెఱపి చేయవలసిన వన్నియుఁ జేసిరి, వేయేల?

తే. గీ. గడ్డిపోచ వనుఁ జేసి కడ నసురులు
దిక్పతులవట్టివారినిఁ దిట్టఁ జొచ్చె
దండు విడిసారె తొల్లింటి దైత్యనాథు
లింతపాప మేనాఁటనే నెఱుఁగఁగాక!

మఱియు,

ఉ. ఆతనిదండనాథుఁ డట యాతనికెన్నను జండశాసనుం
డేతతిరైన దోఁడె నయ మించుక; నిల్వఁగనీయఁ డొండొరున్
బ్రాఁతిగఁ జూడనీయఁ డొకపట్టునఁ బట్టం జననీయఁ డయ్యొ యా
చేఁతలు చూచితీరవలెఁ జెప్పఁగ శక్యము గాదు మాధవా!

సత్య—యజమానుఁ డెంత నీచుఁడో యనుజీవులు నంత నీచులే యగుదురు.

కృ—దనుజసేనాపతి యగు నాశూరమ్మన్యుఁ డెవఁడు?

మాణి—[illegible] హయగ్రీవుఁడు.

సత్య—ప్రాణేశ్వరా! ఈతఁడు మీ నామమును ధరించియున్నవాఁడే.

మాణి—ఖద్యోతశబ్దము మిణుఁగురుపురుగునందు హరిశబ్దము కప్పయందును శివాశబ్దము నక్కయందును వర్తించునట్లు హయగ్రీవశబ్ద మాదుష్టునియందు వర్తించుచున్నది.

కృ—మాణిభద్రా! కాల మాసన్నమయినవారియందుఁ గనఁబడులక్షణము లన్నియు నరకాసురునియందుఁ బొడకట్టుచున్నవి.

మాణి—దేవా! మహేంద్రుఁ డిప్పుడు నరకునివంటి యధమునిచేత నిట్లయితి నని లజ్జావనతవదనుఁ డయి యున్నవాఁడు.

కృ—ఇందు సిగ్గుపడవలసిన దేమున్నది?

తే. గీ. కాలగతిఁ దప్పి వచ్చిన ఘనుఁ డయినను
నిగ్రహింపఁ బడుఁ జాలనీచుచేత
జగము లన్నియు వెలిఁగించు చండకరుఁడు
చిన్నమబ్బులచేత సంఛన్నుఁ డగును.

మాణి—అంతటి మహాతేజశ్శాలి కింత పరాజయము కలుగఁ దగినది కాదు.

కృ — ఓయీ! తేజశ్శాలులకేగదా జయాపజయములు కలుగుట. చూడుము.

తే. గీ. న్యూనతయుఁ గౌరవంబు సహోన్నతులకె
గాక నీచుల కెబ్భంగిఁ గలుగవచ్చు?
నలఘుతేజులౌ సూర్యచంద్రులకె గాక
గ్రహణ ముండునె మింటిచుక్కలకు నెల్ల?

మాణి — దేవా! మీ సమాశ్వాసంబున నాహృదయతాపము దీఱినది. మహేంద్రుఁడు మీతో విన్నవింపు మన్న సందేశము వినుఁడు.

కృ — సావధానుఁడ నయి యున్నాఁడను.

సత్య — ఆపత్సమయమునఁ బంపిన యీసందేశము జాలిగ నుండకపోదు.

మాణి — దేవా! నా చెప్పఁబోవునవి మహేంద్రవాక్యములు.

సీ. కాళీయఫణిఫణాగ్రములఁ దాండవమాడు నడుగుఁదమ్ములకు జోహారు ననుము
అదితికశ్యపులకు నవతరించిననాఁడు మాకొసర్చిన మేలు మఱవమనుము
అమరసంతతి యిట్టులఁ జాట్లుపడుచుండ నూరకె వడిఁ జూచు టొప్పదనుము
ఈ తెఱంగునఁ జేయ లాఁతివారమె మేము చాలకాలమునాఁటి సఖులమనుము
ఆలుబిడ్డలదెసఁ జూచి యమరవిభుఁడు
చేయిఁగన్నులబాష్పము ల్వీడిచె ననుము
అసురఁగడతేర్చుపని నీన కలఁతి యనుము
దైవహిత మాట నీయది దప్ప దనుము.

సత్య — ఈసందేశము విన్నపిదప ఱాతిగుండెలయిన కరఁగి జాలినొందును.

కృ — అన్నన్నా! ఎంతమాట, నిరుపమానమహిమాఢ్యుఁడును నిర్జరలోకసార్వభౌముఁడును శూరశిఖామణియు నగుశతక్రతుఁ డిట్లు దీనోక్తులం బలుకవలసెనే? తన సేవకునకు నాకింత వినయపూర్వకముగ మనవి నంపవలయునే? మాణిభద్రా! నీ వరిగి మహేంద్రునితో నిట్లని విన్నవింపుము.

సీ. ఋజుమార్గవర్తులౌట బృందారకుల కెందు దేవకీసుతుడు విధేయుఁ డనుము
పదునాల్గుజగముల పాఱుపత్తెముఁ బూను నింద్రు నానతి మాలి నిడుదు ననుము
తనయనుగ్రహమున్న దనుజవీరుల నాజి నిగ్రహించుట యొక్క నిముసమనుము
నిర్నిమిత్తంబుగ నిరపరాధుల నేచు పాపకర్ముఁడు లింక బ్రతుక రనుము
దివిజవైరి నిశ్చయముగ డెగియె ననుము
ధర్మమే జయించెడు మాట తథ్య మనుము
మదిని వగదక్క మనుము నామాట వినుము
వేల్పువీటికి నీవు వేవేగ జనుము.

మాణి— దేవా! ధన్యోస్మి! ధన్యోస్మి! నేత్రాయుధములు కడముట్టినవి. ఇంక నే నరిగెద (అని నిష్క్రమించును.)

సత్య— ప్రాణేశ్వరా! మీ రాపద్బాంధవులన్న మాట నేఁడు స్పష్టమైనది. గజేంద్రరక్షణము పరోక్షమూనం జరిగినది. మహేంద్రరక్షణము నేఁడు ప్రత్యక్షముగ జరుగుచున్నది. మానవులపాలింటికి దేవతల పాలింటికి మీమూర్తి భూలోకమందారము గదా!

(తెరలో)

దేవకీనందనా! రక్షింపుము. రక్షింపుము.

కృష్ణ— ఏమది? ఆర్తనాదము వినఁబడుచున్నది. ఓరీ! ఎవఁడురా యచ్చట?

దేవలుఁడు—(ప్రవేశించి) ఇదిగో వచ్చినాఁడ నాజ్ఞాపింపుము.

కృష్ణ— దేవలా! ఎవరో రక్షింపుమని యఱచుచున్నారు కనుఁగొనిరమ్ము.

సత్య— దేవలా! అతిత్వరితముగ రమ్ము. నామనసు తత్తరపడుచున్నది.

దేవ— చిత్తము దేవా! (అని నిష్క్రమించి మరలఁ బ్రవేశించి తనలో) అబ్బ బ్బా! నడపీనుఁగులవంటి యీముసిముచ్చులకు సిగ్గు లేదుగదా! జనపనారపీచుల వంటి గడ్డములు, సీతతుప్పలవంటి తలలు, బిరుసుమేనులుగల యీపాడుమునులు పనిపాటులు లేక దుంపలు కాయలు కూరలు తిని తెటిపిదూడలవలెఁ దెగబలిసి యెవరి తోనో గయ్యాళమునఁ గాలుద్రవ్వి వైరముఁ దెచ్చుకొని యుండిరి. లోకువగ మాయమర్మము తెలియఁగని కిట్టిగొల్లఁ డిక్కడ నున్నాఁడుగదా యని వచ్చి యిచ్చ కాలు ముచ్చికలు చెప్పి కల్లబొల్లి యేడ్పు లేడ్చి మనసు విఱిచి యీయయ్యను దీసి కొనిపోవుదురు. పోవద్దని నేనెంత మొత్తుకొన్న నామాట వినఁడు. పోనీ. నాకేమి? (అని ప్రకాశముగా) మహాప్రభూ! ఎవరున్నారు! మనచుట్టాలు బదరికాశ్రమ తాపసులు. మీదర్శనము కావలయునట.

కృష్ణ— అట్లయిన సత్వరము వారిం బ్రవేశపెట్టుము.

దేవ— చిత్తము (అని పోవుచున్నాఁడు.)

సత్య— మహర్షు లూరకరారు. మహాత్ముల కేదో యుండవలయును.

కృష్ణ— లోకసంబంధములేని యీ తపోధను లిటకు రాఁ గారణమేమి చెప్పుమా వీరి కేదుర్జనులవలననైన భయము కలిగియుండదుగద!

మ. మనుచుం గానలఁ జెట్లనీడలను, జర్మంబుల్ మెయిం దాల్చుచుం,
గొనుచుం దుంపలు కాయఁగూరలు, నదీనీరంబులం ద్రావుచున్,

మనము నెప్పుడు నీశ్వరుం దలంచుచు, స్నానంబుతో శాంతతన్
దినము ల్పుచ్చెదు నీయలౌకికుల, నేనీచుండు బాధించెనో ?

సత్య.—ఈమహాత్ములును రాక్షసబాధితులే యని నేం దలంచెద.

[అప్పుడు పులహబృహదశ్వు లనుమహర్షులతో దేవలుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

దేవ.—మునులారా! అదిగో వాఁడు కేశవుఁడు. పనులన్ని మానుకొని మీనిమిత్త మెదురు చూచుచున్నాఁడు. దర్శనము చేసికొనుఁడు.

పుల.—(కృష్ణునిఁజూచి) బృహదశ్వా! ప్రాఁప్పుట్టి యాదవుఁ దలపించు నీమూర్తిం గనుఁగొంటివా?

బృహ.—పులహా! మాఁగిన రేగుఁబండ్లు తినమఱగి బదరికావనమును బాసిపోవ లేక తొల్లి మనలం గలసి మెలసి చరించిన నాఁటి నారాయణుని దివ్యమూర్తియే యిది.

పుల.—ఔ నౌను.

సీ. పడఁతిఁ బాయఁగ లేక పాలసంద్రమునందు నిల్లటికముఁ గొన్న యల్లుఁ డితఁడు
బృహ.— మొసలికోఱలఁ జిక్కి పసదూలి వలవించు సింధురేంద్రుని ప్రాణబంధు వితఁడు
పుల.— ఏడువారులనీరు లేకంబ యగునాఁడు మఱ్ఱియాకున నున్న బిడ్డఁ డితఁడు
బృహ.—భువనకంటకు లైనపాలసుదిండులఁ బట్టి మట్టుపెట్టిన జగజెట్టి యితఁడు
పుల.— మీన మీతఁడు తాఁబేటిమేటి యితఁడు
పోత్రి యీతఁడు నరసింహమూర్తి యితఁడు
బృహ.— పుట్టుబుద్ధులు గలపొట్టిపాఁపఁడ యితఁడు
చూడఁజూడ దీనులపాలి చుట్ట మితఁడె.

దేవ.—(కృష్ణునితో) దేవా! వీరు పులహబృహదశ్వు లనుమహాఋషులు. నే నింక ద్వారముకడ నుండెద. (అనిపోవును.)

ఋషులు.—విజయతాం విజయతాం దానవకురంగకంఠీరవ!

కృ.—మహర్షుల కభివాదము సేయుచున్నాఁడను.

ఋషు.—జనగోద్గంపతో ర్భ్యుదయోస్తు,

కృ.—మీ రాపీఠములమీఁద నాసీనులుగండు. (ఋషులు కూర్చుండురు.)

సత్య.—(మెల్లగా) ప్రాణేశ్వరా! మహర్షులు ఖిన్నులై కనఁబడుచున్నారు సేమ మడుగఁదగును.

కృ.—దేవీ! నాకు నట్లే కనఁబడుచున్నారు. (ఋషులతో) మహాత్ములారా! ఫలాపేక్ష పరిత్యజించి పరమేశ్వర ప్రీత్యర్థము జగదభ్యుదయము నిమిత్తము మీరు గావించుతపసులు నిర్విఘ్నములుగ సాగుచున్నవా?

పుల— ఈవఱకు పొగుచున్నవి.

ఉ. ఎన్నఁటిమాటలో యడిగె దీనిటు, మాబదరీవనంబులో
విన్నదుమం బ్రవర్తిలిన వెల్ల వెలుంగవు గాక, ధర్మముల్
జన్మములుం దపస్సులునుజన్నవి మొన్నటితోనె, యింతగా
నున్నది నీజగద్భగణ మోనలినేక్షణ! యిన్ని నాళ్ళకున్.

బృహ— ఇంక జగదభ్యుదయమునకు లోప ముండదు. వినుడిదె;

తే. గీ. ఇందుఁడైనవాఁ డిప్పుడు దైత్యగ్రణి గాఁగ,
వాని వాహినీపతులు దిక్పతులు గా
ప్రబలదుష్టకర్మములు సత్కర్మములు గాఁ
విశితభోజనుల్ మునులుగా వ్యక్తిలిరి.

కృ— అయ్యా! మీరును నరకబాధితులైతి రా యేమి?

పుల— దేవా! నేను లెస్సఁ గ్రహించితిని. మేము బ్రతికియుండియు భూలోకమున నరకబాధ ననుభవించుచున్నాము.

బృహ— ఇది పుణ్యాత్ములే యనుభవించు యపూర్వనరకబాధనుమా!

సత్య— ప్రాణేశ్వరా! ఏలోకికనిగాని ఘనవైదికుల పైనయిన నాదుర్జనులకు జాలి గలుగదయ్యెఁ గాఁబోలు!

కృ— కళ్యాణీ! క్రూరుల కనితానుచితములు తెలుఁగవు కదా

తే. గీ. కాననంబున రేఁగిన కారుచిచ్చు
వేములను గాల్చి మామిళ్ళ విడిచి చనునె?
మృగయూథముఁ బెద్దపులి యొంటి మొకమునఁ తె
దుష్టులకు సాధువులు నసాధువులు నొకటె.

ఓమహాత్ములారా! నరకుఁడు మీపై నేల రావలసివచ్చె?

పుల— దేవా! తత్కారణమును మే మానుపూర్విగ తెలుఁగముగాని కర్ణాకర్ణిని వినియున్నారము. మాదురదృష్టము మూర్తిఁగైకొన్నదో యన్నట్లు త్రిదివమున నూర్వశి యను వారభోగిని కలఁదట!

కృ— అవును. పూర్వ మప్సరలపైఁ గోపముచే నారాయణఋషి యామెను సృజించెను.

సత్య— ఏమి! ఋషియే సృజించెనా? పద్మగర్భుఁడు కాఁడా?

పుల— అమ్మా! ఇట్టి యవివేక కార్యములు మహర్షులు గాక యెవరు చేయుదురు?

బృహ— ఒక్క మహర్షులే కాదు. బ్రహ్మయు నట్టివాఁడే

తే. గీ. ఊరకయె పెక్కుకల్పంబు లుండియుండి
వెత్తిబ్రహ్మ దానవదైత్యవిభు సృజించు
వానిఁ దెగటార్ప భుజముల్ పల్లటిల్లు
మొదటినుండియు నిదె మచ్చు మొదటివేల్పు.

పుల—దేవా! అవధరింపుము. ఆదురాత్ముఁడు స్వర్గము జయించి, యింద్రుం బాఱఁదోలి, యూర్వశిని దన కంపుమని ప్రార్థించెనఁట! ఇదియు మునుల యాగముల హవిర్భాగములు గ్రహించి యింద్రస్వర్గగిఁ జేకొన్న పిదప వానిని భరింతునని పలికెనఁట! అది విని దుష్టదానవులు మా యాశ్రమములకు వచ్చి దానవేంద్రునకు హవిర్భాగములు తే తెమ్మని నిరోధించి యడిగిరి.

బృహ—సాంగ్రామిక శాస్త్రవేత్తలై యాయుధపాణు లయినవీరులే వాని యెదుట నిలువలేకపోవ నాయుధములులేక దండకమండలు కృష్ణాజినదర్భాసనాదు లగునిరర్థకసాధనములు గల మావంటి పరమవైదికు లేమి చేయుదురు?

కృ—అప్పు డేమైనది? మీరు హవిర్భాగముల నిచ్చుటకు సమ్మతించిరా!

పుల—పాపము శమించుఁగాక! పాపము శమించుఁగాక! మాధవా! మే మెంత పరమఘాందసులమయినను మహాపాతకు లగుదానవాధములకు హవిర్భాగము లిత్తుమా? అది స్వప్నవార్త. వానితో నప్పు డేనిట్లంటి.

క. నెత్తురు ద్రావిన దాత్రిపుఁడు
కుత్తుక గోసినను బట్టి కోయుఁడు మీ కే
మిత్తుమె కో హవిర్భాగము
తొత్తుకొడుకులార! వేల్పుకొర కిడ కుండన్.

సత్య—మునులధైర్యము మెచ్చఁదగినది.

కృ—అప్పుడు వారలు మిమ్మేమి చేసిరో మే మూహింపనోపవచ్చును.

బృహ—మాదీనచరిత్రము మామాటలతోనే వినుఁడు.

సీ. మొగము నెత్తురు గ్రమ్మ సెగ గుండెఁ దిగ గుకజి బిరుసుగడ్డము లూడఁబెఱికినారు
వ్రేలుపెన్నెఱిజడల్ కేలుదోయిని బూని కుమ్మరి యుయ్యాల లూఁగినారు
ఆజ్యమంతయుఁ ద్రావి యగ్నిహోత్రములార్పి హోమకుండంబుల నుమిసినారు
పాటిపోవఁగ నీళ్ల నోరు బ్రద్దలు చేసి సుక్కుమాంసము నోటఁగుక్కినారు
చెట్టులకు రెక్కలు విఱిచికట్టినారు
చింతబరికెలతో వెన్నుఁ జెండినారు.
నారగోచులు దిగలాగి నవ్వినారు
కూళలగుచు రక్కసిముండకొడుకు లకట!

కృ—కటకటా ! అప్పుడు దేవబ్రాహ్మణులకు మహత్తరమైన చిత్తక్షోభము గలిగియుండును.

సత్య—ఆహాహా ! ఋషు లెంతదయామయులో చూడుఁడు. అప్పటికయినను దుష్టదానవులను శపింపకైరి.

పుల—అమ్మా ! శపింపకపోవుటకు హృదయ కారణముగా గాదు.

క. శాపం బిచ్చుట కైనను
శాపోదితఫలము గ్రహింపఁ జల్లఁగనైనన్
గోపించుట కైనను మా
కోపిక లేదయ్యె శ్రేష్ఠ ముడిగినకతనన్

కృ—అనంతర మేమి జరిగినది ?

బృహ—అప్పు డప్పాలసుదిండులు లోఁడను ద్భుఁడుచ్చునం బెచ్చు పెరిఁగి యాశ్రమమహీరుహంబుల నిర్మూలించియుఁ బెంపుడుమృగములఁ జంపియు ఋషిశిష్యులఁ జెఱబెట్టియు కమండలంబులఁ దుత్తునియలు గావించియు నాషాఢదండంబులు విఱిచియు మొలత్రాడుల జన్నిదంబులఁ ద్రెంచియుఁ బర్ణశాలల భస్మీపటలంబు గావించియు వర్ణింపరాని క్రౌర్యంబుల నాఱపిరి.

పుల—తే. గీ. నా కమండలు వట్లు భిన్నంబు లగునె
యాదురాత్ములతల లెన్నఁడైన కృష్ణ !

బృహ— యాశ్రమమహీరుహము లట్టులా హతములు
దుంప తెగి కూలెన్నఁడైన పోదురె ? ముకుంద !

కృ—ప్రాణమువులవంటి మీపలుకు లసత్యములు గావు. వారట్లే నశింతురు.

సత్య—వినుపడిన యలజడి వీరిమాటలం దెలియవచ్చు.

పుల—ఓయమరపతిసహాతి ! వాని నాశనము నీవే చేయవలెను. ఏలయన,

తే. గీ. శూలివలనఁ గాదిది తమ్మిచూలివలనఁ
గాదు మఱి యెవ్వరివలనఁ గాదు మున్ను
వరకు మార్గంబు ధరఁ ద్రెళ్ళ నటంకఁబడును
బరగ నీచేత నీమదగ్గనముచేత.

బృహ—దేవా! ఈవిషయమున నిన్నుం బురికొల్పుటకు మేము కలుశంకించుచున్నాము. ఏమన,

క. నీకొడుకఁట యాదనుజుఁడు
నీకొడుకే యిట్లు సేయ నిలుచునె జగతిన్

పుల — ఈ కెంపు మాకొసంగుము.

యాశీర్వపకీర్తు లింకె నతనివె కావా ?

కృ — లోకాపకారులు సురులయినను వధ్యులే.

సత్య — భగవంతుండు దక్కఁ దదన్యు లట్లు సలుపలేరు.

పుల — ఓయదుకులపుంగవా ! ఇంత చేయిమాట లేల ?

తే. గీ. వైదికము లైన కర్మముల్ వల దటంచుఁ
జెప్పి మా చేత మానిపించినను సరియె,

బృహ — క్షత్రవాత్సల్యమును ద్రోసిపుచ్చి వేగ
చేఁటి యసురను సంహరించినను సరియె,

కృ — అట్లయిన నో తాపసులారా ! ఇటు వినుండు. ఆదుకొందుఁగు—

మ. ధరణీగర్భము దూఱనీ, పఱచి పాతాళంబునన్ దాఁగనీ,
శరధిన్ మున్గి యడంగనీ భువనముల్ సంక్షోభమున్ బాయఁగా
నరకున్ దుస్సహ సంగరస్థలవిఘూర్ణచ్చక్రధారాహతిన్
మరలన్ వైదికమార్గముల్ నిలిపి ధర్మంబున్ బ్రతిష్ఠించెదన్.

ఋషులు — తథాస్తు. తథాస్తు. తథాస్తు యని చేతు లెత్తి

శ్లోకము. జయతుజయతుదేవో దేవకీగర్భజాతో
జయతుజయతుచక్రం నిగ్రహద్దైత్యచక్రం
జయతుజయతువేద శ్శాశ్వతానంద నాదో
జయతుజయతుధర్మో వైదికోత్కృష్టకర్మా.

కృ — మహర్షుల యాశీర్వచనము లమోఘములయి జయప్రదము లగుగాక.

సత్య — మహర్షులు సంకల్పసిద్ధు లగుట మీ రెఱుంగరా ?

పుల — మధుసూదనా ! కుమారుండు తారకుని, ధూర్జటి పురదైత్యులను, పిల్కుమార్చి జయంబు వడసిన తెఱంగున నీవును నరకుం గెల్చెదవు. కాని నీవు కడుజాగరూకుఁడవై మెలంగవలయునుమా; వాఁ డసాధారణ తేజోదుర్నిరీక్ష్యుడు. దుర్జయదోర్బలనిర్జరేశ్వరుఁడు. ఈవిమరణవార్త చెప్పుడు విందుమా యని మేము మా చెవులు త్రిక్కఁబెట్టుకొని యుందుము.

బృహ — దేవా ! నేను కొంచెము చెప్పఁదలఁచుచున్నాఁడను. అవధరింపుము.

చ. కుటిలుని సోమకాసురునిఁ గూల్చుట కూల్చుటకాదు సూ, మహా
కిటి వయి హేమలోచనుని గెల్చుట గెల్చుట గాదు, సాహసో
ద్భటు బలి భూతలంబునకుఁ బంచుట పంచుట గాదు, క్రొగ్గలం
పటునరకాసురుంబిలుకు మార్చుట మార్చుట గాక యచ్యుతా !

కృ—మహర్షులారా! నాకోపంబునకు మీశాపఫలంబు సాయమై వానికి మరణ మాపాదించు.

పుల—అట్లయిన మే మింక నాశ్రమంబునకుం బోయి భయవిహ్వలులగు దక్కిన మునుల కీశుభవార్త నెఱిఁగించెదను.

కృ—ఓయీ! ఎవఁ డక్కడ?

దేవ—(ప్రవేశించి) దేవా! ఇదిగో వచ్చితి నాజ్ఞాపింపుము.

కృ—దేవలా! ఈమహర్షులను సాగనంపుము.

దేవ—చిత్తము (అని తనలో) క్షత్రియూడలవలె జడలు, పిచ్చికగూండ్లవలె గుట్టుగల యీటక్కరిమునులఁ జూచినతోడనే నా కరికాలిమంటు నెత్తికి వచ్చును. వీండ్రెవో కల్లమాటలు చెప్పి కృష్ణుని తమసలలో వేసికొనిపోవుచున్నారు. ఆరక్కసిముండకొడుకులు కొట్టినప్పుడు వీండ్ర మరల నిక్కడకు రాకుండునటులుం గొట్టలేరైరి. పోనీ పోవలదని కృష్ణునితోఁ జెప్పుదునా? అయిన నా కెందుకు? (ప్రకాశముగా) ఋషులారా! పోవుదమురండు. (అని ఋషులతో నిష్క్రమించును.)

కృ—దేవీ! మునుల మనోవైకల్యముచే నాచిత్తమెంతయు జాలినొంది యున్నది కావున లోకకంటకుఁ డగునాదుండగీని నిప్పుడ పోయి శిక్షించెదను.

సత్య—నాచిన్న విజ్ఞాపన మొకటి యున్నది. మీరు నగరు నెదుర నిలిచి యతిలాఘవంబున నసహాయశూరులయి పోదునప్పుడు కన్నులపండువుగ మిమ్మొకసారి చూడవలయునని నాకుఁ జిరకాలమునుండి యభిలాషకలదు. గనుక శిఖామణు లగు దేవరవారి ముద్దు సెల్లింపవలయునని వేఁడుచున్నాను.

కృ—దేవీ! ఇది యేటికోర్కె?

మ. నగలా నాణెములా యమూల్యమణులా నవ్యాంబరశ్రేణులా
సొగసుం జేడియలా జగానగరులా చొక్కంపు బూఁదోటలా
మగువ లొక్కరుగఁ గానికోరికల నిష్కర్షిక్కినన్నను నెవ్వఁడేఁగాఁ
దగునే జూడ గలారె యింగనలు భీతిల్ గాక కయ్యంబులన్.

సత్య—ప్రాణేశ్వరా!

మ. నగలు న్నాణెములుం బ్రశస్తమణులున్ నవ్యాంబరశ్రేణులున్
సొగసుంజేడియలున్ జగానగరులున్ జొక్కంపుబూఁదోటలున్
మిగులం జేసెను మీయనుగ్రహమునన్ మీ వెంటఁ గొంపోవుచే
నగలున్నాణెము లేల నాకుఁ గరుణన్నాముద్దు సెల్లింపరే.

కృ—దేవీ! నీ వలఁగకుందువేని నేనొకమాట చెప్పెద. యుద్ధమున నేమిగాఁ దలఁచుచుంటివి ?

సీ. కదలుకొండలఁ బోలు గజతండములె కాని గండభేరుండపిండము లుండ వచట
క్రూరదానవచమూకోలాహలమె కాని ఘూకప్రఘోషలకూఁతలుండ వచట
కుటిలదైత్యులమేని క్రొన్నెత్తురులె కాని కొమ్మసరిపూఁదేనె లుండ వచట
పరసేన విడిసెఁ బయ్యాటిసేనలె కాని యొప్పారుసౌధంబు లుండ వచట
ఘూక కాకగృధ్రములు మూఁగుటయె కాని
చిలుక గోరువంక లిమ్మిరయఁ జేర వచట
పొలసుతిండిపీనుంగుల పొలయె కాని
యలరు సెజ్జాపు గమ్మగ్రమ్మ లవర వచట.

సత్య—రణరంగ మెట్టుండునని నే నెఱుంగకపోలేదు. కావున నాయోగ్యమనమున కనుమతింపుఁడు. మఱియు,

తే. గీ. సగము దేహంబు నింటిలోఁ జక్కడించి
యనికి మీరు వోవుట యేటిన్యాయ మనఘ!

కృ—యెనిమిదిసగంబు లున్నవో యిందువదన
యేసగంబును గొనిపోదు నిప్పుడేను ?

సత్య—ఏసగంబు మీ వెంటఁ రాఁదలఁచుకొన్నదో యాసగమును గొనిపొండు.

కృ—దేవీ! రణమునకుఁ బోవుచు సతుల వెంటఁబెట్టుకొని పోరాదు. జయాపజయములు మునుమున్న నిర్ణయింపఁజాలము. ఒకవేళ నాకుఁ బరాజయంబే సంభవించునేని నేను నిన్ను రాక్షసులబారినుండి సంరక్షించుట దుర్ఘటముకదా!

సత్య—ఏమి! పరాజయమా? మీ రొక్కరే సముద్రమునకుఁ బోయినను బరాజయముండదు. అందు నేను మీసన్నిధినుండ నట్టిది తటస్థపడదు.

కృ—నీవు నాకుఁ బరాజయము కలుగకుండ నేమి సేయుదువు ?

సత్య—సీ. ఆహవంబున మీరు నలసటప్పుడు మేనిచెమ్మటల్ దుడిచెద చెఱఁగుతోడ
పరుమేనజోకపడఁగ లేదు, దప్పికింపఁ బలుకు లందిచ్చెద నందనుండి
సూతుండు శ్రాంతుఁడై సొమ్మవోయినవేళ నరదంబు గడపెద నను వెఱుంగి
పగతుండు చెలరేగి పయిపయింగవిసిన బురికొల్పి పంచెదఁ బోరఁ దనర.
మఱచుపసులను జప్పిఁ గూరలదెత్తుఁ
గలసి చేదోడు వాదోడుగాఁ జరింతు
వేయు నేటికి హృదయేశ! విను తెలిపెద
వాలుఁ జైకొనిపోరెద వలయు నేని.

కృ—దేవీ ! ఇంత కాలమునుండి నీ కట్టి ప్రజ్ఞ లుండుట నే నెఱుంగనయితి. ఎన్నఁడు నేర్చితివి ?

సత్య—దేవా !

తే. గీ. విల్లువంచుట కూర్చుట వింటినారి
కలుఁగుఁ దొడుగుట యేయుట యద నెఱుఁగుట
రథముఁ దోలుట మొదలైనరణపుఁబనులఁ
చిన్ననాఁటను మాతండ్రి చెప్పెఁగొంత.

కృ—దేవీ ! నిన్నుఁ దోడ్కొనిపోవుట కెంత సమరించుకొన్న నామనసొప్పకున్నయది. వలదన్న నీ వాగ్రహింతువు. పట్టపుదేవియయ్యు రుక్మిణి యొన్నఁ డిట్టి కోరికలు కోరియెఱుఁగదు.

సత్య—ఔను. నిశ్చయమే.

చ. అనయము భోజరాజసుతయట్టులు జాణను గాను గాని, నా
పనుపును మీరొనర్చుటకుఁ బట్టపుదేవిని గాను గాని, నే
నును నొకరాచకన్నియనె, న్యూనత కోరవ, నింతమాత్రపుం
జనువుల కేనియుం దగదు సత్యయటంచును నేఁ డెఱింగితిన్.

(అని పోఁబోవుచున్నది.)

కృ—(చేయిపట్టుకొని) సుందరీ ! పోకు. పోకు. స్మరచాపంబులఁ బోలు నీ కన్బొమలు ముడువకుము. ఇదిగో నావెంటువత్తువు. పయనము గమ్ము.

సత్య—నే నిప్పు డనుగ్రహింపఁబడితిని. రండు పోదము.

(అని యిద్దఱు నిష్క్రమించుచున్నారు.)



ప్రసన్న యాదవము.

చతుర్థాంకము.

ప్రదేశము—ప్రాగ్జ్యోతిషమునందలి బయలు.

[అప్పుడు వజ్రకంఠుడు ప్రవేశించుచున్నాఁడు.]

వజ్ర—(తనలో) కటకటా! ఈదానవులసంపదలు గనుబొమ్మలమీఁది వెండ్రుకలవలె నెప్పటికిని నెదుగుఁబొదుగులేక యొకమచ్చుననే యున్నవిగద. ఎవఁడో యొక దైత్యుఁడు బాహుబలముచే వేల్పుల గెలిచి విజృంభించినపుడు వానిసాయంబుఁ జూచుకొని మేమందఱము గాలికి లేచి యాడు నెంగిలివిస్తరాకులవలె మిడిసిపడి, యావీరుని యధికారము డఁగినతోడనే మరల నొదిఁగి యుందుము. బలిసినదున్నపోతు నాశ్రయించిన గోమారులవలె బలగర్వితుఁడగు నరకమహారాజు నాశ్రయించి సుఖపడు నీరాక్షసుల గతి యేమగునోకద! ఈనరకమహారాజునకు మఱియెవరితో యుద్ధము వచ్చిన నేను జంకను; కాని బలుటక్కరియు దుస్స్వభావుఁడు నగు వాసుదేవునితో నిప్పుడు యుద్ధము వచ్చెను గాన నేను విజయమునుగూర్చి సందేహించుచున్నాను. ఈవాసుదేవహతకుని చేత దేవాసుర యుద్ధములయందయిన వెనుకంజ పెట్టియెఱుఁగని యసహాయశూరు లగు రాక్షసప్రవరు లనేకులు నిష్కారణముగ వధింపఁబడిరి. ఇంతకు మాదినములు మంచివి కావు. అయిన నప్రతిహతప్రతాపుఁడగు నరకుఁడు శ్రీకృష్ణుని మూర్ఛిల్లఁజేయుటచే మాకే విజయమగునని యించుక ధైర్యము కలిగినది. ఇదిగో మందపాలుఁ డిటే వచ్చుచున్నాఁడు; వీఁడెందుండి వచ్చుచున్నాఁడో తెలిసికొందును.

[అంతట మందపాలుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మంద—(తనలో) ఏమి చెప్పుమా? మా వజ్రకంఠుఁ డొక్కఁడు నిచ్చట నిలుచుండి యేదో యోజించుచున్నాఁడు. నే నీనడుమ గ్రామములో లేనప్పుడు విశేషము లేవైన జరిగినవేమో వీనినడిగి తెలిసికొనియెద. (సమీపించి) వజ్రకంఠా! విశేషము లెవ్వియు లేవుగదా?

వజ్ర—విశేషము లడుగుచున్నా వేమి? నీ వెఱుఁగవా!

మంద—నే నీనడుమ గ్రామమునందు లేను.

వజ్ర—ఏగ్రామ మెందునిమిత్తము పోయితివి?

మంద—చెప్పెద వినుము. నాభార్య మూఁడు నెలలక్రిందట పుట్టినింటికిఁ బోయినది. ఆమె యక్కడనుండఁగనే కిట్టనివాండ్రెవరో పదిదినముల క్రిందట రాత్రివేళ వచ్చి నన్నుఁ బిలచి, యోరీ! నీభార్యకు వైధవ్యము సంభవించినది; కాన నీవుపోయి చూచిరమ్మని నాతోఁ జెప్పిపోయిరి. పెండ్లి చేసికొన్నభార్య యంతదుఃఖములో నున్నపుడు పరామర్శ చేయక పోవుట బాగుండదని నేను మఱునాఁ డుదయముననే బయలుదేఱిపోయి చూచితిని.

వజ్ర—పాప మాబిడ్డ వైధవ్యదుఃఖముచేత బాధపడుచున్నదా? కాఁబోలు.

మంద—అబ్బే! వైధవ్యము లేదు యేమిలేదు. పసుపుకుంకుమ బెట్టుకొని కలకలలాడుచు మహాలక్ష్మిలాగున నాకెదురు వచ్చినది. మాదంపతులపొందిక చూచి యోర్వలేక కిట్టనివాండ్రట్టివాడుక వేసిరి.

వజ్ర—ఓరీ! నీవుండఁగ నీభార్య ముండ మోయునా?

మం—అదియేమిమాట. నేనుండఁగ లోకమునం దింతమంది యూఁడువాండ్రు ముండమోయఁగ నాభార్యమాత్ర మేల ముండమోయఁగూడదు? కానికాలములు వచ్చినవి. ఏవేళ కేమో యెవ్వఁ డెఱుఁగు.

వజ్ర—సరే. నీచరిత్ర బాగున్నది. ఇక్కడి విశేషములు చెప్పెదవినుము. మన నరకమహారాజుగారిమీఁద మూఁడుదినములక్రిందట శ్రీకృష్ణుఁడు దండెత్తివచ్చె. అప్పటినుండియు నతనికి రాక్షసవీరులకును ఘోరయుద్ధములు జరుగుచున్నవి.

మంద—(ఆశ్చర్యముతో) శ్రీకృష్ణుడు దండెత్తి వచ్చెనా? (కొంచె మాలోచించి) అయినను భయములేదు మహాశూరుఁడు మురుఁడు లేఁడా?

వజ్ర—లేకేమి! యున్నాఁడు.

మంద—ఎక్కడ?

వజ్ర—పరలోకమున.

మంద—ఏమి! అతఁడు మృతినొందెనా? (ఎంతకష్టము) నిశుంభుఁ డేమయ్యెను?

వజ్ర—పాపము. మురుఁ డొక్కఁడుఁ బోవలేక చిరమిత్రుఁ డగునిశుంభుని వెంటఁ గొనిపోయెను.

మంద—కటకటా! నిశుంభుఁడు నిహతుఁ డయ్యెనా! ఇంక దిక్కెవ్వరు? పంచజనుఁ డున్నాఁడు కదా?

వజ్ర—ఈనడుమ నతఁడు తండ్రిని జూడఁబోయినాఁడు.

మంద—అయ్యయ్యో ! హయగ్రీవుఁడయిన వానుదేవు నెదుర్కొనలేదా ?

వజ్ర—అయ్యో ! ఎదుర్కొనకేమి. అతఁడు కొంతసేపు పోరిపోరి నిన్న సాయంకాలమే రంభాసంభోగార్థమై చనెను.

మంద—అయ్యయ్యో ! సమయమునకు పంచజనహయగ్రీవు లిద్దఱు లేకపోయిరే? వారావనులమీఁద నిప్పుడే పోకలయునా ? మఱియొకప్పుడు పోరాదా, వారి నిప్పు డేల పిలిపింపఁగూడదు ?

వజ్ర—పిలుచుటకుఁ దగినవా రెవ్వరులేరు. నిన్నే పంపఁదలఁచుకొన్నారము. పోవుదువా ?

మంద—అయ్యో ! పోకేమి, స్వామికార్యము చేయనా ?

వజ్ర—అట్లయిన శ్రీకృష్ణునియెదుటకుఁ బోయి నిలువుము. అతఁడే నిన్నుఁ బంపఁగలఁడు.

మంద—ఓరి ! దుర్మార్గుఁడా ! నన్నుఁ జావు మనుచున్నావా ?

వజ్ర—చావకుండఁ జచ్చినవారియొద్ద కెట్లు పోఁగలవు?

మంద—అట్లయిన పంచజనహయగ్రీవులు చచ్చినారా ?

వజ్ర—చావక బ్రతికియున్నారా ?

మంద—నీకడుపుకాల ! నీమాట చెప్పుడు నిట్లే యుండును. ఏసంగతియు సరిగాఁ జెప్పక నడ్డదిడ్డముగఁ జెప్పెదవు. ఇప్పుడు మహారాజుగా రేమి చేయుచున్నారు?

వజ్ర—ఆయన యుదయమునుండియు శ్రీకృష్ణునితోఁ బోరుచున్నారు. ఇప్పటి కతని మనపక్షము బలముగానే యున్నది. మహారాజుగారు శక్తి నొకదానినిఁ బ్రయోగించి వానుదేవుని మూర్ఛపుచ్చినారు. అందుచే మాకించుక ధైర్యము కలిగినది.

మంద—ఆదెబ్బతో వాఁడు చచ్చెనా లేదా ?

వజ్ర—లేదులేదు. వానిభార్య మూర్ఛితుఁడైనభర్తను సేదదేర్చి విల్లుగైకొని దనుజలోకభయంకరముగ యుద్ధము చేయుచున్నది.

మంద—ఏమిచిత్రము. ఆఁడుదియా యుద్ధము చేయుట! ఘోరా! కాలమహిమ!

వజ్ర—అది యాఁడుఁదిగాదురా బాబు ! నూఱుమంది మగవాండ్రను జంపి పుట్టినది. మతిమాలినముండకొడుకు బ్రహ్మదేవుఁడు పిడుగువంటి మగవానిని జేయఁదలఁచి మఱచి యాఁడుదానినిగాఁ జేసెను. ముల్లోకములు జయించిన మనమహారాజుగారి నామె యిప్పుడు ముప్పతిప్పలు పెట్టి మూఁడుచెఱువులనీళ్ళు త్రాగించుచున్నది. ఇన్నాళ్ళు బ్రతికి యింటివెనుకఁ జచ్చెనన్నట్లు మహేంద్రాదుల గెల్చిన దానవసార్వభౌముఁడు తుద కాఁడుదానిచేతఁ బడునేమో యని భయము కలుగుచున్నది.

మంద — సరే. ఇంక మనదారి మనము చూచుకొనవలసినదే. నీప్రాణరక్షణ మెట్లు చేసికొనియెదవు?

వజ్ర — మనము కామరూపులము గద. అందుచేత నేను నందినో పందినో కుక్కనో నక్కనో పిల్లినో బల్లినో బఱ్ఱెనో గొఱ్ఱెనో కేకినో కాకినో చీమనో దోమనో జాయినో అప్పనో చెట్టునో చేపనో యై ప్రాణములు దక్కించుకొనియెద. నీ వెట్లు దక్కించుకొనియెదవు?

మంద — నేనును నీవలె తుచ్ఛజంతువునై ప్రాణములు గాపాడుకొనను. నే నేనుఁగు నయ్యెదను.

వజ్ర — ఏనుఁగు వగుట యబద్ధము. పీనుఁగు వగుట నిజము.

(తెరలో)

క. అని దివిజేంద్రుని గెల్చిన
దనుజేంద్రుఁడు మూర్ఛవోయెఁ దనయరదముపై
మనుజాంగనచే హతుఁడై
వినిరే యెవరైన నిట్టివింతలు జగతిన్.

వజ్ర — హా! చచ్చితి; చచ్చితి.

మంద — అయ్యో! అయ్యో! ఇంక దిక్కెవ్వరు?

వజ్ర — (పరికించి చూచి) ఇదిగో గరుడధ్వజముగల శ్రీకృష్ణునిరథమును సారథి యీవైపునకే తోలుకొనివచ్చుచున్నాఁడు. నరకమహారాజును మూర్ఛిల్లఁ జేసిన యా బానిసకూఁతురు నిన్నును నన్నును నొకబాణమునఁ గొఱఁ జేయఁగలదు. కావున నిప్పుడె కాళ్ళసత్తువకొలఁది పరుగెత్తుదము రమ్ము.

మంద — (ప్రస్తుత మింతకన్న వే ఱుపాయము లేదు.) పదపద.

(అని యిద్దరు నిష్క్రమించుచున్నారు.)

ఇది విష్కంభము.

[అంతట రథారూఢులై శ్రీకృష్ణసత్యభామలును రథముఁ దోలుచు సారథి యగుదారకుఁడును ప్రవేశించుచున్నారు.]

దారు — దేవా! దేవీ! నరకుఁడు మూర్ఛనుండి తేరుకొనువరకు రథము నీమఱ్ఱిచెట్టుక్రింద నిలిపెదను. రణరంగమున వీరవిహారము సలిపిన దంపతుల కిందలి మందమలయానిలంబు లుపచారము చేసి శ్రమ మపనయింపఁ గలవు.

సత్య—దానవమర్దనా! నీవు చక్కనిపనిఁ జేసితివి. ఇప్పుడు ప్రాణేశ్వరుని యాయాసము సంపూర్ణముగా నివారింపఁబడెనా.

కృష్ణ—సుందరీ! నాశ్రమ మేమున్నది? శ్రమయంతయు నీదే. ఏలయన.

చ. చురుకుచురుక్కునం గుచు మెయి సోఁకఁగ దానవుఁ డమ్ము లేయుచుం
మెరమెర దోఁప నేను మిసిమింతుఁడనై పడియుండఁ జూచి నీ
చెఱఁగునఁ జెమ్మటల్ దుడిచి చేతిదనున్ గ్రహించి దానవుల్
వెఱచఱవన్ బొనర్చితివి వీరవిహారము మెచ్చ నెల్లరున్.

సత్య—శరీరమం దలఁతఁ జెందినయవయవములు విశ్రాంతిఁ జేకొనుచుండ నలఁత పడనియవయవములు పని చేయుట ప్రకృతిసిద్ధము గదా. అందుచే నరశరీర మలసినపుడు తక్కినసగము మేను సమరము నడపినది.

కృ. కల్యాణి!

తే. గీ. సాటి యెఱుంగని నీమేని చక్కఁదనము
ముందు సతులెంత సిగ్గును బొందఁగలరొ
ప్రతి యెఱుంగని నీపరాక్రమము ముందు
పురుషు లంతియసిగ్గును బొందఁ గలరు.

సత్య—దేవా! ఇందు నాప్రజ్ఞ యేమున్నది

తే. గీ. కారణంబులు దీనికిఁ గలవు రెండు
కమలనాభ! మీసాన్నిధ్యగరిమ యొండె
బగతుదౌర్బల్య మొండెఁ గావలయు నమ్మ
కాక నే నేమి దైత్యులఁ గలఁచు టేమి.

కృ—ఈరెండును గారణములు కావు. ఇది కేవలము వినయవృత్తి. పగతుని చేత నలయింపఁబడిన నేను నీవిజయమునకుఁ గారణ మెట్లగుదును?

క. ఎగిరిపడితి నిన్నాళులు
మగవాండ్రభుజాబలంబు మాటు గనక నీ
గ్గగు నిప్పుడు మీముందర
మగువా! యిఁక సాగిరావు మా మగతనముల్.

మఱియు,

తే. గీ. ద్వాపరమ్మున రెండు చిత్రములఁ గంటి
జలజలోచన నీ సాహసంబు కతన

సత్య—ఆ చిత్రములు వినఁగోరెద.

కృ— ఆఁడువారికిఁ బౌరుషం బబ్బుట యొకటి
యబలభావంబు మగవారి కబ్బు టొకటి.

దార— ఇం దతిశయోక్తి యేమియు లేదు.

సత్య— అఘటనఘటనాసమర్థుఁ డగుపరమేశ్వరుఁడు స్వయముగ సమరవ్యాపారము నడపుచుండ నట్టిచిత్రములు పొడకట్టుట యొకవింత గాదు.

కృ— కల్యాణి! నీసుశీలము చేత నీవిజయము నా కారోపించుచున్నదానవు; కావున నేను దానిని బరిగ్రహించుచున్నాఁడను.

దార— వీరపుత్త్రికయు వీరపత్నియు నగు నీదేవిచరిత్రము మహిషాసురుని మర్దించి దివిజలోకమును నిష్కంటకముగా నొనర్చి వాసుదేవునకు మహానందము గలిగించిన కాత్యాయనీవృత్తాంతమును దలఁపించుచున్నది.

కృ— దారకా! నిజము నిజము. ఈమెచరిత్ర మట్టిదే. ఓసుందరీ! ఆసమర సమయమున నీరూపము మిక్కిలి దర్శనీయమయి యుండెను. ఎట్లంటేని,

సీ. శ్రమమునఁ బొడమిన చెమటచిత్తడిచేతఁ గస్తూరితిలకంబు కరఁగిపోవ
నృత్యమ్ముం బొనరించు నెమలిపింఛమయట్లు వెడఁద వేనలి జాఱి వెన్ను నిండఁ
దియ్యనిల్లుం దూఁగుతీఁగెయుయ్యాలలట్లు లాఁతినుతెప్పసరు లల్లలాడ
గుణనినాదమునకు గొనబైనలయవోలె ఘుంజేతికిడియు సుల్ మొగయుచుండ
సవనవాంగకములశోభ నవయుచుండ
నవక మించుకయేసియు సలఁగకుండ
వెడఁదతూపులు చూపులు వింటఁగంటఁ
బయనిమీఁదను నామీఁద బాపి తబల.

సత్య— ఈవిజయము ఘుణాక్షరన్యాయముగ లభించినదైన నీస్వల్పకార్యము చేత మీ మెప్పునకుం బాత్రురాల నయితినని సంతోసించుచున్నదానను.

దార— దేవీ! ఇంతవఱకు పురుషులే గాని స్త్రీలు సాంగ్రామికవ్యాపారము లకుఁ దగువారు కారని నేఁదలఁచితి. ఈతృణాజ్యోతి యతిలోకచాతుర్యము చేత నే నాయభిప్రాయమును మార్చుకొనవలసె.

సత్య— దారకా! [illegible]

క. మగవారి నెల్లపనులకుఁ
దగువారినిగా నొనర్చి, దైవము స్త్రీలన్
దగనటుచేసెనె, మగువలు
తగిరొదరో తగరో దైత్యదమనుఁడె యెఱుఁగున్.

కృ— [illegible] ! అంగనలు— [illegible]

మ. చదువన్నేర్తురు పూరుషు ల్పలెనె శాస్త్రంబు ల్పఠింపించుచో
నదము న్నేర్తురు శత్రుసేనల ననర్వాగ్రాంగము ల్మెచ్చుచో
నుదితోత్సాహముతోడ నేఁడు కీనమ్ముల్వెన్ బ్రతిష్ఠించుచో
ముదిత ల్నేర్వఁగ రానివిద్య గలదే ముద్దార నేర్పించినన్.

దార — దేవా! స్త్రీలు ప్రకృతిసుకుమారలగుటచేఁ బురుషప్రాపణీయములగు మోటుపనులకుం దగరనుకొంటి.

కృ — పువుబోండ్లమేనులు సహజముగ మృదువు లయినను గాలానుగుణముగ శ్రమము సహింపఁగలవు.

తే. గీ. కరము స్పృశియించునాతాళిఁ గందిపోవు
మల్లె సంపఁగిలోనగు మంచిపువ్వులు
పృథివి శోషిల్ల గాడ్పులు విసరునట్టి
మండువేసఁగిఁ బొదలుచు నుండుఁ గాదె.

[తెరలో]

ఓరోరి యాదవపాంసనా! భార్యాభుజబలార్జితయశోగర్వితా! నిలునిలు. పాతిపోకు.

మ. అని నేమూర్ఛితనంతమాత్రమున దైత్యస్వామి నాచేతనీ
ల్గినవాఁడంచును సంతసించి నను గేలిగొట్టుచున్నాఁడవా?
వినుమా మూర్ఛకుఁ గారణంబు వనితావిభ్రాంతియే గాని నీ
ఘనదోస్సారము కాదు సిగ్గుపడ కీగర్వంబు నీ కేలరా?

సత్య — వినుఁగు గంటి యీధ్వని! ఎవ్వనిది?

కృ — ఇది నరకునికంఠధ్వనియే.

కృ — హృదయేశ్వరీ!

తే. గీ. మొదట నీవాఁడితూపుల మూర్ఛవోయి
యసుర క్రమ్మఱఁ దెలివొంది యని యొనర్ప
నలుక రెట్టింప మనపైకి నరుగుదెంచె
వేటుపడిన బెబ్బులివోలె నెగిరిపడుచు.

[అప్పుడు రథమెక్కి సూతసమేతుఁడై నరకాసురుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

సూతు — రాక్షసేశ్వరా! ఇదిగో శ్రీకృష్ణుఁడు రథారూఢుఁడయి యుందున్నాఁడు.

నర — ఓరోరి యాదవపాంసనా! భార్యాభుజబలార్జితయశోగర్వితా! నిలునిలు. పాతిపోకు.

ఉ. అని నే మార్కొలినంతమాత్రమున దైత్యస్వామి నాచేత నీ
ల్గినవాఁ డంచును సంతసించి నను గేలిం గొట్టుచున్నాఁడవా ?
విను నామార్పుకుఁ గారణంబు వనితావిక్రాంతియే గాని నీ
ఘనదోస్సారము గాదు సిగ్గుపడ కీగర్వంబు నీ కేలరా !

కృ — ఓరోరి నిశాటకులపాంసనా ! ఇందు మాకు లజ్జాకారణము లేదు.

క. మాయింటియాఁడువాండ్రా
కేయూరుల మని విఱువీఁకు చేఁటిసుసుతున్
మీయట్టివారి గెలువఁగ
నాయత గర్వంబె గాక చాట సిగ్గా ?

మఱియు, నోపిశితాశనా !

తే. గీ. అష్టదిక్పాలయుతుఁ డైనయమరవిభుని
ప్రేమ్మడిన జయించిన మహావీరుఁడే నయి
యాఁడుదానిచేఁ దుద కిట్లు లజ్జితుఁ డనుచు
సిగ్గుపడి చావ కెట్టులఁ జెప్పితివి సుమీ ?

నర — ఓరివాచాట ! మీ యింటియాఁడువాండ్రు సాహసము కలవారే. ఇందు నీవు నిజమే పలికితివి.

ఉ. కొంకక నీదుచెల్లెలఁ దగుల్కొని జోరదొను పాండుపుత్త్రునిన్
జంకక రుక్మిణీరమణి నాఁడు తగుల్కొని వచ్చె నిన్ను నీ
వంకగ నున్నయంగనల ప్రజ్ఞలకా గరువించుటెల్ల చీ !
యింకను నీది యొక్క బ్రతుకే యని మాటల నాడఁ బొచ్చితే !

మఱియు నిద్యది నీకు గౌరవమే యయినపక్షమున,

చ. అలయక సత్యభామమగఁడై నిను నేలుచునుండు, నింటు గా
జులు తొడిగించుకొంచు నొకచోటను గూరుచునుండి భార్యవై
వెలఁగుము దానికిన్, మగఁటిమిన్ బెడబాసినభర్త భర్తయే
పొలియక యప్పుడే బ్రతికిబోతివి దగ్గఱ భార్య యుంటచేన్.

నర — అతిమత్తుఁడా ! మరియాద నతిక్రమించి నడచువారితోఁ బ్రసంగించు టొప్పదు.

కృ — దారకా అగును. ఏదీ విల్లిటు దెమ్ము !

సత్య — ప్రాణేశ్వరా ! ఒక్కసారి మీరూరక యుండుఁడు. వీనితో నే నించుక ప్రసంగించెదను.

కృ — సుందరీ ! అనఁదగినమాటయు ననఁదగనిమాటయు తెలియఁగనిరాక్షసుఁడు సుమీ యితఁడు. ఇంతియెగాక నీవాక్ప్రహారములచే నీతనికి మనసు నొచ్చియున్న

వాఁడు గావున మహాభిజాత్యమునకు నిన్ను మీఁదు గౌరవింపఁ దని తోఁచెడును.
మఱియు,

తే. గీ. చెనఁటికి హితోపదేశంబు చేయుఁ గొఱయ
పెద్దపులికి ధర్మములు చెప్పెడు తెఱంగు
కఠినులకుఁ గృపఁ గలిగింపఁ గడఁగు టెల్ల
రాతి నేలల నూతులఁ ద్రవ్వు టబల.

సత్య—అది నే నెఱుఁగుదును. అయినను నొక్కసారి పలుకవిందు. ఓ ప్రాగ్జ్యోతిషాధీశ్వరా! ఇంచుక శాంతి తుపేని యొక్క మాట చెప్పెద.

చ. పాదమిత్ర్యాదిదేవునకు భూసతికిన్ బ్రియనందనుండవై
యడఁచితి వష్టదిక్పతుల ఖ్యాతి వహించితి విట్టు లుండియున్
గడపితి వింత కాలమును క్రౌర్యము సేయుచు నింక నేనియున్
విడక ముకుందుపాదసరసీరుహముల్ భజియింపు భక్తితోన్.

వండియు నితఁడు,

తే. గీ. మునులకేని చిక్కనివాఁడు మొదటివాఁడు
పతితులను పావనులఁ జేయు వ్రతమువాఁడు
తొంటిపుణ్యంబునను నీకు దొరకినాఁడు
భక్తిభజియింప గదవయ్య పరమపురుషు.

నర—ఓసి సత్రాజిత్పుత్రీ! ఏమీ! నీమగండు పరమపురుషుఁడా? ఈజగద్వంచకుఁడు భగవంతుఁ డెట్లయ్యెనో చెప్పెద వినుము.

మ. తెలి వొక్కింతయు లేని తాపసులు నీతిభ్రష్టుఁ డౌకృష్ణు నం
దలబొంకు ల్వాయినోళులం బొగడుచుం గోరంతలౌ తద్గుణం
బులు కొండంతలు చేసి విష్ణుఁ డని సంభావింప నానాబలా
బలి నే నే వారిసంచు సిద్ధమయి తా వచ్చెం బ్రహీనుండై.

క. భగవంతుని యవతారం
బగు నని వర్ణించుచుంటి రబలా వీఁడా
భగవంతుఁడు ఛీ! వీఁడే
భగవంతుండైన జనుల పాల్లేమందున్.

మఱియు!

ఆ. వె, ఉల్లి మల్లెయౌనె పిల్లి బెబ్బులి యౌనె
కాకి కోకిల యౌనె కలువకంటి
కుక్క గుఱ్ఱమౌనె గోవౌనె గోమాయు
వాశిశువుఁ గౌనె యాదవుండు.

సత్యభామా! ఇతఁడు నీపతి యనుచుఁ బ్రేమాతిశయంబున నిట్లు పలుకుచుంటివి;
కాని మాకంటె నుత్తమపురుషులు వీని న్యాయముగ నితనియం దేగుణములున్నవి?

సీ. కులగౌరవముఁ జూచి కొనియాడుదువా యదువంశజాతుఁడై యున్న దేవఁడు
విక్రమంబును జూచి వినుతింపు మందువా వాసుదేవునికన్న పందయెవఁడు
అభిమానధనుఁ డంచు నగ్గింపు మందువా నీ ప్రాణపతికన్న నీచుఁ డెవఁడు
సుగుణసంపద మెచ్చి స్తుతియింపు మందువా గోపాలకునికన్న కూళ యెవఁడు.
రూపమునకు నంతకంటె తెని నేలలేక
పాండుసుతులపంచన చేరి బ్రతుకువాని
కులము బలమును మానంబు గుణము గలిగి
యెగడు నే నేమి చేరి మన్నించు టేమి?

ఓ పతివ్రతా! జగద్వంద్యుఁడైన నేను నీవిషయమై జాలిఁ బొందుచున్నాఁడను. (వీలయినచో)

కం. చక్కనిచక్కనివగలని
నెక్కురతిని దాశ్వరించె నీతుంటరి ని
న్నిక్కముగఁ దెల్పుచు రచుల్
గ్రక్కదల మణిని మనిశాంతఁ గట్టుటఁ గాదే!

నీ సాహసంబునకుఁ జక్కదనంబునకుఁ గులగౌరవంబునకుఁ దగని మగనిం గట్టుకొని నీవు హాస్యాస్పదురాలవైతివి.

శ్రీ—ఓయీ! రాక్షసా! మహామహిమలచేత నీ యుత్తమ పరమపురుషుఁ డని జ్ఞానం బందఁ దెలియఁజాలని నీ కెందుకీ జాలవా?

వర—ఓహో! మహిమవలన జ్ఞానము లేదోగిరా?

తే. గీ. తోడిదొంగలౌ యావులను గూడఁగట్టి
గడుసుదన మెఱుంగనివారి కన్నుఁ ద్రిప్పి
మాయ యింద్రజాలములు వేయాఱు చేసి
యంతమాత్రాన ధన్యుఁడఁ డగునె వీఁడు.

సత్య—దేవా! ఇంతగా నీచుని యాదవకులాని జొక్కిపడుమార్గమున గర్వాహారము చేయఁగాని యణఁగఁడు.

కృష్ణ—దేవి! నేను మొదటఁ జెప్పలేదా?

తే. గీ. సన్నిపాతసంగతమైన జ్వరముచేత
బాధ లెఱుంగక ప్రేలుచున్న రోగి
చేత గలచెడిమందులచేతఁ గాక
చక్కఁబడునొక్క నైతిక్యపచారతతుల.

అందుచేత నేనే వీనిదుర్మద మడంచెద. నీ వుండుము.

సత్య—హృదయేశ్వరా! అప్పుడు నేనొకసారి వీనిని మూర్ఛపుచ్చఁ గలిగితిఁ గాని సంహరింపఁజాల; ఖండితానేకదైత్యేంద్రమస్త మగు మీహస్తమే వీనిని విధ్వస్తము గావించుఁగాక !

నర—ఆహాహా ! ఆయిల్లాలు మెచ్చుకొనుట కీమగఁడా మెచ్చ నంగీకరించు టకు సరిపోయినది. ఓరోరి నందవంశకళంక ! నీవా నాదుర్మద మడంచువాఁడవు.

చ. అణఁచితి గాదె మాగధు బృహద్రథనందనదోర్బలంబు చే
నణఁచితి గాదె కాలయవనాదిబలాఢ్యుల విక్రమించి నీ
వణఁచినవారి ముజ్జగములందు గణింపఁగరాదు లెల్ల హా!
యణఁ దుదయించె దిక్కర రపాయము వాటిలె నేమి సేయుదున్.

కృష్ణ—కాల మాసన్న మయినది, తొందరపడకుము.

మ. తులువా! నీతలఁ దున్నిపట్టినసదైత్యుల్ చండదుర్వారదో
ర్బలసంక్షోభితశత్రుభూధర చమూరత్నాకరుల్ ప్రేల్చడిన్
కెలధంబు ల్పరె ప్రత్తివారు సుమి మచ్చక్రాగ్ని నీకెంత ని
క్కలు గావించెద మస్తకం బిపుడె నీగర్వంబుఁ గ్రక్కించెదన్.

ఉ. నేటికి నీచుతోడ నిపు డీగతి మన్నను బుద్ధిరాదె యే
నాటికినైన నంచును మనంబుననన్నణియింపకున్న నా
నాఁటికిఁ బిచ్చలించె భువనంబులు నీ మెనుదుండగంబులన్
నేఁటికిఁ బండఁబారెనది నీదురితంబు నిమేష మెంతరా!

నర—నీవు నన్నుశక్తదుర్జనత్వముచే సైరించుచున్నాఁడవు గాని చెల్లుబడి కలిగి కాదు. మే మన్నా నిన్నొకక్షుటిలో నిగ్రహింపఁగలము.

చ. మగఁటిమిలేని యీపనికిమాలినభీరువుతోడ నేటికిం
బగ యని రొంచి నీపలుకుఁ బాడిగ నెంచక నిన్ను ద్వారకా
నగరమునుండి రొన్నిరొ దినంబులక్రిందట పాగఁదోల కే
వడిని నీడఁగా బ్లాగరువట్టితి క్రొవ్వడఁగింతు నుండరా!
నీ చక్రాగ్ని నశేకదమజాలు ప్రమగ్గిరా ?

గీ. వీఁడి ప్రేలుమడంచి చెప్పుమని నీ వేవీయు న్యాయంబుగా
నోడం బుచ్చితొ హంసునా; డిచికునా యోగ్యుం జరాసంధునా
పాడిం దప్పియె పెల్లుమార్చితివి యాభవ్యాత్ములం జాలు నీ
యేడాగోడపుఁబల్కులేల నిలు నిన్నేడాటలాడించెదన్.

శిరోకదానిలో మాత్రము విశేషమున్న దయున్నది.

శా. పోరాటంబులు పెట్టి యొండొరులపై భూపాలకశ్రేణిలోఁ
గీరంధీయుతు నందు నొక్కని ఖరుం జేయించి యొక్కొక్క భూ
భారం బంతయు బాపినాఁడ నిది నా ప్రజ్ఞాబలం బంచు నీ
దూరం బల్కరెఁ జాటఁ బంచెదవుగా దోషాలో యనన్ భూజనుల్.

అన్నఁటే కేమిగాని నన్ను మాటిమాటికిఁ బాపాత్ముఁడవని పల్కుచుంటివి. బ్రాహ్మణుఁడనయి బహుశ్రుతుఁడనై వేదవేదాంగవిదుఁడనయి మహేశ్వర చరణారవిందధ్యానైక చిత్తుఁడనయిన నేను నీకన్న నెక్కుడుపాపంబు లే వొనర్చితినో యొక్కసారి నిలువుము.

కృష్ణ—ఓ మూర్ఖుఁడా!

శా. వేదంబుల్ తలక్రిందుగాఁ జదువవే; విప్రాళి కర్పించవే
భూదానాదులు; చేయవే శతమఖంబుల్; భక్తివర్తింప నీ
వేదాంతార్థము; ముక్తి నొందఁడు సుమీ పృథ్వీన్ దయాశక్తి లే
దాదుల్ దప్పక ద్రోలుచుం దినినఁ గూపాంధుండు దైత్యాధమా.

నీపాపంబు నీ వెఱుఁగవా! ప్రియాంతరాత్మ నిన్నుఁ బీడించుట లేదా!

ఉ. ముమ్మతం బంపితి జన్నపుంబశుపులన్ ప్రముచ్చిల్లి తంతఃపురాం
గనలన్ బల్మినిబట్టి తెచ్చితివి స్వర్గంబెల్లఁ జూఱాడి తె
న్నని వర్ణింతుమ తెప్పవచ్చును మితంబైనన్ మహీన్నిను చే
యని దోసంబులు పెండరాదిగతు లెంతైనం గనన్ వచ్చునే.

వర—(నవ్వుచు) ఓరోరి యాదువంశజలధిబడబానల! ఈదోసంబులు కొన్ని నాయందు గాదు నీయందుఁ గాననగుచున్నవి సుమా!

మత్తకోకిల. చేసినాఁడవు స్త్రీవధంబును చిన్ననాఁటను గూళవై
చేసినాఁడవు గోవధంబును జేటుమీలి నిమిత్తమై
చేసినాఁడవు మామప్రాణము దిక్కులేని యనాథ చే
చేసియుండని దోస మున్నదె సిగ్గుమాలిన పెద్దలకి!

అది యటుండనిమ్ము నేనొక్కటి యడిగెదను. దాని కుత్తరమిమ్ము.

క. శిశుపాలుఁడు మఱఁది గదా
శిశుపాలుఁడు కలచినట్టి చేడియ నెదన్
విశదముగఁ జెల్లెలెగద
పశువా! యేమనుచు దానిఁబట్టితి చెపుమా.

దోసంబులన్నియు నీయందె యుంచుకొని వీఁడు మిక్కిలి దుర్మార్గుఁడు పాపాత్ములవిరోధివా? శాత్రవదుర్నిరీక్ష్యనిశ్చక్రధారాంధులమయి [illegible]

విద్యాని దిక్పాలకపటిమతనముగా నొడివిస్కృష్ణ జగత్త్రయము శాసించుచుటు నీర మగువా ? ఇది శాస్త్రముగాదా ? పోయెడుమాటు పగు నీకు శాస్త్రము తెలియును !

కృష్ణు— శాక్షిపాపమా ! శాస్త్రమనుసరింపఁ దలచినచో నీవు త్రివిష్టపమున నుండె నతచ్చున. బహుజప్పరి యనుచు హేంద్రుని చెదరించి గెలువవచ్చున— కాని— రు. విను నిందించిరే, నీపయిం గవిరే, నీకొలికిన్ వచ్చిరే,

మునుచుం గావలి మెట్టు దూసికొని బ్రహ్మధ్యానమున్ చేయు స
న్మునులం గొట్టితి కీమి చేసితి మహాత్ములార్వర లాలోకపా
లనులం బంపుటయా పరాక్రమము నాపైఁ బాపు నీ తేజమున్.

సీ. మద్రాత్మ్యకు నీకు నోహారులావరింప బలహీనుఁ డగువజ్రపాణి గాఁడె
నీవకేంబులఁ జూచి నిర్విణ్ణులైపోలె మునుమ్ము దూపికొను తేజోమయులు గారు
నీవిగ్రహముఁ జూచి విశ్వమ్ములుటుకుండ వనదలా రాజువల్లకులు గారు
నీవిక్షికలు నీ విశ్వరపడుటకుఁ బరమహాధులు భూమిసురులు గారు

ఎవ్వడుగఁ దలంచితివో యెవతమనన్న
నకలభూతభయంకరజన్వరంగ
ఘంటికానేక దైతేయ కంఠనికర
కేళికాచక్రవర్తిగాఁ దెలిసికొనుము.

నర— ఓరోరి యాశ్వర్యమ్మెవ్వ ! నీవు భగవంతుఁడవని యీవటికు నీ భార్య సత్యభామ వచించినది. ఇప్పుడు నీనోటనే వినుచున్నాఁడను. ఇట్లు దలంచుట నీ నేరము గాదు. చదువునేర్చిన దుష్పండితులు కొందరు జగద్వంచనము సేయఁ దలఁచి—

సీ. కతిమొద్దువోలు నీ కాయపుంజాతులు కారుమబ్బులకు పంగడము లనిరి
నీబ్రముచ్చుఁడపములు నీయంతుకతిలు నీకేళిపనులు విష్ణులీల లనిరి
నీదంపకత్వంబు నీకట్టు తెలియుచ్చు ధర్మాత్ములకు దుష్టదైత్యులనిరి
నీకు గులామలైనకతంబు గొనియాడు తెలివిమాలినవాండ్ర దివ్యులనిరి

అన్నికొనములయందు నీ కన్నరైన
బ్రాగుబోతును నీమారికొలఁ దనిరి
ఒకగ్రహ్యూంటకు గతిలేనిబిగ్రహాని
విశ్వరయుఁడన్న పన్మహావిష్ణు వనిరి.

నేను నారాయణుఁడ నని వీలోని కొంత మురిసినను మునిబ్రముచ్చులు నిన్నెంత గొనియాడినను నీ నచ్యుతుఁడవు గావు. నక్క పొద్దితాగు నేని, కప్పు నారాయణుఁ డగు నేని నీవు హరి యగుదువు. కారుటేంకినంతకును,

శా. నీకన్నం గడు దుష్టకష్టమతియు న్నీకన్నఁ బాపాత్ముఁడుం
నీకన్నం గలినాత్ముఁడుం గుజనుఁడు న్నీకన్న దుర్మార్గుఁడుం
నీకన్నం బలుగాకియుం జెనఁటియు న్నీకన్న దుశ్శీలుఁడుం
నీకన్నం జడుఁడుం గనంబడఁ డిలన్నిర్భాగ్యుడా మాదరా !

ఇరువురనో ముప్పురనో బక్కరక్కసుల దొంగబోటుఁ జంపి దనుజాంతకుఁ డనునట్టి గౌరవనామము ధరించి బెదరింపఁ జొచ్చితివా ? ఒకవేళ నీవనుకొన్నట్లు భగవంతుఁడవే యగుదువు గాక !

క. భగవంతుఁడవే యైనను
భగవంతునికంటె నైన భయపడఁజూమీ
జగటార్చెద బగఁ దీర్చెద
మగవాఁడవయేని నిలిచి మార్కొను మన్నన్.

సత్య—(మెల్లఁగా) ప్రాణేశ్వరా ! ఎంతసేపితఁ డొడలుమఱచి ప్రేలుట.

కృ—సుందరీ ! ఈతని ప్రల్లదంబు లిప్పుడే తుదముట్ట గలవు. ఓరోరి దైత్యాధమా ! అవ్యవస్థితము లగు నీ దుర్భాషలకుఁ బ్రత్యుత్తరంబు లొసంగనక్కర లేదు. ఏమంటివేని,

మ. చకితబ్రాహ్మణగోవధూనికరముల్ సమ్మోదముం బొంద నై
దికకర్మంబులు సాగ నెప్పటి యటుల్; దివ్యుల్, ప్రహర్షింపఁగా
సకిరీటంబు సకుండలంబు సశిరస్త్రాణంబుగా నీదు మ
స్తకముం ధారుణిఁ గూల్చువాఁడ నిదె మచ్చక్రాహతిన్ దుర్మతీ !

దేవీ ! చక్రమిటు దిమ్ము.

నర—ఓరి క్షత్రియకులాపశదా ! ఏమి ! సకిరీటంబు సకుండలంబు సశిరస్త్రాణంబుగా నాదు మస్తకమును గూల్చెదవా !

సీ. జవరాండ్రతోఁ గూడి సరసమాడుట గాదు మరలించుటకు వాలకుంద గాదు
జున్ను మీఁగడ వెన్న జుర్రుకొనుటయు గాదు పడదన్నుటకుఁ జిన్నబండి గాదు
పాలీయవచ్చినపడఁతి జంపుట గాదు చితుకఁద్రొక్కఁగ నీటి చిలువ గాదు
ఱతిలేకయుండిన మానుఁగూల్చుట గాదు వెల్లగుఱుటుకఁ ద్రెప్ప గాదు
మా జరాసంధునకు నోడి మధుర విడిచి, నట్టనడిసముద్రంబున నగరుఁగట్టి
కాపురంబున్న దిట్టవి కాక నీవు, నన్నుఁగూల్చువాఁడవు వీఁక పందతనము.

నీవు చక్రంబును ధరింపుచున్నాఁడవు గావున నే నిదె యిదె బ్రహ్మాస్త్రముం గొనుచున్నాఁడను.

క. ముక్కలము లేల పలికెదు
పెక్కులు; నరకాసురుండు విడువఁడు నిను నీ
వొక్కమ్మరు నొక్కయ్యరు
నిక్కముగా పుట్టితేని నిలుమీ యెదుటన్.

సూతుఁడా! రథము గోపాలుని కభిముఖముగాఁ ద్రిప్పుము.

సూతు—దేవా! ఆజ్ఞ చేయుచున్నాఁడను.

కృ—దారకా! రథము దానవుని కభిముఖముగాఁ ద్రిప్పుము.

దార—ఆయుష్మంతుఁడా! అరదము వాని కభిముఖముగానే యున్నది.

[తెరలో]

నరకమహారాజా! శరణు! శరణు! ఈ గరుత్మంతుఁడు మమ్ముం బ్రదుక నిచ్చుటలేదు. కుటిలనఖరాగ్రమ్ముల నెత్తురుకండలఁ బెకలించియు, చంచుపుటంబున మేనులఁ జీల్చియు బక్షాఘాతంబులం దూల్చియు నితఁడు దానవ సైన్యంబుల దైన్యంబు నొందించుచున్నవాఁడు రక్షింపుము. రక్షింపుము.

నర—ఓ దనుజులారా! వెఱవకుఁడు. వెఱవకుఁడు. ఇదిగో వచ్చుచున్నాఁడ. సూతుఁడా! రథము తోలుము.

సూతు—ఇదిగోఁ దోలుచున్నాఁడను. (ఇద్దఱును నిష్క్రమించుచున్నారు.)

సత్య—దేవా! ఈదురాత్ముఁ డీనెపము పెట్టి తప్పించుకొనిపోయినాఁడు.

కృ—వాఁడు పలాయితుఁ డయినను మనము వానిని విడుతుమా.

దార—వీఁడు కర్కశోరముగా నొనరించిన భగవద్దూషణమునకు తత్క్షణమే వధ్యుఁడు!

సత్య—దారకా! భగవంతుని తెలిసికొనుట కెంతవారు గావలయును.

శా. శ్రీరంగిల్లఁగ ముక్తినామక మహాసీమంతినిం గూడి యా
నారస్యందన మెక్కి స్వచ్ఛమయి విజ్ఞానాత్మకం బైనగం
భీరాకారముతోడ నయ్యుపనిషద్వీధి న్నిరాఘాటసం
చారంబుం బొనరింపఁగా నెఱుఁగఁగన్ శక్యంబె దైత్యాళికిన్.

దార—అమ్మా! నీమాట నిజము. ఈశ్వరు నెఱుఁగుటకు వీఁ డెంతవాఁడు.

కృ—దారకా! నరకునిమీఁది కరదమును శత్వరము తోలుము. ఇప్పుడే వానిని చక్రమునఁ దెగవేసెదను.

దార—చిత్తము. (అని తోలుచున్నాఁడు.)

(అందఱు నిష్క్రమించుచున్నారు.)



ప్రసన్న యాదవము.

పంచమాంకము.

[అప్పు డొక్కచో వజ్రనాభుఁ డేకాకియై ప్రవేశించును.]

వజ్ర—(తనలో) హా నరకమహారాజా! జగజ్జనకంటకప్రమథా! హా దనుజకుల పారిజాతమా! హా కుసుమకోమలా! [illegible] ముఖ్యుఁ డయిన కృష్ణునిచే నిష్కారణముగా వధియింపఁబడితివా? [illegible] మాకు దిక్కెవ్వరు? నీయండ నుండఁబట్టియేగదా దిక్పాలకులను స్వర్గమునందు సింగములవోలినట్లు తోలి కంటికగపడిన దేవతలసందఱ్ఱు జేతికిదొరకిన బడితెలతోఁ గుక్కలను కొట్టినట్లు కొట్టగలిగితిమి. నీ సంరక్షణమున నుండఁబట్టియే గదా [illegible] పండితోత్తముల వలె సేవలితియు లేక హాయిగా సుఖించితిమి. నీ పేరు దివ్యులకు సింహస్వప్నము గదా? ఆ మేలుదినములు పోయినవి. మందభాగ్యుల మగుమాకు నీవంటి యుత్తమోత్తముఁడు దొరకునా! ఇవి న్యాయమునకు దినములుగావు. అందుచేతనే స్వకులాభిమానులును ధర్మస్వరూపులును తేజోరాసులును నగు మీవంటివారు కడు నీచులచేత మడియుటయు దుర్జనులును దుర్మార్గులును దుశ్శీలురు నగు వేల్పులు జయించుటయు సంభవించుచున్నది. లోకములో నెందఱికైనను చావున్నది కాని యీ పాడుముండాకొడుకు కృష్ణునకుఁ జావు లేదుగదా! మారక్కసుల నందఱఁ జంపినాఁడు. వారి యాయువుఁ బోసికొని చిరంజీవియై బ్రతుకుచున్నాఁడు. 'పాపీ చిరాయు' వన్నమాట వీనియందే సార్థకమగుచున్నది. ఈ పాపాత్మునకుఁ బురిటిలో నుండగనే [illegible]దయ్యె. బాలపాపచిన్నమైన రాదయ్యె. ఏరక్కసునిచేతంబడియైనఁ జావడయ్యె. ఏరోగము లేక నా చిన్నప్పటినుండియు నీకృష్ణుఁడు రాయివలె నిల్చియున్నాఁడు. ఎంతో ధైర్యవంతుఁడను నేనే యింతలెంగఁ గొనఁగా [illegible]
[illegible]!

[అంతట పెద్దపెట్టున నేడ్చుచు మందపాలుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మంద—(తనలో) హా రాక్షసరాజా! నీ కింతలోఁ గాలమాసన్నమైనది. నీవు లేకపోవుటచేఁ బాపాత్ములగు మునులు దేవతలుఁ జెలరేగి మాకొంపలు త్రవ్వుదురు గదా! ఇఁక మాకెవ్వరు దిక్కు, నే నేమి చేయుదును? చిన్నతనమునుండియూ నన్నుదమ్మునిలాగునఁ బెరిగితివి? గనుక నేనును మా వజ్రదంతుఁడును గలసి యేదో బ్రతుకుతెరు వాలోచించికొనియెదము. ఇదిగో వాఁ డిచ్చటనే యున్నాఁడు. (అని సమీపించును)

వజ్ర—(ఏడ్చుచు మందపాలుని కౌఁగిలించుకొని) మహారాజుగారిని కృష్ణుఁడు తనపొట్టను పెట్టుకున్నాఁడురా! అన్నయ్యా!

మం—మన మిప్పుడు దిక్కులేనివారమైనాము రా! తమ్ముఁడా!

వజ్ర—ఎల్లప్పుడు నా పొట్టవేళ్లులవంతయే మీ సెగ్గుచున్నదిరా! అన్నయ్యా!

మం—మనసనోటి కేమియుండదా మనపంత మోట్లు సెగ్గును! తమ్ముఁడా!

వజ్ర—మనుష్యుల నెత్తురు గావలసినంత పానకము ద్రావినట్లు గుటుగుటఁ ద్రాగెడువారముగదా! అన్నయ్యా!

మం—మొక్కజొన్నపొత్తులవలె నిర్భయముగాఁ గావలసినప్పుడు మనుష్యులను గాల్చుక తినెడివారముగదా? తమ్ముఁడా!

వజ్ర—ఆవైభవమే పోయిందిరా! అన్నయ్యా!

మం—అప్పుడే పట్టణమంత పాడువాఱిందిరా తమ్ముఁడా!

వజ్ర—ఇంతపని చేసినకృష్ణుని గడతేర్చుటకు నుపాయమాలోచింపవలయును.

మం—బుద్ధిమంతుఁడా మనమిద్దఱముఁ దలచుకొన్నపక్షమున వాఁ డింక బ్రతుకఁగలఁడా?

వజ్ర—అట్లయిన కృష్ణు నేవిధమునఁ మృతినొందింతుము?

మంద—నీవు త్రాఁచుపామువై వానిని గఱవుము.

వజ్ర—వెంటనే గరుత్మంతుఁడు నన్నుఁ జీల్చి చంపఁ గలఁడు.

మంద—అవునవును. అది వీలులేదు. పోనీ పులివై వానిఁ గడతేర్పుము.

వజ్ర—అతఁడు నరసింహమూర్తి. అందుచేత నతఁడు పులిమీఁద పులి.

మంద—నిజము నిజము. అది పనుపడదు. పోనీ కొండనై నేను వానిమీఁదఁ బడుదునా?

వజ్ర—వాఁడు కొండ గుండఁజేయగలబండ. గోవర్ధనమెత్తలేదా?

మంద—నిశ్చయమే. ఈ యుపాయములు బాగులేవు. ఈదొంగపోటులేల! కత్తిచేతఁబూని శూరులమై వాని కెదురుగఁబోయి వధియింతము. మృతినొందుదుమేని భయములేదు. గ్రుక్కెడు ప్రాణము. ఎప్పుడైన పోవును.

పంచమాంకము

వజ్ర—అట్లనవుడు. మహారాజుగారి వ్యాపారము ... ఉచ్ఛప్రాణములపై నాశ విడిచి స్వామిభక్తిని జూపెదము. ఇప్పుడే కత్తులం దెచ్చుకొందము.

మంద—ఉండుము. ఉండుము. ఎవరో వచ్చుచున్నారు.

వజ్ర—(చూచి) హా! ఎఱిఁగితిని. వాఁడు కృష్ణుని సారథి దారుకుఁడు.

[అంతట దారుకుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

దార—(తనలో) భగవంతుఁడు శ్రీకృష్ణుఁడు పంపించి దారుకా! పితృవిహీనుఁడగు భగదత్తుకుమారుని నీవు రక్షించి చూచి రమ్ము. వానికి నా రాక తెలియఁగింపుమని యానతిచ్చె. అతఁ డెందున్నాఁడో తెలిసికొని యిప్పుడే సందేశ మెఱిఁగించెద.

మంద—ఓరీ! వజ్రకంఠా! మన మిప్పుడు పాఱిపోయినచో వీఁడు చంపును. పాఱిపోక నిలిచినను వీఁడు చంపును. గతి యేమి?

వజ్ర—వానిమాట కెదురాడక పోయినచో వాఁడు మనలను దయఁజూచును.

దార—ఓయి! మీరెవరు? కుమారదత్తుఁ డెందున్నాఁడు?

మంద—(గజగజవణఁకుచు) మేము వీరవరుల...

వజ్ర—(గద్గదస్వరముతో) మేము రాకుమారుని బంట్లము కాము.

దార—మీ రింత భయపడ నక్కఱలేదు. నేను మీ కేలిమి గాను. భగదత్తుని వాఁడఁ జెప్పుఁడు.

వజ్ర—అయ్యా! భగవంతుఁడగు శ్రీకృష్ణునకు మా ప్రభుఁడు విరోధి యగుటచే వానిసేవించుట మానితిమి.

దార—(తనలో) ఈ కిరికములుండాగోగ నెలు వారు ... చుచున్నారు (ప్రకాశముగా) రాక్షసులకు సయితము నంతటి యసహ్యము గలిగించు దుర్గుణము లతనియొద్ద నేమియున్నవి.

వజ్ర—ఒకటా, రెండా చెప్పనలవిగాదు. స్త్రీలం జెఱపట్టుట, బ్రాహ్మణుల బాధించుట, యాగములకు విఘ్నములు సేయుట, విష్ణుభక్తులను వధించుట మొదలగు పాతకముల ననేకములు చేసెను.

మంద—ఆ పాతకుని పేరు మన మిక్కడ దలపెట్టరాదు. కృష్ణుఁడు వానిఁజంపి లోకమునకు మేలుచేసెను. వాఁడు తప్పక చావఁదగిన వాఁడే.

దార—మీ ప్రసంగములు చాలించి భగదత్తునివాసస్థలముఁగనుఁగొని చెప్పుడు లేనిచో మీదారిని మీరు పొండు.

వజ్ర—స్వామీ! నాకుఁ బాదు దెలియదు. మాటయు సెలవొసంగుఁడు. పోవు దుము రావా! జోహదహాజా! (అని యిద్దఱు పోరుచు పడిన రథాస్థితుఁగా) గంధము గదా యుద్ధముల ... ... చరమాల్యములను రమ్మా. (అని యిద్దఱు నిష్క్రమించుచున్నారు.)

నార—(తనలో) ఆహా! భగదత్తుఁడు తండ్రియైన శత్రుచేత ఆహా! నక్కడ యొకకంటిచే యుద్ధమును ... వానిని ... (ప్రకాశముగా) ఓయీ!

[తెరలో]

అయ్యా! అతఁడు మోక్షపరవశుఁడై తండ్రికళేబరముఁ జూడఁగోరి పాలికలనికింబోవఁ నుద్యుక్తుఁడై యున్నాఁడు.

నార—(ఆలకించి) సరే! నేనిప్పు డాయుద్ధమునకు బోయి సందేశ మెఱిఁగింప నక్కఱలేదు. వారు నేఁడే నా విని యుద్ధభూమిలో ... లసికొనఁగలరు.

(అని నిష్క్రమించును)

ఇది నిష్క్రంభము.

[అప్పుడు యుద్ధభూమిలో మూర్ఛితుఁడైన భగదత్తుఁడును శంబర మంత్రియుఁ బ్రవేశించుచున్నారు.]

శంబ—(తనలో) పితృవియోగదుఃఖము దుస్సహమైనదే. ఈభగదత్తుఁడు తండ్రి కళేబరము నొక్కసారి చూచి మూర్ఛితుఁడై యుండినను స్మృతినొందకున్నాఁడు. దైవానుగ్రహమున వీనికిఁ దెలివి వచ్చునేని వీనిని దండ్రికళేబరముకడకు మరలఁ బోనీయఁగూడదు.

తే. గీ. భూరిసంతాప మెదఁ బొంగి పొరలునపుడు
చల్లదనమును జిలుకఁ జల్లుకుంకడీల
యూఱడింపుబల్కులు పాచు నమ్మలంబు
పాలపొంగును చన్నీరు బాపునట్టు.

భగ—(మూర్ఛనుండి లేచి) హా! తండ్రీ! జగత్త్రయైకవీరా! శతక్రతు పురందరాది దిక్పాలకా!

ఉ. తోలితి వాలమండలను దోలినపోలిక వేల్పుమూఁక, ది
క్పాలురద్వారపాలకులుగా నొనరించితి కోటకొమ్మలన్
గ్రేలఁగఁ గట్టినాఁడ వరివీరశిరంబుల, నట్టి నీవు గో
పాలునిపాలు గాకలసి వచ్చెదె యీశ్వరుమాయ నక్కటా!

క. కలిచంద్రుఁడుఁ జీకటిం దమకున
యులువై వెఁగు దుంగభూర్తి యుండఁడదు కలిచం
ద్రులపై బడ్డది కాఁగాయని
పలు కిప్పుడు నాకు నిక్కువంబై తోఁచున్.

అందుచేత నేఁగదా నేను నిన్ననుసరింపలేకపోయితిని.

సంబర—(సమీపించి) కుమారా! ఊఱడిల్లు మూర్ఛిల్లుము.

భగ—అయ్యా! శంబరమంత్రి! ఇది నేను స్వప్నమునఁ దెచ్చుకొనినది కాదు అందుచేత నేనడుగఁజాల. అయిన నిటు వినుము.

సీ. ఎవని మెప్పును బొంద నేజేళ్ళ యువనుండు వెచ్చని గొడ్డలు పీఠ వేయుచు
నెవనియుల్కకు నోడి యున్నండు భానుండు గట్టిగా నెండలు గాయ వెఱచు
నెవనియానతిలేక యెపుడు పర్జన్యుండు గొప్పగా వానలు గురియ వెఱచు
నెవనిబాడికి నోడి యేప్రొద్దు మఘవైరి కుదురుగా కనుపాసి తనుక వెఱచు
నెవని పేర్విన్నమాత్రాన ధృతిఁ దొలంగి
దిగ్గజంబులు స్వేచ్ఛమై తిరుగ వెఱచు
నట్టిజగదేకవీరుఁ బోఁగొట్టుకొంటి
నింక నూఱట గల్గుట యెట్లు నాకు.

శంబ—నీతండ్రి నిజముగా నీవన్నట్లు నిరుపమానశౌర్యశాలి. విచారించిన కార్యము లేదని నేనిట్లు నీకుపదేశించితినిగాని నిక్కపుఁ దుఃఖము నే నెఱుంగనా? నీవకులమయిన మేమే యింతగా నడలుచుండఁగా గారాబుకొడుకవయిన నీ వెంత దురపిల్లుచుందువో చెప్పవలయునా? కావున నిప్పుడు కార్యగతులఁ బరికించి వర్తింపుము.

భగ—అయ్యా! ఈసమయమునందు

తే. గీ. ధైర్యశాలి కున్నవి రెండు కార్యగతులు
జనకుఁ దెగటార్చుపగతుని జంపుటొండె
సమరముఖమునఁ దాసైనఁ జచ్చుటొండె
కావఁబడ దింకె నా కన్యకార్యసరణి.

శంబ—కుమారా! అది గాదు. తండ్రికి అగ్నిసంస్కారంబు చేసి యుత్తర క్రియలఁ జేయుటయే కార్యపద్ధతి.

భగ—హా తండ్రీ! భువనైకమల్లా! నీవిపుడిట్టి దారుణావస్థ నందుటయా! వినవలసె.

మ. అపచారం బొనరింప నెన్నఁడును నే నాబాల్యము న్నిక నే
యుపచారంబుల నీవు నావలన మున్నొక్కప్పుడుం గోరవై
తివి యీరీతిఁ గోరఁగా దగునె తండ్రీ! యగ్నిసంస్కారమే
యుపచారం బగు వేళ వచ్చినదె యయ్యో నాదునిర్భాగ్యతన్. (మూర్ఛిల్లును.)

కంబ—కుమారా! ఛీ ఛీ యీ వెఱితనము. (తనలో) ఈతఁడు మాటిమాటికి మూర్ఛిల్లుచున్నాఁడు. ఇతనికి దుఃఖోపశమన మెట్లగును చెపుమా! శుక్రశిష్యుల కెంతదురవస్థ సంభవించినది.

[అప్పుడు రాక్షసగురు వగుశుక్రుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

శుక్ర—(తనలో) అసురులు వేల్పులకన్న మిక్కిలి తేజోదర్పితు లయినను వారి యైశ్వర్యము వినశ్వర మగుటకుఁ గారణ మేమి? (కొంచె మాలోచించి) కారణమునకుం బెదుకనక్కఱలేదు.

మ. సిరి యెల్లప్పుడు ధర్మమార్గ మనుచుం జెప్పున్ విధుల్ ధర్మత
త్పరులౌ నాకనివాసులైతఁడు నిత్యంబై ప్రవర్తిల్ల, దు
ష్కరులై ధర్మము వీడు దానవు లమైశ్వర్యంబు లీభూమిలో
జరులై గర్వపు దారి వీనియిలు లోకం గూలు నొక్కుమ్మడిన్.

దానవులు ధర్మేతరమార్గరతు లగుటచే వారికడ సిరి యుండదు. ఎట్లయినను వారు మాకుఁ బ్రియశిష్యులగుటచే వాత్సల్యంబు పెంపున మేము వారిని సమాదరింపక తప్పదు. ఇప్పుడు పితృవియోగదుఃఖితుఁ డగు భగదత్తకుమారుని సమాశ్వాసింపవలయును.

భగ—(స్మృతిఁ దెచ్చుకొని) తండ్రీ! నీవు లేమి జగమంతయు నంధకారమయమయి యున్నది యేలయన,

తే. గీ. పృథివి యంతయు నేఁడు నిర్వీర్యమయ్యె
రాజులెల్ల నేఁడు నిస్తేజులయ్యె
దితిజవంశంబు నేఁడు నిర్గతిక మయ్యె
నీవు లేనికతన ధాత్రి కెట్లు దీరు?

కంబ—కుమారా! ఇదే మీ నిమిత్తము భగవాను లగుభార్గవులు వచ్చియున్నారు. అభివాదనము చేసి సదాచారము నడుపుము.

శుక్ర—కుమారా! ఊరడిల్లు మూరడిల్లుము.

భగ—(కన్నీళ్ళతో) భార్గవా!

మ. కదనోద్ధూతబిడౌజోదానవవధూకళ్యాణసంపాది, యదు
న్మదరాజన్యశిరోవతంసవిలసత్పాదారవిందుండు, శ్రీ
విదుఁ డస్మజ్జనకుండు మీహితుఁడు మీబిడ్డండు మీశిష్యుఁ డ
ల్లది నేలంబడియున్నవాఁడు హతుఁడై యాచార్య! కన్గొంటివే?

శుక్ర—వత్సా! మృతులయినవారిని మనము దుఃఖించి క్రమ్మఱ బ్రతికింపఁజాలము. చిరసంబంధముచే నెంత యోఁచుకొన్నను దుఃఖాతిశయముచేత నేనును కన్నీరు విడువక తప్పినది కాదు. తలఁచుకొనినకొలఁది దుఃఖము పొరలిపొరలి వచ్చుచునే యుండును; కావున నీవింక నీతండ్రిని మఱవవలయును.

భగ—అయ్యా! వేదాంతవిద్యారహస్యజ్ఞాతులగు మీరే దుఃఖమున కిట్లు దవ్వడు కలఁగుచుండ నింక మాదృశులా దుఃఖసాగరము నీదువారు!

చ. మఱవఁదలంతు నాయెడల మజ్జనకుం డొనరించు కార్యముల్
మఱవఁదలంతు వానియసమానగుణంబుల నెల్లఁ గాని యా
మెఱసిన మాజగద్వినుత నిర్మలవిక్రమ మా సుమూర్తియున్
మఱవఁదలంచినన్ మఱవ నాతరమా నిమిషార్ధమేనియున్.

శుక్ర—ధైర్యసాగరుఁడగు నరకునకుఁ దనయుఁడ వయిన నీవిట్లనఁ దగదు.

భగ—అయ్యా! ఇప్పు డేమి చూచుకొని నేను బ్రతుకుదును?

శుక్ర—కుమారా! ఏమియును లేనేలేదా?

తే. గీ. తల్లి గలదు రాజ్యరమాతల్లి గలదు
ప్రజలు గలరు నీకుఁ గన్నప్రజలు గలరు
పడుచువాఁడవు నీ కేమి బ్రతుకు కేమి
చన్నవారితోఁ బోదురే యున్నవారు.

భగ—అవి యుండుట నే నెఱుంగుదును.

ఉ. ఉన్నవి వాజివారణము లున్నవి సంపద లెన్నియేని నా
కున్నవి నందనోపమమహోపవనంబులు పెక్కులే గా
నున్నవి యూరులెన్నయిన నున్నవి సైన్యము లెన్ని యున్న నే
మున్నరకుండు లేమి నవి యున్నియు లేనటు తోఁచు భార్గవా!

శుక్ర—వత్సా! అట్లయిన నీయుద్యమ మేమి?

భగ—వీరపురుషుల యుద్యమమే నాయుద్యమము.

కంబు—ఈయుద్యమ మనుచిత మయినది.

శుక్ర—ఏమి? నీవు వారితోఁ గయ్యమునకు సన్నద్ధుఁడవగుచుంటివా?

భగ—ఆచార్య! మఱేమి!

ఉ. అంతటివానికిం గొడుకవై, ప్రియశిష్యుఁడవై ధరిత్రి మీ
యంతటివానికిన్, ప్రభువవై దితిసంగతి కెల్ల, నిన్ను నా
శ్రీకంఠయాజ్ఞతో నదరి యీసమయంబున బందనాచు నే
నంతము సేయకుంట తగవా పరకాంతకు నమ్మురాంతకున్.

శుక్ర—ఓయీ! వెఱ్ఱివాఁడా! నీకండ్రికిని నీతండ్రిం దలఁ దన్నిన వెంకట్రలంపురక్కసుంబడను నలఘుగాని యీపని నీకు సాధ్యమగునా!

క. ఏమనుకొంటివో నీమది
సామాన్యుఁడు గాఁడు చక్రి సమరంబున నీ
చే మర్దింపబడఁడు
నామాటలు వినుము సంధి నడుపుము వత్సా.

శంబ—(శుక్రునితో మెల్లఁగా) దేవా! ఈ యుద్యమ మెట్టయినమాన్పి దనుజకుల మనుగ్రహింపుము.

శుక్ర—కుమారా! కృష్ణునిప్రభావము వినఁగోరెదువేని నే నించుక ప్రసంగించెద వినుము. ఆతఁడు మహీభారావతరణార్థమై యదుకులంబున నవతరించిన హరిగాని మనుజుఁడు గాఁడు. అందుచే నితఁడు.

సీ. పసితనంబున నేలఁ బ్రాఁక నేర్చిననాఁడె పగరకోటుల కెగఁబ్రాఁక నేర్చెఁ
దిన్నఁగానొక్క విద్దెయును నేరనినాఁడె దితిజులఁ జంపువిద్దెయును నేర్చె
నిల తప్పటడుగులు నిడుట నేరకమున్నె పెనతప్పటడుగులు పెట్ట నేర్చె
నయ్యాలలందుండి యుగ్గు ద్రాగెడునాఁడె కిగ్గాడియసురుల నగ్గుచేసెఁ
బాలు గుడుచునప్పుడె నేలపాలుచేసెఁ, బలదైత్యులఁ బలువునబలము మెఱయ
నతఁడు మాపినకులము లెన్నైనఁ గలవు, వలదు వలదన్న హరితోడఁ బగలు మనకు.

వెండియు నితఁడు మాయఁ బ్రయోగించుటయందు నెఱకాఁడు.

శంబ—అవును. వైష్ణవంబైనమాయ దుస్తరమని వినుచుందుము.

భగ—పగతుల సాధించుట కితఁడు మాయలనే ప్రయోగించునా?

శుక్ర—వత్సా! మఱేమి? చూడు.

మ. కిడపెఱ గంసుని; జంపె పౌండ్రుని, దృఢిం గెల్చెన్ జరాసంధునిన్
బోధించెన్ శాంద్రకుఁ, గూల్చె గాలయవనున్, బోకార్చెఁ జైదీశుఁ, జ
క్కాడించెన్ బాణుని వీరి నందఱిను మాయల్ పన్నిరే చక్రి రూ
పడఁచెన్ గాని, పరాక్రమస్ఫురణచే నంతంబు నొందించెనే.

అవి యన్నియు నేల? నా స్వవిషయకమున నే నించుక చెప్పెద వినుము. తొల్లి యతఁడు మహేంద్రరక్షణము చేయు నదితికశ్యపులకు వామనుఁ డయి జనియించి దీనచింతామణియగు బలిచక్రవర్తియొద్దకు నిఱుపేదయట్లు వచ్చి మూఁడడుగుల నేల యాచించె. అప్పుడు నేను,

ఉ. కైటభదైత్యమర్దనుఁడు గాని యితం డొక యర్థిగాఁడు మో
మోటమునఁ జేత నీవలదు మూఁడడుగు లర్థయంచుఁ జెప్పుడుఁ గా
గాటపుటల్కఁ దర్భఁగొని నన్పొడిచెన్ గను లొట్టవోవఁగా!
నాఁటికి నేటికిం దనయ! నా కుడికన్నెటులుండెఁ జూడుమా!

భగ—ఆచార్యా! మీరు చెప్పినదంతయు సహేతుకముగా నున్నయది. అట్లయిన నాకిప్పుడు కర్తవ్యమేమి?

శుక్ర—ఇదిగో యుపదేశించుచున్నాఁడ వినుము.

మ. అభిమానమ్మును జంపుకొమ్ము, సమస్తవ్యాపారము న్మానుకొ
మ్మభయం బిమ్మని నందనందనుని పాదాంభోజము ల్వేఁడికొ
మ్మభిషేకమ్మును జేసికొమ్ము వనికిన్ న్యాయంబుగా నేలుకొ
మ్మభువిం బిమ్మటఁ జూచుకొమ్ము సిరియొప్పు న్నీకు నెట్లబ్బునో.

శంబ.—ఇదియే కర్తవ్యము.

క. అమరుల కాంగిరసుఁ డెటు
లమరారాతులకు శుక్రుఁ డట్టులె కావన్
సమరోచితంబులగు నీ
విమలోక్తుల నవధరించి వినుము కుమారా.

భగ—భగవానుఁడా! భార్గవా! నీయుపదేశము మా కాదేశముగదా! నే నట్లే చేయుదును. కాని పితృమరణమునకుఁ బ్రతిక్రియఁ జేయుట యెప్పుడు?

శుక్ర—సమయ మగునప్పుడు.

తే. గీ. మానసంబున రవులుగ్రోధానలంబుఁ
గానఁబడకుండ దిగ్రమింగి కార్యవాది
సమయ మగునప్డు చెలరేఁగి జగములడలఁ
బైటఁ బడఁదగు నగ్నిపర్వతమువోలె.

భగ—ఆచార్యా! మేలు. మీమాట శిరసావహించితి. శంబరా! నీవుపోయి జనకునియుత్తరక్రియలవిషయమునఁ బ్రయత్నము సేయుము. నే నిప్పుడే కృష్ణునిఁ జూచి వచ్చెదను.

శంబ—చిత్తము. (అని నిష్క్రమించుచున్నాడు.)

[అప్పుడు శ్రీకృష్ణుడు సత్యభామయు ప్రవేశించుచున్నారు.]

కృ—దేవి! చిన్ననాఁడు నేను సాందీపునియొద్ద విద్యఁ గఱచునెడ నొక చిన్ని పద్యముఁ జదివితి. దాని తాత్పర్య మిప్పు డెఱింగితిని.

సత్య—అది యేదో యెఱింగింపుఁడు నాకు వినుటయందు వేడుకయగుచున్నది !

కృ—సందేహమేమి, ఇదిగో వినుము.

క. ఘనుఁడైన నల్పుఁడైనను
జననింద్యుం డైన లోకసన్నుతుఁ డైనన్
ధనియైనఁ బేద యైనను
దనతండ్రియె మంచివాఁడు తనయున కెపుడున్.

సత్య—దానియాంతర్య మెట్లెఱింగితిరి ?

కృ—నాకిత్తఱి శుకయోగీంద్రుఁడను భగదత్తుఁడు మిక్కిలి విలపించుచుండె వానివలన నెఱింగితి. ఇప్పుడు పితృశోకవిహ్వలుఁడగు భగదత్తుని సమాశ్వాసింపవలయు.

సత్య—దేవా! తండ్రిని జంపి కొడుకు నూరార్చఁగలరు. మీరు వెంబోవుటయు లేదా ?

కృ—సుందరీ! రాజనీతి మోమోటము నెఱుంగదు. తొల్లి రాఘవుఁడు వాలిం గడతేర్చి యాంగదుని యౌవరాజ్యమున నభిషిక్తునిం జేసి వానికి నెవ్వండను గాలేదే. అది యట్లుండనిమ్ము యిటు వినుము.

మ. ఖలునిన్ మాగధుఁ ద్రుంచి తత్తనయునిం గద్దెం బ్రతిష్ఠించితిన్
దుష్టం గంసునిఁ జంపి నిల్పితిని బంధుల్ మెచ్చ మాతామహున్
బలుగా నిన్నరకున్ వధించితిని గానం బ్రోతుఁ దత్పుత్రునిన్
దలిరుంబోఁడిరో! రాచపాడి యిది ప్రోత్సాహ్వు మాకీపనుల్.

అదిగో శుక ప్రియశిష్యసమేతుండై భగదత్తుఁ డచ్చటు నున్నాఁడు.

సత్య—పేరు వినుటయే గాని భార్గవుల నన్నఁడును దర్శింపలేదు.

కృ—దేవీ! ఇతఁ డసురగురుఁడైనను మహామహిమగలవాఁడు. వందనీయుఁడు.

(ఇద్దఱు వచ్చుచున్నారు.)

శుక—కుమారా! దేవీసమేతుఁడై వాసుదేవుఁ డిటు వచ్చుచున్నాఁడు. అభివాదనము చేసి శరణమడుగుము.

భగ—చిత్తము. రండు. వారి నెదుర్కొందము.

శుక—జయతు జయతు దేవకీనందన!

కృ—భార్గవుల కభివందనము సేయుచున్నవాఁడ.

శుక్రు—అనంతకళ్యాణమస్తు. యదుకులాంబరా! సేవకకూన పితృవిహీనుఁ డగు నీశాలకుఁడు నీచే రక్షణీయుఁడు. వత్సా! భగదత్తా! ఇదె నిన్ననుగ్రహించుటకు భగవంతుఁడు వచ్చియున్నాఁడు. శరణము వేఁడుము.

కృ—అపరాధి వధింపఁబడెను. ఇకఁడు నా శరణ్యము నపేక్షించుఁడు.

భగ—(చేతులు జోడించి) దేవా! నందనందనా!

సీ. తమ్మిచూలినిఁగన్న తండ్రివైయుండియు యశోదకొడుకులోన బిడ్డఁడై యున్నవాఁడ
తెలిసి కాళి కడవ వేపట్టెలో మంద గాపరి వౌచు మన్నవాఁడ
శ్రీ వేలంపులయింటను వేమారు కొల్లాడి వెన్న మెసవెఁడి పాల త్రిన్నవాఁడ
తలఁపుల వెక్కించి కలవుల గుక్కించి గొల్లకన్నెలనెల్ల గొన్నవాఁడ
కమ్మవిలుకాని గనుబారఁ గన్నవాఁడ, వేఁడువారి కోలుదు వంచు విన్నవాఁడ
వన్నెక్రొవ్వము నీవాఁడె వన్నవాఁడ, చిన్నవాఁడనో నందుని చిన్నవాఁడ.

(అని కాళ్ళపై బడుచున్నాఁడు.)

కృ—కుమారా! లెమ్ము. (అని లేవనెత్తి.)

ఉ. అలుకం బూనకుమయ్య నాకయిన నీయాత్మన్ రవంతేనియున్
వలదుం దాల్పకు మయ్య నేఁ బగతుఁడం గానయ్య నీకిప్పుడున్
ఖలుఁడై నీజనకుండు సజ్జనులం గారింపుటం జాలఁగా
వలసె న్వానిని నేయఁగా వలసె దుష్కార్యంభులన్ నిరోధకన్.

భగ—దేవా! ఇందు నీ తప్పేమున్నది? నిరపరాధుఁడై మా తండ్రి స్వయముగా నింత తెచ్చుకొనెను.

కృ—ఓయీ! పెత్తినాఁడా! నాకుఁగాము. లోకమునకుఁ బగతుఁడై యున్నను.

శా. నాకుం బుట్టుమనంగ దాయయున నున్నాఁడే ప్రపంచంబునను
లోకద్రోహులు మాకుద్రోహులు జుమీ లోకప్రియుల్ మాప్రియుల్.
శ్రీకృష్ణుం డవతార మెత్తెను జగత్ క్షేమంకరోత్సాహియై
మీకు న్నిజమును గీడు నేయుటకు జన్మింపంగ లే దిద్ధరన్.

శుక్రు—దేవా! నీకుఁ బుట్టములు బగతురు లేనిమాట నిజమే; కాని నరకుఁడు మీకుఁ బుట్టమును బగతుఁడుఁ గూడ నయ్యె.

సత్య—భార్గవులు లెస్సగా సెలవిచ్చినారు. ఈమహాత్ముఁడు నరకుఁడు భూమిదేవివలనఁ గొడుకగుటచేఁ బుట్టము. ధర్మద్వేషి యగుటచే వైరి.

కృ—అది నిజమే. కుమారుఁ డయినను దుష్టుఁ డగుటచే వాత్సల్యము ద్రోసి వాని వధించితిమి.

కుప్రు—ఎట్లయినను నరకుఁడు మీచేత హతుఁడై ముక్తుఁడయ్యె.

భగ—నాతండ్రి వారిచేత ముక్తుఁడయ్యెనని నాకిప్పుడు కొంతదుఃఖ ముపశమిల్లినది.

కృ—వత్సా! భగదత్తా! నీవు లోకానుభవమున కపరిచితుఁడవు గాన నన్యథా భావింపవేని నేనీకుఁ గొన్ని యుపదేశింపఁ దలఁచుచున్నాఁడను.

కుప్రు—ఇది వాని ననుగ్రహించుట.

భగ—ఇందు నే నన్యథా తలఁపవలసిన దేమున్నది?

కృ—నరుఁ డెంత తేజశ్శాలియైనను గుణహీనుఁ డయినచో నభ్యుదయము నొందఁడు. దానికి నీతండ్రియే తార్కాణము.

శా. ఆతేజంబున కాబలంబునకుఁ దోడై నీతియే యుండెనా
నీతం డర్మింతటివాఁడు ముజ్జగముల న్నిక్కంబుగా లేఁడు కూ
నీతిభ్రష్టుఁడు గాన నిట్లు చెడియె న్నీతండ్రి నీవు న్పరా
రాతు లోర్వయిన పోకఁబోక గుణివై ప్రాగ్జ్యోతిషం బేలుమా.

కుప్రు—కుమారా! ఈ యుపదేశము నీ కనుసరణీయమయినది.

భగ—ఇది నేను శిరసావహించుచున్నాఁడను.

కృ—ఇంకను నీ కుపదేశింపందగినవి రెండు గలవు. మహానుభావు లగుతపోధనులయెడ వినయవృత్తి నెఱపుము. పరకాంతలయందు మాతృభావము నిలుపుము. వీనియందు ధర్మవిరుద్ధముగా వర్తించుట స్వనాశము దెచ్చుకొనుటయె.

సీ. ఋషికి నెగ్గొనరించి నృపతుఁడై జనియించె నవనిలో సమవర్తియంతవాఁడు
మునులచేఁ బల్లకి మోయించి యజగరంబై పడె నహుషునియంతవాఁడు
జడదారి కోకకీడు సలిపియే శాపోపహతుఁ డయ్యె నమరేంద్రునంతవాఁడు
బ్రహ్మర్షియల్కకుఁ బాత్రుఁడై నాఁ డట్టు లడుగంటె వింధ్యునియంతవాఁడు
కాంతకై చెడె రావణునంతవాఁడు, అతివకై చెడె మీతండ్రియంతవాఁడు
యొవఁడు సుఖియించెఁ బరకాంత గవయఁగోరి, యొవఁడు వర్తిలె ఋషులకు నెగ్గుచేసి.

మఱియు నిన్నొకధర్మకార్యమునకు నియోగింపఁదలఁతు. అది యేదందువేని,

తే. గీ. తల్లిదండ్రుల కెడబాపి తగవుమాలి
పదియునాఱ్వేలకన్నెలఁ బట్టి తెచ్చి
చెఱల బంధించె మీతండ్రి చెనఁటి యగుచు,
విడిచిపుచ్చుము వారి వేవేగ నిపుడు.

కుప్రు—అవును. నరకునిపాలిఁటి మృత్యుదేవతలో యనునట్లు లోకసతులు దుఃఖవిహ్వలమతులయి యున్నవారు. శీఘ్రముగ వారిని విడుపుము.

భగ—ఇదిగో నిప్పుడే నేఁబోయి వారిని విడిపించెదను.

(అని నిష్క్రమించుచున్నాఁడు.)

సత్య—దేవా! అనాథలగు నారాజకన్యకలను విపత్సముద్రమునుండి యుద్ధరించి మీరు పుణ్యముఁ గట్టుకొనిరి. మీమేలు వారెన్నఁడు మఱువరని తలంచెద.

కృ—సుందరీ! నే ననాథులకు నాథుఁడను. అగతికులకు గతిం గద.

సత్య—అందుచేతనే దేవతలు, మహర్షులు మిమ్మాశ్రయించిరి.

శుక్ర—(ఆశ్చర్యముతో) ఎవరో యంతరిక్షమునుండి దిగి యిటువచ్చుచున్నారు!

కృ—(చూచి) మహేంద్రసఖుఁడగు చిత్రరథుఁడను గంధర్వుఁడు.

సత్య—ఈవిజయమునుగూర్చి మిమ్ము బహూకరించుటకు మహేంద్రుఁ డతనినిఁ బంపియుండును.

శుక్ర—అదిగో బృహదశ్వమహాముని యిటు వచ్చుచున్నాఁడు.

సత్య—ఇతఁడు తన్నిమిత్తమె యనే యిటు వచ్చియుండును.

[అప్పుడు చిత్రరథుఁడు బృహదశ్వుఁడు ప్రవేశించుచున్నారు.]

చిత్ర—బృహ—విజయతాం విజయతాం దానవగజేంద్రపంచానన!

కృ—గంధర్వరాజునకు స్వాగతము. మహర్షి కభివాదనము.

శుక్ర—బృహదశ్వా! బదరికాశ్రమవాసులకుఁ గుశలమా చిత్రరథా! దివ్యుల కభ్యుదయమా!

చిత్ర—బృహ—ఇప్పు డభ్యుదయమే.

కృ—మీరాకచేత ధన్యుఁడ నయితిని.

చిత్ర—దేవా! మహేంద్రుఁడు మీరొనర్చిన యుపకారమునకుఁ గృతజ్ఞుఁడయి తనభక్తిని మీకు విన్నవింపుమని నన్నుం బనిచె. ఇదిగో నాతనిమాటలు వినుఁడు.

క. అనుజుఁడవై యొకమారా
దనుజాధముం బుడిపి యొక్కదరిఁ జేర్చితి నన్
మనుజుఁడవై యిప్పుడు దితి
తనుజుల మర్దించి నన్ను దయఁ జూచితివా.

కృష్ణ—ఎంతమాట. మహేంద్రునకు నేనా యుపకారము చేయఁగలవాఁడను. ఈజయమునకుఁ గారణము మహేంద్రప్రభావమే.

తే. గీ. అన్న సన్నద్ధుఁడై పోరకున్న నేమి
తమ్ముఁగుఱ్ఱయె గెల్చె గా దనుజతతిని

మాపుల నిశాంతము లేఁ దున్నమాటె గావి
చంద్రకాంతియు నతని తేజంబు గాదె !

చిత్ర — ఇది కేవల హీనయోక్తి.

బృహ — దేవా ! బదరికాశ్రమతాపసులు తమభక్తి విన్నవింపుమని నన్ను మీకడకుఁ బుత్తెంచిరి.

మ. శ్రవణానందముగా వినంబడియు శూరమ్మన్య గర్వాంధు లై
త్యవిభు స్త్రీ విటుఁ జంపినట్టిభవార్తత్రాణసశ్రేణిచే
భువనంబు ల్పదునాలుగుం బడసె సంపూర్ణప్రమోదంబు నీ
భుజ నీరాతంక మయ్యె నీకరుణ నస్మల్లాభంబు లాతేమి నా !

కృ — దివ్యులయు మహాత్ములయు ననుగ్రహముచే నిప్పుడు విజయలక్ష్మి కరతలగత మయినది.

బృహ — ఇప్పుడుగాదు. ఈవిజయలక్ష్మిని నీవు ద్వారకనుండియే వెంటఁ దెచ్చితివి.

చిత్ర — అవునవును.

క. ఇత్తరిఁ జేడియచేఁ గ్రొ
న్నెత్తురుల ద్రావునట్టి నీపదనఖాలన్
మొత్తించుట మెత్తనిపువు
గుత్తులతో రాళ్ళు పగులఁగొట్టించుటఁ జూ !

బృహ — దివ్యమనుష్యాంగనలలో నెవ్వరు నీమెకు సవతు రారు.

శుక్ర — లావణ్యముండుచోట పరాక్రమ ముండుట యరిది.

[అప్పుడు భగదత్తుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

భగ — దేవా ! నాతండ్రిచేత బంధింపబడినరాజకన్యకల విడిపించితిని. వారంతయు రమానాథుఁడు జగన్నాథుఁడే మాకు నాథుఁ డని మిమ్ముం బరిణయ మగుటకుఁ గోరుచున్నారు.

చిత్ర — ఇది మీరు నిరాకరింపఁదగినది గాదు.

బృహ — జగత్కల్యాణకరునకుఁ గల్యాణము లగుట వింతగాదు.

శుక్ర — అకన్య లనుగ్రహింపఁబడుదురు గాక !

కృ — ఇందు నేను మధ్యస్థుఁడను. సత్యభామయే దానిని నిర్ణయింపఁగలయును.

సత్య — వరియించువారు మీరుండఁగ నేను నిర్ణయింపవలసిన దేమి !

కృ — సవతులతో వేఁగవలసినదానవు నీవు.

సత్య — ఇందఱుభార్యలతో మీరు వేఁగఁగా సవతులతో నే వేఁగఁజాలనా ?

కృ—భగదత్తుఁడా! మహర్షి సమక్షమున నందఱి నేను బరిగ్రహించితి.

మిత్ర—దేవా! పోవుటకు మాకింక ననుజ్ఞ యిమ్ము.

మ. అరశారంబుల నెత్తి భూధరసముద్రోత్తున్ మీనమై కూర్మమై
ఘనవరాహంబయి నారసింహమయి కుబ్జుం డ్రోడయై మీఁద భా
ర్గవుఁడై రాఘవుఁడై యదుప్రవరుఁడై కల్యాణముల్ దీర్చి యా
దివిజానీకము గాచు వైష్ణవమహాతేజంబు మమ్మేలుతన్.

బృహ—దేవా! నిన్ను నేను గొనియాడఁజాలను; కాని

సీ. ప్రాణిమన్కటువిదల నీమంతమణు లేచు నలరారు నెవ్వాని యొడలుకోయి
బ్రహ్మాండగృహమందు రతనంపుదివ్వెలై కడువెల్గు నెవ్వానికన్నుదోయి
శ్రితజనంబుల కెల్లఁ జేయూఁతకోటలై గ్రాలెడు నెవ్వాని కేలుదోయి
దుష్టశాత్రవము దెల్పు ధూమకేతువు లేచు మిడిసిపడు నెవ్వానికనుబొమ్మదోయి
యట్టిజగదేక గురునకు నచ్యుతునకు, నాదిమధ్యాంతరహితున కవ్యయునకు
విశ్వమోహనునకు మహావీరునకును, జ్ఞానమయునకు నంజలి సేతొనర్తు.

కృ—దేవతలయు మహాత్ములయు నీప్సితములు సిద్ధించుఁ గాక!

బృహ—జగముల కిదివఱకే యనంతకల్యాణములైనవి. ఇఁకమీఁదయు నిట్లగుఁగాక!

చ. చెలరేను మూడువాన లవనిం గురియుందగు బంటు లిచ్చ రా
జులు ప్రజలం బరెం బ్రజలఁ జూచుకొనం దగుఁ బ్రేమమీఱ నీ
వలెఁ దలిదండ్రు లింక దలవంపులఁ దెచ్చెడు చెడ్డబిడ్డలన్
దెలుపని శిక్ష సేయఁదగుఁ బ్రేమముఁ బ్రోని ప్రసన్నగూడవా!

కృ—తథాస్తు.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

సమాప్తము.



శ్రీ కొండపల్లి ముద్రాక్షరశాల, రాజమండ్రి—1948

సినిమా గరల్.

గ్రంథకర్త: దామరాజు వెంకటసుబ్బారావుగారు.

నవయుగానికి నవ్యసాహిత్యం.

శారీరక, మానసిక, సాంఘికవ్యవస్థలలో నూతన సంస్కరణ

సినీమాగరల్ అను సాంఘిక నాటకరాజము.

పలుప్రాంతముల పలునటులచే ప్రదర్శింపబడి వివిధపత్రికలచే ప్రశంసింపబడినది.

నాయకి సినీమాగరల్. గ్రాడ్యుయేటు. నాగరికతకు నిగపూవు. స్వాతంత్ర్య అభిలాషాపిపాసి. వరహాలుశెట్టి అమాయకపు చదువులేని ధనవంతుడు. సినీమాగరల్ యొక్క వివిధ వగతుల కొప్పుకొని రిజిష్టరీ మేరేజి చేసుకుంటాడు. వీరి దాంపత్యమున భార్య నిరసన. భర్త పాట్లు. బండివాని నూటుమాటలు. అంతములేని హాస్యము కల్గించును. రామారావు గ్రాడ్యుయేటు. నిరుద్యోగి. త్రాగుబోతు. యిల్లరికపుటల్లుడు. భార్య ఒక ధనవంతుని ఏకైకపుత్రిక. పతిభక్తిగల భక్తురాలు. ఆదర్శహిందూమహిళ. ఈ యుభయసంసారముల దినచర్య యీనాడు ప్రతిగృహములలో జరుగుచున్నది. గాన యిది చదివి కర్తవ్యవిధానము పాఠకులు వూహించి హైందవజాతికి హైందవ సాంప్రదాయకము ముఖ్యమో పాశ్చాత్యసాంప్రదాయకము ముఖ్యమో యీపుస్తకము చదివిన మీరే నిర్ణయింతురు. వెల 1 0 0

గరల్ వైఫ్.

గ్రంథకర్త: కోపల్లి వేంకటరమణారావుగారు.

కొమరితకు బాల్యవివాహముఁజేసి తన యల్లుఁడుతరపువారు పిల్ల రజస్వల కాకుండ భర్తృసంధానముఁ జేయుమని, పట్టుబట్ట యెంతమాత్ర మట్లు చేయవీల్లనని భీష్మించిన శరభరాజుగారి జీవితగాథ యిందలి కథాంశము. ఇతరుల యల్లుళ్ళు వారి వారి యత్తవారిండ్లకు వచ్చిపోవుచుండ మన యల్లుఁడు మన యింటికి రాఁడేయని పరితపించు శరభరాజుగారి భార్య రామలక్ష్మి దీనాలాపములు. భర్తయన నేమో యెంతమాత్ర మెఱుఁగని పిన్నవయస్సులోఁ దన భర్త తనయింటికి వచ్చినపుడు బాలిక అనుపడు ఆనందము. అల్లునితోఁ దన భార్య సుఖించుచున్నదను యనుమానముపై నామెను జంపి తాను ఆత్మహత్యచేసుకొను శరభరాజుగారి సాహసచరిత్ర విషాదాంతముగ మారును. మిక్కిలి స్వాభావసిద్ధముగ రచించిన చక్కని విషాదాంతసాంఘికనాటకము. హత్యకు పూర్వము రామలక్ష్మి శరభరాజుగార్ల సంభాషణములు షేక్స్పియరు "ఒథెల్లో" నాటకములోని డెస్‌డెమోనా ఒథెల్లోల సంభాషణలు స్మృతిఁ దెచ్చుచుండును. వెల 1—0—0.

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు, రాజమండ్రి

చరిత్రలు - కథలు

భట్టివిక్రమార్కుని కథలు (200 పేజీలు)	1-50
డిటో (బైండు 500 పేజీలు)	4-00
మైరావణ చరిత్ర (పెద్దది)	1-50
అభయరాఘవము	0-75
సౌభాగ్యరాఘవము	0-75
అభిమన్యు యుద్ధము	1-50
పద్మనాభ యుద్ధము	0-75
పాండవ వనవాసము	1-50
కాశీక్షేత్ర మహాత్మ్యము	1-00
శ్రీరామ వనవాసము	1-50
హరిశ్చంద్ర (వచనము)	0-75
పాండవ అజ్ఞాతవాసము	2-00
సహస్రశిరచ్ఛేద అపూర్వ చింతామణి	4-00
రామరాయలు	1-00
యక్షిణీకుమారి	1-00
మాధవీకంకణము	1-25
కాదంబరి (వచనాంధ్ర)	2-00
కార్తీక పురాణము	1-00
వైశాఖ పురాణము	1-50
మాఘపురాణము	1-50
మార్కండేయ పురాణము	2-00
శివపురాణము	1-50
జ్ఞానేశ్వరి భగవద్గీత (శ్లోక తా॥ 1000 పే॥ క్యా॥ బైండు)	10-00

ఆంధ్ర నాటకములు

చిత్రనళీయం	1-75
విషాద సారంగధర	1-75
పాదుకాపట్టాభిషేకం	1-50
సావిత్రి చిత్రాశ్వము	1-50
ముక్తావళి	1-50
ప్రహ్లాద	1-50
రామదాసు	1-50
రామ కబీరు	1-50
సుభద్రార్జునీయము	1-50
అస్పృశ్య విజయము (ప్రేమ చంద్రయోగి)	1-50
భక్త తుకారామ్	1-50
కృష్ణలీల	1-50
లవకుశ	1-50
భక్త కుచేల	1-50
మేవాడు శౌర్యాగ్ని	1-50
విభీషణ పట్టాభిషేకము (లంకాదహనము)	1-50
ద్రౌపదీ వస్త్రాపహరణము	1-50
రామరావణ యుద్ధము	1-50
పాండవ జననము	1-25
పాండవ ప్రవాసము	1-50
పాండవ ఉద్యోగము	1-75
పాండవ విజయము	1-75
పాండవ ఉద్యోగము (గ్లేజు)	2-00
పాండవ విజయము (గ్లేజు)	2-00
పాండవ ఉద్యోగ విజయములు (గ్లేజు రెండు)	4-00
పాండవ అశ్వమేధము	1-50
ప్రభావతీ ప్రద్యుమ్నము	1-25
ఖండిత రాజము	1-00
మృచ్ఛకటికము	2-00
ముద్రారాక్షసము	1-50
ప్రసన్న విజయము	1-00
పాదుకాపట్టాభిషేకము	2-00
విప్రనారాయణ	1-75
రాధాకృష్ణ	1-50
కోకిల	1-75
వీరమతి	1-50
సరస్వతి	1-50
పూర్ణిమ	1-50
చండిక	1-50
శివలీల	1-50
సతీతులసి (జలంధర)	1-50
గయోపాఖ్యానము	1-75
ప్రసన్నయాదవం(నరకాసురవధ)	1-50
పారిజాతాపహరణము	1-50
చతురచంద్రహాస	1-50
సుందోపసుందులవధ(తిలోత్తమ)	1-50
కనకతార	1-50
బలిబంధనము	1-50
రాధాకృష్ణ సాంగ్సు	1-00
శ్రీకృష్ణ తులాభారము సాంగ్సు	1-00
ద్రౌపదీ వస్త్రాపహరణము	1-50
సక్కుబాయి	1-50
సావిత్రి	1-50
చంద్రగుప్త	1-50
దుర్గాదాసు	1-50
రాణా ప్రతాపసింహ	1-50
పత్నీ ప్రతాప్ (అనసూయ)	1-50
శ్రీకృష్ణ తులాభారము	1-75
రణతిక్కన	1-50
కచదేవయాని	1-50
మార్కండేయ (శివలీల)	1-50
చింతామణి	1-75
వరవిక్రయము	1-50